ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

50 సంవత్సరాలుగా ప్రఖ్యాతి చెందిన
కవిరాజ్ M. M. Sen & Co., Madras
వారిచే తయారుచేయబడిన
సెన్‌టోన్
పౌరుషత్వం వృద్ధిచేసి, నరముల బలహీనతను పోగొట్టును.
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు : దేవి ట్రేడర్సు,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

త్వరలో...విడుదల!
సురేష్ మూవీస్
జీవనతరంగాలు
నిర్మాత: డి.రామానాయుడు * దర్శకత్వం: తాతినేని రామారావు
నవయుగ

122774

సంపుటి 13 :: సంచిక 260 | విజయవాడ, ఏప్రిల్ 1, 1973 ఆదివారం | 8 పేజీలు :: 18 పైసలు

"రాష్ట్ర విభజనపై ప్రధాని నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలి"

వేర్పాటును కోరుతున్న ఆంధ్ర ప్రాంతం కాంగ్రెసు ఎం. పి. ల విజ్ఞప్తి

అవసరమైతే తాము 'ప్రత్యేక బ్లాకు'గా వ్యవహరించగలమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 31—

ఆంధ్ర ప్రాంతంలో సాధారణ పరిస్థితి నెలకొన్నది కాబట్టి ఎట్టి జాప్యం లేకుండా రాష్ట్ర విభజనపై ప్రధాని తన నిర్ణయాన్ని ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేర్పాటువాద ఎం.పి. లు నేడు ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

వారు నేడొక ప్రకటన చేస్తూ, రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కారమార్గమని పునరుద్ఘాటించారు. ఆంధ్ర, తెలంగాణా నాయకులతో ప్రధాని ప్రస్తుతం జరుపుతున్న చర్చల వలితాలు ఆంధ్ర ప్రాంతంవారి ప్రయోజనాలకు అనుగుణంగా లేకపోతే పార్లమెంటులో ప్రత్యేక గ్రూప్‌గా వ్యవహరించడంతోపాటు అవిశ్వాస తీర్మానాలు కొనగలమన్న సంకల్పాన్ని వారు పునరుద్ఘాటించారు.

ఈ ప్రకటనపై శ్రీయుతులు పి. సూర్యనారాయణ, పి. వనపర్తిరెడ్డి, పి. బయ్యపరెడ్డి, శ్రీ ఎ. సత్యనారాయణరావు, శ్రీ వి. రాజగోపాలరావు సంతకాలు చేశారు.

వర్గరహిత సమాజ స్థాపనకు కృషి చేయడం కోసం పోరాడాలి. నాయకులకు నమస్కారాలని ఆయన సూచించారు.

ఎం. పి. లు రాష్ట్ర వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణ గురించి ప్రస్తావించి, రాష్ట్రంలో అశాంతి పరిస్థితులు కనుక ప్రజా ప్రతినిధులుగా రాష్ట్ర వ్యవహారాలలో జోక్యంచేసుకోవలసి వస్తున్నదని శ్రీ పెండేకంటి సమర్థించారు.

రాష్ట్రపతి పాలన వుండగా, రాష్ట్రపతి పాలన ఎప్పుడు ఎత్తివేయడం కోసం ప్రచారం చేస్తున్నారని ఆరోపించడం విస్మయకరంగా వున్నదని ఆయన అన్నారు. ఈ సమయంలో నాయకత్వం సమస్యేలేదని ఆయన అన్నారు.

ఉన్నతాధికార సంఘం గురించి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించేయడానికి కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీగా పని చేస్తుందని ఆయన అన్నారు.

ముల్కీ నిబంధనల చట్టం సవరణ

ఉత్తర ప్రాంతాల నాయకుల మధ్య విస్తృతమైన చర్చలు జరిగితే ముల్కీ నిబంధనల చట్టం సవరణ చేయడానికి ప్రధానికి అభ్యంతరం వుండకపోవచ్చునని ఆయన అన్నారు.

నాలుగున్నర కోట్ల తెలుగు ప్రజల భావ సమైక్యతకు అత్యంగా విరిచిన అంశాలను తొలగించడానికి సిద్ధంగా వున్నట్లు తెలంగాణా కాంగ్రెస్ నాయకులు ఇటీవలచేస్తున్న ప్రకటనల పట్ల హర్షం వెలిబుచ్చారు.

వివరణ కోసం ముల్కీ నిబంధనలను సుప్రీంకోర్టు నిపేక్షించడం మంచిదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ పరిస్థితిని రాష్ట్రపతి ఉత్తర్వుద్వారా సవరించి అభివృద్ధి బందిగా రూపొందించాలని, ఇదే పద్ధతిలో రాయలసీమకు, ఆంధ్రలోని ఇతర వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధి పథకాలను ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. ప్రాంతీయ

(మిగతా 3 వ పేజీలో)

సమైక్య రాష్ట్ర పరిధిలో సమస్యకు పరిష్కారం

తెలంగాణా నాయకులు సూచించాలని ఎం.పి. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఆంధ్ర సమస్యపై పెద్దలోన పట్టించారని కొందరు ప్రత్యేక రాష్ట్రవాదులు చేసిన ఆరోపణ విశంకాదని పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అన్నారు. ఆమెను ఎవరూ పెద్దలోన పట్టించడంలేదని ఆయన ఏలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రత్యేక రాష్ట్ర కాంగ్రెస్‌వాదులు కొత్త పార్టీని ఏర్పాటు చేయడం గురించి ప్రస్తావించి, జనసంఘ్, స్వతంత్ర, ఇతర అభివృద్ధి నిరోధక పార్టీల మద్దతు కలిగిన ఈ పార్టీని బలహీన వర్గాలవారు, దళితులవారు సమర్థించడంలేదని, ఇట్టి పార్టీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను విలపగలదని ఆయన అన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్‌వాదులు అట్టి కార్యకలాపాలను నిరసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏదు కాంగ్రెస్ పార్టీలోనేవుండి తమ సమస్యలకోసం పోరాడాలని, నాయకులకు నమస్కారాలని ఆయన సూచించారు.

తూర్పు జర్మనీ నుంచి వచ్చిన ఏడుగురు సభ్యులుగల పార్లమెంటరీ ప్రతినిధిదళం మొన్న న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధీతో సమావేశం జరిపినప్పటి ఫొటో

"మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు పన్నుతున్న కుతంత్రాలను కాంగ్రెసువాదులు వమ్ము చేయాలి"

ఇతర వర్గాల సహకారాన్ని పొందాలని కూడా ఢిల్లీ గోష్ఠిని ప్రారంభిస్తూ డాక్టర్ శర్మ ఉద్బోధ

అతివాద తత్వంలో పార్టీ సభ్యుల మధ్య పోటీ తగదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 31—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ నేడిక్కడ మాట్లాడుతూ, ప్రస్తుతం మన జాతి ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొనడం ద్వారా దేశంలో తిరిగి తలయెత్తుతున్న మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల కుతంత్రాలను వమ్ము చేయవలసిందిగా కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

"మితవాద అభివృద్ధి నిరోధకశక్తుల ప్రమాదం" అన్న అంశాన్ని చర్చించడానికి కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన గోష్ఠికి ప్రారంభోపన్యాసం చేస్తూ, అన్ని అభివృద్ధి నిరోధకశక్తులు ఒక పటిష్ఠమైన కూటంగా రూపొందుతున్నప్పుడు ఈ విషయంలో తమకు చేయూత నివ్వడానికి సంసిద్ధంగా వున్న అన్నివర్గాల సహకారాన్ని కాంగ్రెసువాదులు కూడా అర్థించాలని డాక్టర్ శర్మ ఉద్బోధించారు.

దేశంలోని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు కొన్నిశక్తిమంతమైన విదేశవర్గాలు తోడ్పడుతున్నవని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన ఇండియా స్వయం సమృద్ధం కావడం ఆ విదేశ శక్తులకు గిట్టదని డాక్టర్ శర్మ వివరించారు.

1969 లో కాంగ్రెసు పార్టీ జాతీయమైందించిన సోషలిస్టు కార్యక్రమాలను విరాటంగా కొనసాగించడానికి పార్టీ రెండుగా చీలిపోయి నూతనాధ్యాయాన్ని ప్రారంభించవలసి వచ్చిననాడు ఏ విధమైన పరిస్థితులు కలవో నేడు కూడా అట్టి సమస్య పరిస్థితే దేశం ఎదుర్కొంటున్నదని శ్రీ శర్మ హెచ్చరించారు.

ఆనాడు పార్టీనుంచి ఏ శక్తులైతే నెట్టివేయబడినవో, ఆ తర్వాత 1971 లోను, 1972 లోను జరిగిన ఎన్నికలలో ఏ శక్తులైతే ఘోర పరాజయాన్ని పొందినవో అవే శక్తులు ఈనాడు తిరిగి సమీకృత మౌతున్నవని ఆయన పేర్కొన్నారు.

ఒకదానిలో మరొకటి నేడు చేతులు కల్పుతున్న మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు. అతివాద దుస్సాహస శక్తులు అనే రెండు వర్గాల ఎత్తుగడలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు బట్టబయలు చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఈ శక్తుల నుంచి ఎదుర్కొంటున్న ప్రమాదాల గురించి ప్రజలకు వివరించడానికి ఈ విధమైన గోష్ఠులను చిన్నచిన్న పట్టణాలలో సయితం ఏర్పాటు చేయవలసి వుంటుందని ఆయన నొక్కివక్కాణించారు.

1969, 1970 సంవత్సరాలలో ఉత్పన్నమైన పరిస్థితికి, నేటి పరిస్థితికిగల తారతమ్యం అత్యంత విశిష్టమైనవని డాక్టర్ శర్మ అభివర్ణించారు.

సోషలిజం దిశగా పురోగమించడానికి మరింత పటుత్వంతో, దీక్షతో కృషి చేస్తున్నప్పుడు మన ఎత్తంలో అవరోధాలు కల్పించడానికి అభివృద్ధి నిరోధకశక్తులు కూడా మరింత దృఢంగా ప్రయత్నిస్తున్నవని ఆయన హెచ్చరించారు.

సోషలిస్టు సమాజస్థాపన కృషిలో మరింతగా పురోగమించడానికి కాంగ్రెసు చేస్తున్న ప్రయత్నాలను విఫలం చేయడానికి మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు వేర్వేరు పద్ధతులను అవలంబిస్తున్నవని ఆయన పేర్కొన్నారు. దేశంలో అరాజక పరిస్థితులను సృష్టించే ఉద్దేశంతో వారు కొన్నిచోట్ల మత కలహాలను రెచ్చగొడుతున్నారని. కొన్నిచోట్ల భాషా వైషమ్యాలను పురిగొల్పుతున్నారని, మరి కొన్నిచోట్ల పేర్పాటు ధోరణులను ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెసు అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు.

"పార్టీలోని అతివాద శక్తుల మధ్య పోటీ తగదు"

కాంగ్రెసు పార్టీలోని అతివాద శక్తుల మధ్య పోటీని ప్రారంభించడాన్ని విహరించవలసిందిగా కాంగ్రెసు వాదులకు డాక్టరు శర్మ విజ్ఞప్తి చేశారు.

డాక్టరు శర్మ ఇంకా ఇలా అన్నారు:

"పార్టీలోని ప్రతి కాంగ్రెసువాది ఉత్తమ సమసమాజవాది. ఇందులో ఒకరు మరొకరికి ఏ మాత్రం తీసిపోరు. మనలో మనం పోటీ పడడానికి బదులు సత్యాసవంతులైన కాంగ్రెసు వాదులుగా పార్టీ కార్యక్రమాలను, విధానాలను మనము ఆచరించాలి.

"1969లో శ్రీమతి ఇందిరా గాంధికి వ్యతిరేకంగా బృహత్ కూటం తలఎత్తింది. ఈ నాడు కాంగ్రెసు అవలంబిస్తున్న సోషలిస్టు విధానాలకు, కాంగ్రెసు నాయకత్వానికి, ప్రధానంగా ప్రధానికి వ్యతిరేకంగా బృహత్తర కూటం ఏర్పడుతున్నది."

'ఇండియాకు పాక్ నుంచి ప్రమాదం లేదనడం తప్పు'

రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 31—బంగ్లాదేశ్ అవతరణ అనంతరం పాకిస్తాన్ బలహీనపడినందున ఇక ఇండియాకు అది తీవ్రప్రమాదకర శక్తి కాజాలదన్న సాధారణ అభిప్రాయం ఒకటి దేశంలో వున్నదని, కాని ఇది తప్పు అని మాజీ రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ వి. వి. ఆర్. రావు నేడిక్కడ చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం ఇండియా రక్షణ విధానం, దాని నిర్వహణ" అన్న అంశంపై శ్రీ రావు తన రెండవ ప్రసంగంలో పై విధంగా చెప్పారు.

ఒక విధంగా బంగ్లాదేశ్ అవతరణ అన్నది పాకిస్తాన్‌కే మంచిదని ఎందుచేత నంటే ఇకపైన బంగ్లా భద్రత పాకిస్తాన్ బాధ్యత కాజాలదని ఆయన అన్నారు.

సినిమా టిక్కెట్లపై బంగ్లాదేశ్ పన్ను రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— సినిమా థియేటర్లలోనూ వినోద ప్రదర్శనలకు టిక్కెట్లపై వసూలుచేసే బంగ్లాదేశ్ శరణార్థుల సహాయక విధిని రేపటి నుంచి వసూలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మోటార్ వాహనాలపై శరణార్థుల సహాయక విధి సెస్ను కూడా వసూలు చేయరాదని ప్రభుత్వం నేడు ఏకు దరి చేసిన ప్రకటన సూచించింది.

రేపటి నుంచి ప్రతి టిక్కెట్టుపై పన్నెండు పైసల అదనపు మొత్తాన్ని వసూలు చేయడం, ఈ పన్ను వసూలు చేయడానికి వినోదపు పన్ను చట్టంలో రూపొందించిన నిబంధనను తొలగిస్తారు.

మోటార్ కాదుకు, మోటార్ సైకిల్స్, స్కూటర్ల పన్నులపై ప్రతి రూపాయికి పదిపైసల వంతున అదనంగా వసూలు చేసే మొత్తాన్ని కూడా రేపటి నుంచి వసూలు చేయరు.

"ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్టితోనే ధాన్యం టోకు వాణిజ్యం స్వాధీనం"

భారత వాణిజ్యమండలుల సమాఖ్య వార్షిక సమావేశంలో ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 31—

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని చేపట్టాలన్న ప్రభుత్వం నిర్ణయం, ప్రజల విశాల ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్నట్టిదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు భారత వాణిజ్య మండలుల సమాఖ్య 46 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

అర గంటపేపు ప్రసంగంలో ఆమె ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి జాతీయకరణ, పారిశ్రామికాభివృద్ధిలో గుత్త సంస్థల పాత్ర, దేశాన్ని ఎదుర్కొంటున్న కార్మికుల చిక్కులను అధిగమించడానికి ప్రభుత్వం విధానాన్ని శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తావించి పునరుద్ఘాటించారు.

శక్తి దేశానికి కలదన్న వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మంగళదాసు అభిప్రాయంతో శ్రీమతి గాంధి ఏకీభవించారు.

విద్యుత్ కొరత

వివిధ ప్రాంతాలలో విద్యుత్శక్తి కొరత గురించి ప్రస్తావిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి, విద్యుదుత్పత్తి పెంచడానికి తీసుకున్న చర్యలను వివరించారు. మామూలు వర్షాలు పడిన తరువాత ఈ ఏడాది చివరికల్లా పరిస్థితి మెరుగు కాగలదని అన్నారు.

వచ్చే ఏడాదిలో విద్యుత్శక్తి ఉత్పత్తి తగినంత ఎక్కువగా జరిగేటట్టు ప్రాధాన్యం యివ్వగలమని ఆమె చెప్పారు.

ప్రస్తుతం అనుమతించిన లైసెన్సింగ్ విధానం పరిధిలోనే ప్రయివేట్ పారిశ్రామికవేత్తలు ఎంతో చేయవచ్చునని ఆమె అన్నారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను అందుకుని ముందుకు రాగలరన్న ఆశాభావం ఆమె వ్యక్తం చేశారు.

శ్రీ మంగళదాసు అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితి గురించి మాట్లాడుతూ, ఇంతకూ జరుగుతున్న లోపం ఏ జాతీయపు కరెన్సీ అయినా ఎక్కువ కాలంపాటు అందరికీ ఆమోదయోగ్యమైన అంతర్జాతీయ రిజర్వుగా కొనసాగజాలదని అన్నారు.

ఈ రిజర్వులను అంతర్జాతీయంగా దన్నుకల స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (పేపర్ కరెన్సీ)కి అనుగుణంగా మారకం విస్తృతి క్రమంగా మార్చుకోవడం పరిశీలన్యం కాగలదని అన్నారు. బంగారంలో మారకం రేటు ప్రకటించుకొనే బదులు ఎస్. డి. ఆర్స్ లో, కొన్ని వెసులుబాట్లతో మారకం విలువలు నిర్ణయించాలన్నారు.

అయిదవ ప్రణాళికను సమర్థవంతంగా అమలు జరపడంలో ఎదురౌతున్న చిక్కులలో ఒకటి—సరైన అర్థనైజేషన్ కొరవడడమని అన్నారు. ప్రయివేట్ వ్యక్తుల చేతులలోని ఆర్థికాధికారం దుర్వినియోగం కాకుండా చూడడానికి చట్టాలేగాక, పెక్కు ఇతర అడుపులున్నవని ఆయన అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

లోకంతీరు

"ఏ బాకీవాడో పొద్దున్నే నన్ను ఫూల్ చేద్దామని వచ్చి వుంటాడు. ఇంట్లో లేనని చెప్పు, వాడే ఫూల్ అవుతాడు?"

నిక్సన్‌తో శ్రీ ఝా చర్చలు

వాషింగ్టన్, మార్చి 31— అమెరికాలో భారత రాయబారి నవనీతం నిమంచుకుంటున్న శ్రీ ఎల్. కె. ఝా నిన్న ప్రెసిడెంట్ నిక్సన్‌తో అరగంటపేపు చర్చలు జరిపారు.

ఇది వీడ్కోలు సమావేశం. ప్రధానంగా అమెరికా—ఇండియా సంబంధాల గురించి చర్చించినట్టు తెలిసింది.

కొత్త పార్టీ అడ్‌హాక్ కమిటి

గుంటూరులో అభిప్రాయ సేకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 31— కొత్త పార్టీ విషయమై అభిప్రాయ సేకరణ అడ్‌హాక్ కమిటీ సభ్యులు ప్రెసిడెంటు శ్రీ దామోదరం మునస్వామి నాయకత్వాన సర్వశ్రీ కొంగర జగ్గయ్య, కాసు వెంగళ రెడ్డి, టి. రహమాన్‌ఖాన్, సి. వి. కె. రావు, వి. రాజగోపాలనాయుడు, శ్రీమతి జి. కమలాదేవి నేటి ఉదయం ఇక్కడకు వచ్చి స్థానిక మునిసిపల్ ట్రావెలర్స్ బంగ్లాలో అభిప్రాయసేకరణకు ప్రారంభించారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం, 'ఆంధ్ర సేన', 'కాకాని బ్రిగేడ్', 'ముక్తివాహిని', 'జై ఆంధ్రసేన', 'మహిళా సంఘం', వ్యాయవాదుల సంఘం, తదితర సంస్థల తరపున తమ అభిప్రాయాలను ఈ కమిటీ వారికి వివరించారు.

సర్వశ్రీ డాక్టరు శ్రీమతి లలితా సంధ్ర హోమ్, డాక్టరు పతిమున్నిసా బేగం, గద్దె కృష్ణమూర్తి, ముత్తిలా మహంతి, చేత్రోలు హనుమయ్య, బావరి సూర్యనారాయణ, కట్లా నరసింహారావు, డి. బాబయ్య, బషీర్ అహ్మద్, ఎం. నారాయణస్వామి, కె. పీతయ్య, కె. వెంకటేశ్వరరెడ్డి, సమితుల అధ్యక్షులు తదితరులు తమఅభిప్రాయాలను కమిటీ వారికి విశదీకరించారు.

"ఆంధ్ర కాంగ్రెసు", "ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెసు", "ఆంధ్ర జనతా కాంగ్రెసు"గా కొత్త పార్టీకి నామకరణం చేయవలెనని సూచనలు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి
పాఠకులకు విజ్ఞప్తి

1-4-73 నుంచి ఎక్సైజ్ సుంకం రద్దుచేయబడుచున్నందున చందా రేట్లు ఈ క్రింది విధముగా సవరించబడినవి :

	పోస్టుద్వారా	ఏజంటుద్వారా
1 మాసానికి	5—60	4—88
3 మాసాలకు	16—50	14—50
6 మాసాలకు	33—00	29—00
సంవత్సర చందా	66—00	58—00

విడి ప్రతి — 16 పైసలు
ఆదివారం — 18 "
వారపత్రిక — 50 "

మేనేజరు, "ఆంధ్రజ్యోతి"

లిపిడెక్స్ కాప్‌స్యూల్స్
సన్నముగా నుండగోరుదురా ?
సులభమైన విధానము — లిపిడెక్స్ వాడండి.
శరీరముయొక్క అదనపు బరువును, లావును, ఉదర పరిమాణమును తగ్గించి దృఢత్వమును కలుగజేయును. ఆహార నియమము లేదు. దుష్ఫలితములు లేవు. మలదార్ కెమికల్స్ వారిచే పాల్‌ఘాట్‌లో తయారుచేయబడినది.
వివరములకు — డిస్ట్రిబ్యూటర్స్ :
మానేపల్లి నాగేశ్వరరావు & కో., భీమవరం—పశ్చిమ గోదావరి జిల్లా.

అశోకా శాండల్ వుడ్-ఫేస్-టాల్కం
మరియు
టాల్కంపౌడర్సు
వేసవి వచ్చినదని భయమా? మంచి మాత్రము వద్దు-

ఇప్పటినుండియే అశోకా శాండల్ వుడ్ పౌడర్సును ఉపయోగింపుడు. అందువలన వేసవిలో కల్గు చెమటగుల్లలు, చర్మముఎరుపు—చర్మము మంటలు వగైరాలను దరికి చేరనివ్వదు. చల్లగా, హాయిగాఉండవచ్చును. అయినా వెల ఏమీ హెచ్చులేదు. వీటి ప్రసిద్ధినిగాంచి అనేక నకిలీరకములు కొల్లలుగా బయలుదేరినగిన అసలు అశోకా మార్కు అడిగి కొనండి—అప్పుడే గుణమును పొందగలరు—పరిమళమును పొందగలరు.
విజయా కెమికల్సు — మద్రాసు-7.

1973 ఏప్రిల్ 1 ఆదివారం
శ్రీ వికారి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ త్రయోదశి
త్రయోదశి: రా॥ 9–10 శతభిషం: మ॥ 1–37
వర్జ్యం: రా॥ 7–49 నుంచి 9–22 వరకు

• • • •

1973 ఏప్రిల్ 2 సోమవారం
శ్రీ వికారి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ చతుర్దశి
చతుర్దశి: రా॥ 7–29 పూర్వాభాద్ర: మ॥ 12–51
వర్జ్యం: రా॥ 9–55 నుంచి 11–25 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

చైనా స్వభావం

గత గురువారంనాటి మా సంపాదకీయంలో "ఎప్పుడెప్పుడు చైనా సమైక్యతను సాధించ గలిగిందో, సైనిక పాటవాన్ని సమకూర్చు కొన గలిగిందో, అప్పుడప్పుడు అది తన సరిహద్దులను పెంచుకొనడానికో, తన పలుకు బడిని పెంచుకొనడానికో ప్రయత్నం చేసింది" అని మేము వ్రాశాము. కాని, ఇంతలోనే మేము ఈ అభిప్రాయాన్ని కొంతవరకు మార్చుకొనవలసి వచ్చింది.

చైనా చరిత్రను గురించి, సంస్కృతిని గురించి విశేషంగా పరిశోధనచేసి, పెక్కు గ్రంథాలను వ్రాసిన—వ్రాస్తున్న— సి. పి. ఫిట్జెరాల్డ్ సరికొత్త రచన "ది సదరన్ ఎక్స్పాన్షన్ ఆఫ్ ది చైనీస్ పీపుల్" (ప్రచురణ: వికాస్ పబ్లికేషన్స్, ఢిల్లీ–6. వెల 45రూపాయలు). కడచిన రెండు మూడు రోజులలో ఈ గ్రంథాన్ని చదవగా, ఏదో ఒక రూపంలో చైనా విస్తరించని ఘట్టం దాని చరిత్ర మొత్తంలో లేనట్టు మాకు తెలిసివచ్చింది. ఫిట్జెరాల్డ్ పలుకులలో "చైనా పలుకుబడి, చైనా సంస్కృతి, అధికారం విశ్వసనీయమైన చారిత్రకాధారాలతో కూడిన దాని ప్రథమ యుగంనుంచి ఈనాటి వరకు దక్షిణాభిముఖంగా విస్తరిస్తున్నాయి."

ప్రాచీనకాలంలో "చైనా"అంటే చౌ రాజవంశం సార్వభౌమాధిపత్యాన్ని గుర్తించిన పరగణాలు మాత్రమే. ఇవి కేవలం యల్లోనది పరిసర ప్రాంతాలకే పరిమితమై వుండేవి. అప్పటిలో యాంగ్‌ట్జీ లోయ సయితం అన్యజాతికి, అన్య ప్రభుతకు చెందిన ప్రాంతమే.

యల్లోనది తీరాల నుంచి యాంగ్‌ట్జీ లోయకు ఓం ప్రథమంగా విస్తరించిన చైనా దాని ప్రస్తుత రూపాన్ని ధరించడం రెండు శతాబ్దాల క్రితమే జరిగింది. ఈ లోపల దాని సరిహద్దులలో ఏవో కొన్ని మార్పులు జరగకపోలేదు. ఈ నాటి చైనీస్ ప్రాంతం యున్నాన్ చైనా సరిహద్దుల వెలుపల దాన్ని అనేక ఘట్టాలలో ధిక్కరిస్తూ నిలిచిన ప్రదేశం. ఇందుకు భిన్నంగా, ఈ నాడు ఉత్తర వియత్నాంలోగల టాంకింగ్ రాష్ట్రం అనేక ఘట్టాలలో చైనాలో అంతర్భాగం.

చైనా ఏ విధంగా దక్షిణాభిముఖంగా విస్తరిస్తూపోయిందో, ఆ విస్తరణ సందర్భంలో యున్నాన్, టాంకింగ్ ప్రాంతాల ప్రతిపత్తి ఎప్పుడెప్పుడు ఏ విధంగా తారుమారు అవుతూవచ్చిందో, ఈ వివరాలనే కాక, చైనా విస్తరణ ఏ యే రూపాలలో జరిగిందో కూడా ఫిట్జెరాల్డ్ వివరించాడు.

చైనా విస్తరణ ప్రభుత్వ నాయకత్వాన జరిగింది. ప్రభుత్వాభిమతానికి వ్యతిరేకంగా కూడా జరిగింది. నిజానికి, ప్రభుత్వాభిమతానికి వ్యతిరేకంగా విస్తరణ జరిగిన సన్నివేశాలే (ఫిట్జెరాల్డ్ నిరూపణ ప్రకారం) అత్యధికం. ప్రభుత్వ ప్రమేయం లేకుండానే చైనా ప్రజలు తామరతంపర వలె అల్లుకుపోగలరు; ప్రభుత్వ ప్రోత్సాహంలేకుండానే చైనా సంస్కృతి తేమ వలె ప్రాకుతూపోగలదు. చైనా సైనిక బలాలకంటె దాని ప్రజలే, చైనా ప్రభుత్వం కంటె దాని సాంస్కృతిక శక్తులే చైనా సరిహద్దులను పెంచడంలో అతి ప్రధాన పాత్ర వహించిన వనడమే ఫిట్జెరాల్డ్ కొత్త రచన ద్వారా స్పష్టపడుతున్న చారిత్రక సత్యం.

కూలినాలికోసం చైనీయులు కొత్త ప్రాంతానికి వెళ్ళవచ్చు. వ్యవసాయ భూముల కోసం వెళ్ళవచ్చు. వర్తక వాణిజ్యాలకోసం వెళ్ళవచ్చు. ప్రభుత్వ దమన నీతికి భయపడి వెళ్ళవచ్చు. యావజ్జీవ శిక్ష పడిన నేరస్తుల వలె వెళ్ళవచ్చు. ఏ కారణాన వెళ్ళినా, తాము స్థిరపడిన కొత్త ప్రాంతంలో వారు తమ భాషను ప్రవేశపెడతారు. సాహిత్యాన్ని ప్రచారం చేస్తారు. ఆచార వ్యవహారాలను నెలకొల్పుతారు. సంస్కృతిని పాదుకొల్పుతారు. అంతటితో అది మొదట చైనా ప్రజా ప్రాంతంగా మారుతుంది. తర్వాత చైనాలో అంతర్భాగంగా స్థిరపడుతుంది. కడచిన 22 లేదా 23 శతాబ్దాలలో చైనా విస్తరణ—ముఖ్యంగా దక్షిణాభిముఖంగా దాని విస్తరణ—ఈ పద్ధతిలోనే కొనసాగింది.

ఈ విస్తరణలో చైనీస్ ప్రభుత్వం ప్రమేయం ఇదివరలో చెదురుగా కొద్ది సందర్భాలలో తప్ప ఎంతమాత్రం లేకపోవచ్చు. కాని, ఇప్పటి చైనా ప్రభుత్వం పెనుకటి వాటికి పూర్తిగా భిన్నమైనట్టిది. ఒక జీవిత విధానానికి, ఒక కొత్త సాంఘిక వ్యవస్థకు ప్రపంచ నాయకత్వం వహించాలని ఇది కోరుతున్నది. ఈ కారణాన విస్తరణాభిలాష దీనికి సహజం. అందువల్ల దీని విషయమై ఇరుగు పొరుగు రాజ్యాలు, ప్రత్యేకించి ఆసియా దక్షిణ, ఆగ్నేయ దిశలలోని రాజ్యాలు, నిత్య జాగరూకతతో వ్యవహరించాలి.

చైనా చరిత్రను, చైనీయుల ప్రవృత్తిని అవగాహన చేసుకొనడానికి ఫిట్జెరాల్డ్ రచన విశేషంగా తోడ్పడుతుంది. దాన్ని ఎవరు చదివినా, ఎవరు చదవకపోయినా, మన ప్రభుత్వ నాయకులు, విశేషించి మన విదేశాంగ విధాన నిర్ణేతలు తప్పక చదవాలి. చైనా స్వభావాన్ని సరిగా అవగాహన చేసుకుని వుంటే, 1962లో దాని చేతిలో మనం గట్టి దెబ్బ తినడం బహుశా తప్పివుండేదేమో!

ఎం.పి. శ్రీ మాగంటి అంకినీడు రాక

విజయవాడ, మార్చి 31— కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం లోకసభ సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు నేటి ఉదయం విమానంలో వచ్చారు.

గన్నవరం విమానాశ్రయంలో ఆయనకు పర్యశ్రీ లంక కనకయ్య, వీరవల్లి పంచాయితీ సర్పంచ్ పాంబాబరావు, పర్వతనేని జగన్మోహనరావు, యలమర్రుకు చెందిన యెనిగళ్ళ వెంకటరామయ్య, శ్రీయుతులు రామస్వామి, నారాయణస్వామి ప్రభృతులు స్వాగతం పలికారు.

శ్రీ మాగంటి అంకినీడు తమ నియోజకవర్గంలో పర్యటించడానికి వెళ్లారు.

దేశం ఎదుర్కొంటున్న కొత్త ప్రమాదం

ముస్లిం సనాతనవాదుల పునర్విజృంభణ

ముస్లిం మతోన్మాదుల రాజకీయాల భవిష్యత్తులో అవాంఛనీయ పరిణామాలకు దారితీయగల రూపం దరిస్తున్నాయి. ఎందువల్లనంటే, లోగడ వారు అవలంబించిన రాజకీయపు ఎత్తుగడలవల్ల దేశం ఇప్పటికీ పెక్కు నష్టాలను అనుభవిస్తున్నది.

ముస్లిం సనాతనవాదులకు చెందిన సంస్థలు ఇటీవల దేశంలో పెక్కు సదస్సులను ఏర్పాటుచేశాయి. వీటన్నింటిలో కూడా "ఇస్లాం ప్రమాదంలో వుంది" అన్న నినాదమే ప్రధానపాత్ర వహించింది.

బొంబాయిలో ఇటీవల ఒక ముస్లిం సదస్సు జరిగింది. దానిలో ముస్లింల వ్యవహారాలకు సంబంధించి ముస్లిం ధర్మశాస్త్రాన్ని మార్పు చేయరాదని వక్తలు గట్టిగా హెచ్చరించారు.

పాకిస్తాన్‌తో సహా పెక్కు ముస్లిం దేశాలు ముస్లిం ధర్మశాస్త్రాన్ని మార్పుచేస్తూ శాసనాలు చేసిన విషయాన్ని ఈ వక్తలు మరచిపోయారు. అంతేకాదు—అసలు ఇండియాలో ముస్లిం ధర్మశాస్త్రాన్ని సవరించాలన్న ప్రతిపాదన కూడా లేదు. మరి వీరు ఎందుకు అంత హంగామా చేస్తున్నారో తెలియడంలేదు.

"ఇస్లాం ప్రమాదంలో పడిం"దని ఇంకా స్పష్టమైన నినాదం వెలికి రాకపోయినా, దాని భావం ఈ సదస్సులలో స్పష్టంగా వినవస్తున్నది.

ఆ తరువాత ఢిల్లీలో ఆలిండియా అలిఘర్ ముస్లిం యూనివర్శిటీ కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన జరిగిన సదస్సులో "ఇస్లామ్‌కు ప్రమాదం" అన్న నినాదం మరింత స్పష్టంగా వినిపించింది. ముస్లిం మజ్లిస్–ఎ.ముషావరాత్ స్థాపకుడు, ఈ సదస్సుకు మూల స్తంభమైన డాక్టర్ ఎ.వరీదీ మాట్లాడుతూ "ముస్లింల శక్తిని ప్రదర్శించవలసిందిగా" ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మరొక నాయకుడు "మనం ఇందిరమ్మ సింహాసనంపై కూర్చోబెట్టగలిగినప్పుడు ఆమె అధికారాన్ని కూడామనం అంతంచేయగల"మని అన్నాడు. మరొక నాయకుడు "ఓ! ముజాహిద్‌లారా! లేవండి! యుద్ధానికి సిద్ధంకండి! ఇస్లాం మతానికి ప్రమాదం ఏర్పడింది!" అని అన్నాడు. నాల్గవ నాయకుడు "ముస్లిం యూనివర్శిటీయే లేకపోతే, ఇండియాయే వుండ"దని హెచ్చరించాడు. మరొక ప్రతినిధి ప్రసంగిస్తూ ముస్లింలు ఎప్పుడూ వత్రిపాలకులుగానే వున్నారు. వారు ఎన్నడూ పరిపాలితులుగా లే"రని అన్నాడట.

మరొక తీవ్రమైన ఆరోపణ

ఇంతకంటె ప్రమాదకరమైన పోకడ మరొకటి వుంది. మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ బషీర్ అహమ్మద్ సయ్యద్ తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

శ్రీ
కాత్యాయన్

"అధికారులు అంటున్నట్టు, నేడు భారత దేశంలోవున్న ముస్లింలు ఎడుకోట్ల మంది మాత్రమే కాదు. వారి సంఖ్య న్యాయంగా 16లేదా 17 కోట్లు" ఇండియా ప్రభుత్వం వీరి సంఖ్యను కావాలని తగ్గించి చెబుతున్నదనికూడా ఆయన ఆరోపించాడు.

ముస్లిం ప్రజాసామాన్యంలో అనవసరమైన భయ సందేహాలను కలిగించడానికే శ్రీ సయ్యద్. ఇతర నాయకులు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజనకు పూర్వంకూడా ముస్లీలీగ్ నాయకులు ప్రజలలో అనవసరమైన భయ సందేహాలను, విద్వేషాన్ని సృష్టించారు.

ఇప్పుడు అలాంటి స్థితినే సృష్టించడానికి అలిఘర్ ముస్లిం యూనివర్శిటీ కార్యాచరణ సంఘం ప్రయత్నిస్తున్నట్లు కనబడుతున్నది.

1969 లో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేసినప్పుడు ముస్లీలీగ్ "విమోచన దినోత్సవం" జరిపినట్టుగా, కాంగ్రెసు, ప్రభుత్వం ఆధ్వర్యాన జరిగే ఉత్సవాలను బహిష్కరించాలని, ముఖ్యులైన నాయకులను ఘెరావ్ చేయాలని, ప్రస్తుత పార్లమెంటు సమావేశం సమయంలో దాదిమీందు 50 లక్షల మంది ముస్లింలతో ప్రదర్శన ఏర్పాటు చేయాలని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించాలని ముస్లింలకు ఇప్పుడు ఈ సదస్సు పిలుపునిచ్చింది. ముఖ్యంగా వచ్చే ఏడాది జరిగే యు. పి. ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా చాలా చోట్ల అభ్యర్థులను నిలపాలని, మరికొన్నిచోట్ల కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఒకే ఒక అభ్యర్థికి ముస్లిం లందరు ఓటుచేయాలని అలిఘర్ ముస్లిం యూనివర్శిటీ కార్యాచరణ సంఘం వారు నిశ్చయించారు. ఇక పార్లమెంటు ముందు 50 లక్షల మంది ముస్లింల ప్రదర్శన జరపడానికి డాక్టర్ వరీదీ, ముస్లింలీగ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇస్మాయిల్ సులేమాన్ సయ్యద్, శ్రీ సుల్తాన్ సలావుద్దీన్‌లతో ఒక కమిటీని నిర్మించారు.

ఈ సదస్సుకు హాజరైన వారిలో చాలామంది ప్రముఖులున్నారు — రాజకీయవేత్తలు, విద్యావేత్తలు, న్యాయమూర్తులు, అలిఘర్ ముస్లిం యూనివర్శిటీ కార్యాచరణ సంఘం నాయకులు, ముస్లిం మజ్లిస్, ఇత్తిహాదుర్ ముస్లిమీన్, ముస్లింలీగ్, జమాయత్ ఇస్లామి మొదలైన ముస్లిం రాజకీయ సంస్థల నాయకులు.

పేర్ అబ్దుల్లా, భారతీయ క్రాంతిదళ్, ఎస్. ఎస్. పి. స్వతంత్ర పార్టీ, రిపబ్లికన్ పార్టీ, జార్ఖండ్ పార్టీ, సోషలిస్టు పార్టీ నాయకులుకూడా వచ్చారు.

ఈ పార్టీల నాయకులందరు రావడానికి కారణం వచ్చే ఎన్నికలలోను, ఆ తరువాత జరిగే ఎన్నికలలోను ముస్లిం ఓట్లను సంపాదించడానికేనన్నది స్పష్టమే. ముస్లింల ఓట్లతోనే కాంగ్రెసు తమను ఓడిస్తున్నదని వీరు గుర్తించారు. ఇంతమంది మతతత్వ వ్యతిరేక ముస్లిం నాయకుల సమక్షంలోనే ముస్లింలకు అన్యాయం జరుగుతున్నదన్న మతతత్వ హారితమైన వినాదాలు వినరావడం శోచనీయం.

మణిపూర్‌లో రాష్ట్రపతిపాలన

రాజ్యసభలో తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 31— మణిపూర్ రాష్ట్రాన్ని రాష్ట్రపతిపాలన క్రిందకు తీసుకురావడానికి సంబంధించి హోం మంత్రి నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టిన తీర్మానం సభ ఆమోదం పొందింది.

కేంద్రానికి మణిపూర్ గవర్నర్ పంపిన నివేదికను ఇద్దరు సభ్యులు మినహా మిగిలిన వారందరూ అంగీకరించిన విషయాన్ని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. ఎంత్ చర్చ సందర్భంగా తెలియజేశారు.

ఆ రాష్ట్రంలో కాంగ్రెసుకు ప్రభుత్వం ఏర్పరచే మెజారిటీ వున్నప్పటికీ ఆ విధంగా చేయలేదని ఆయన అన్నారు.

ఫ్రాన్స్‌లో చైనా రాయబారి నియామకం

హాంకాంగ్, మార్చి 31— చైనా నిన్న పారిస్‌లో తన ప్రథమ రాయబారిగా జనరల్ హువాంగ్ చెన్‌ను నియమించింది.

"ఇందిర ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టి రక్ష"

పాతకాంగ్రెసు నాయకుడు నిజలింగప్ప వ్యాఖ్య

దేశానికి నియంతృత్వ ప్రమాదం కలదని హెచ్చరిక

మద్రాసు, మార్చి 31— మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ప్రాథమిక హక్కులు స్వత్వాలను హరింపజేయడంవల్ల, మితి మీరిన అధికార కేంద్రీకరణవల్ల దేశంలో నియంతృత్వం ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నదని హెచ్చరించాడు.

పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, మంత్రులు ఫలానమయమైన జీతాన్ని గడుపుతున్నారని, వారు "గరీబీ హఠావో" అన్న నినాదంపట్ల శ్రద్ధ చూపడంలేదనడానికి ఇది నిదర్శనమని శ్రీ నిజలింగప్ప విమర్శించాడు.

ఇటీవల కలకత్తాలో కాంగ్రెసు మహాసభ జరిగినప్పుడు ప్రధానికి పనవరి చేకూర్చడానికి ఎనిమిది లక్షల రూపాయలను అప్పు చేసినట్టు శ్రీ నిజలింగప్ప ఆరోపించాడు.

దేశంలో జరుగుతున్న అనర్థాలను, అన్యాయాలను తాను శ్రీ కామరాజ్‌తోకలిసి తనజీవితంలో ఆఖరి నిమిషంవరకు పోరాడగలనని శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

శ్రీ కామరాజ్ మహానాయకుడని, ప్రస్తుత అనర్థాలనుంచి దేశానికి విముక్తి కలిగించగలిగిన వ్యక్తి ఆయన ఒక్కడేనని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడ్డాడు.

తమిళనాడులో ఏర్పడిన విద్యుత్కోత గురించి ప్రస్తావిస్తూ, కావేరినదిపై హొగెనెకల్ వద్ద తమిళనాడు, మైసూరు ప్రభుత్వాలు సయోక్తంగా ప్రాజెక్టును నిర్మించాలన్న సూచనను తిరిగి ఎత్తిచూపాలని కోరాడు.

కొంతకాలంక్రితం తాను ఇట్టి సూచన చేసినప్పుడు తిరస్కరించడం జరిగిందని ఆయన అన్నాడు.

వచ్చే ఎన్నికలలో స్వశక్తితోనే పాత కాంగ్రెసు పోటీ

రాబోవు ఎన్నికలలో తమపార్టీ వ్యక్తి మీదనే ఆధారపడి పోటీ చేయగలదని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ ప్రకటించాడు.

శ్రీ నిజలింగప్ప పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"మేము ఈ సారి ఏ ఇతర పార్టీతోను పొత్తు పెట్టుకొనబోము. వచ్చే సంవత్సరంలోగా ఎన్నికలు జరగనున్న ఉత్తర ప్రదేశ్‌లో మా పార్టీ అధికారాన్ని హస్తగతం చేసికొనగలదని నేను ఆశిస్తున్నాను.

"దేశంలో బృహత్తర కూటం తలెత్తుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆరోపించారు. ఇది యదార్థం కాదు. దేశంలో నేడు ఒకే ఒక కూటం వుంది. అదే కాంగ్రెసు, ఇండియా కమ్యూనిస్టు పార్టీల బృహత్తమమైన కూటం.

"ఇటీవల ఢిల్లీలో కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శన జరిపింది. ఇది ప్రజల దృష్టిని మరల్చడానికి కుట్రతో జరిగిన ప్రదర్శన. ప్రజల అసంతృప్తినుంచి ఇందిరా ప్రభుత్వాన్ని కాపాడడానికి కమ్యూనిస్టు పార్టీ కవచంగా వ్యవహరిస్తున్నది."

"గయలో జరగనున్న పాత కాంగ్రెసు వచ్చే సమావేశంలో ఉత్పత్తి ప్రాధాన్యం వుండెటందుగా, అనీతికి అలవాలమైన, అసమర్థమైన ప్రభుత్వాన్ని బట్టబయలు చేసేవిధంగా నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించుకోగలము.

"కాంగ్రెసు అధికారంలోగల రాష్ట్రాలలో మంత్రివర్గ సంక్షోభాలు తలెత్తుతున్నాయి. ఇందుకు ఒకే ఒక కారణం వుంది. అది ప్రధాని తనకు నచ్చిన వారిని ముఖ్యమంత్రులుగా నియమించడమే. మైసూరు, శ్రీ దేవరాజ్ ఉర్స్ ఇంకా కొంతకాలం కొనసాగగలిగినప్పటికీ ఆయనకు కూడా ఇట్టి దుర్గతి తప్పదు.

"ఆహార ధాన్యాలలో బోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసికున్నప్పుడు తగిన అనుభవం, శక్తిసామర్థ్యాలు లేకపోవడం వల్ల నివలం కావడం తథ్యం. ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడమేగాక వినియోగదారులు హెచ్చు ధరల సంకటంలను కొనుక్కోవలసినపరిస్థితి ఎర్పడగలదు."

"సమైక్య రాష్ట్రమే ప్రయోజనకరం"

శ్రీ భాటం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31— ఆంధ్రులకు సమైక్య రాష్ట్రం అతిముఖ్యమైన వాస్తవమని, వారి ప్రయోజనాలు విస్తృత రాష్ట్రంలో మాత్రమే సురక్షితమని, ఇప్పుడు రాష్ట్రాన్ని విభజించడంవల్ల ప్రయోజనం లేదని మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీ భాటం శ్రీరామమూర్తి ఈ నెల 29న ఇక్కడ కో-ఆపరేటివ్ బ్యాంకు బిల్డింగ్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు, హరిజన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూచెప్పాడు.

1969లో కూడా ఇలాగే తెలంగాణాలోను ఉద్యమం వచ్చినదని ఆయన అన్నారు. పెక్కు ఒప్పందాల ద్వారా తెలంగాణా ప్రజలకు గ్యారంటీలు కల్పించడం జరిగిన దని అన్నాడు.

అందువల్ల, మనదేశో పెద్ద రాష్ట్రం అన్న సమస్య కానిది. పటిష్టమైన పెక్కు పరిశ్రమల నిర్మాణంద్వారా అభివృద్ధి సాధించవచ్చునని ఆయన అన్నారు.

కొందరు రాజకీయ ప్రయోజనాలకోసమే ఆంధ్రోద్యమంలో చేరారని ఆయన అన్నారు.

ప్రకాశంపంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు తదితర ప్రముఖులు విశాలాంధ్ర నిర్మాణ కోసం ఆరోజు కృషి జరిపినారని, దాని ఫలితాలను పొందుతున్నామని, ఈ ఫలితాలు సమైక్యరాష్ట్రంలో మరింతగా పొందగలమని శ్రీ భాటం అన్నారు.

స్వల్పమైన విషయాలపై తగాదాలు పడడం తగదని అన్నారు.

శ్రీయుతులు అనుగోపు అన్నాజీరావు, చిట్టివలస కార్మిక నాయకుడు), పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చింతపల్లి నారాయణ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరాలశెట్టి ప్రకాశరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యనిర్వాహక శ్రీమతి డాక్టర్ వి. కళావతి కూడా హాజరైనారు. పోలీసులు మంచి బందోబస్తు చేశారు.

హైదరాబాద్‌లో అధునాతనపు హోటల్

న్యూఢిల్లీ, మార్చి 31— హైదరాబాద్‌లో అధునాతనమైన హోటల్ నిర్మించే ప్రతిపాదనను కేంద్ర టూరిజం అభివృద్ధిసంస్థ పరిశీలిస్తున్నట్టు నేడు లోకసభలో మంత్రి శ్రీ కరణ్‌సింగ్ తెలియజేశారు.

దీని నిమిత్తం హుస్సేన్‌సాగర్ పరిసర్ల వద్ద పది హెక్టార్ల భూమి ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని ఆయన తెలియజేశారు.

రావల్పిండి ఘటనలో అరెస్టు అయినవారి విడుదల

న్యూఢిల్లీ, మార్చి 31— మార్చి 23 న రావల్పిండిలో జరిగిన ఘటనల సందర్భంగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేయవలసిందిగా పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో ఉత్తరువు జారీచేశారు.

వీరిపై అన్ని కేసులను ఉపసంహరించాలని కూడా ఆయన విన్నవించారని రేడియో పాకిస్తాన్ తెలిపింది.

ఘటనలో హతులైన కుటుంబాలకు తగినంత నష్టపరిహారం చెల్లించాలనికూడా భుట్టో రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించారు.

"1971 లో దాడి జరిపింది పాకిస్తాన్"

1971 డిసెంబర్‌లో ఇండియా పశ్చిమ సరిహద్దులపై దాడి ప్రారంభించినది పాకిస్తాన్ అని అధికార పత్రాలతో సంబంధం వున్న ఒక సీనియర్ పాకిస్తానీ రిటైర్డ్ సైనికాధికారి ఒప్పుకున్నారు.

"పాకిస్తాన్‌లో నాయకత్వం సంక్షోభం" అన్న గ్రంథంలో రిటైర్డ్ సైనికాధికారి వజీర్ ముహమ్మద్ పై విధంగా అంగీకరించారు.

ఈయన తన పుస్తకంలో, పాకిస్తాన్ ఓటమికి కారణాలు యాహ్యాఖాన్, ఆయన సహచరులు అని ఆరోపించారు.

"పాక్ వైఖరి మారినప్పుడే ఖైదీల విడుదలకు అనువైన పరిస్థితి"- ఢాకా స్పష్టీకరణ

న్యూయార్క్, మార్చి 31— బంగ్లాదేశ్ పట్ల పాకిస్తాన్ శత్రుత్వంతో వ్యవహరించడం ఆపివేయడానికి సంబంధించినంతకాలం, బంగ్లాదేశ్ భూభాగాన్ని కబళించే వైఖరిని విడనాడనంతకాలం, పాకిస్తానీ యుద్ధఖైదీల విడుదలకు అనువైన పరిస్థితులు ఏర్పడజాలవని ఇక్కడ బంగ్లాదేశ్ శాశ్వతపరిశీలక బృందం ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

'బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించిన మరుక్షణం యుద్ధఖైదీల విడుదల తదితర సమస్యల గురించి దర్చలకుమార్గం సుగమం కాగలదు"ని ఆయన పేర్కొన్నారు.

యుద్ధఖైదీల సమస్యపై ఇండియా, బంగ్లాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి వచ్చిన పాకిస్తానీ ప్రతినిధివర్గం తాజా పర్యటన ద్వారా బంగ్లా ప్రభుత్వం వైఖరిని ఈ ప్రతినిధి వివరించడం జరిగింది.

ఇండియాలో ప్రస్తుతం నిర్బంధంలో వున్న పాకిస్తానీ యుద్ధఖైదీల పై విచారణ, అందువల్ల వారిని ఒకవారి విడుదలచేసి పంపించివేస్తే, తిరిగి సైన్యంలో వీరిని చేర్చి బంగ్లాదేశ్ పై దాడికి పాకిస్తాన్ బలపడడానికి దోహదం చేయవచ్చునని ఆయన అన్నారు.

అవసరమైతే తాము కోల్పోయిన రాష్ట్రాలను తిరిగి పాకిస్తాన్‌లో చేర్చే ఉద్దేశాన్ని ప్రెసిడెంట్ భుట్టో వ్యక్తంచేసి వున్నారని కూడా ఈ ప్రతినిధి గుర్తుచేశాడు.

బంగ్లా, ఇండియాల సంయుక్త సైనికాధికార వర్గానికి లొంగిపోయిన యుద్ధఖైదీల సమస్య ప్రధానంగా రాజకీయపైనదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

పోతే మానవతా దృష్టితో చూచినప్పుడు, ఇప్పటికేజబ్బుపడిన, క్షతగాత్రులైవున్న ఖైదీలను కొందరిని విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే ఖైదీలకుటుంబాలను పాకిస్తాన్‌కు పంపిస్తామనికూడా బంగ్లా సూచించివున్నదని ఆయన తెలిపారు.

బంగ్లా, ఇండియా, పాకిస్తాన్–ఈమూడు పక్షాల మధ్య సమస్యలకు ఏకమొత్తంగా కుదిరే పరిష్కారంలో భాగంగానే పాకిస్తానీ యుద్ధఖైదీల విడుదల లక్ష్యం నెరవేరగలదని ఆయన అన్నారు.

రాజ్యసభ వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 31— రాజ్యసభ సమావేశం నేడు కాలవిర్భయం లేకుండా వాయిదా పడింది.

ఇన్‌స్పెక్టర్ విక్రం

"దాటిపోయిన గడువు"



నైనిటాల్ జిల్లాలో పులుల పార్కు

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 31— నైనిటాల్ జిల్లాలోని నేషనల్ పార్కులో నేడు "పులుల పార్కు" ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి గాంధి అభినందన సందేశాలు పంపించారు.

రాష్ట్రపతి తమ సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"మనం అనేక ఉద్యానవనాలను పెంచుతున్నాం. అయితే దురదృష్టవశాత్తు బహుశా అందాన్ని మనం అంతగా ప్రోత్సహించలేకపోతున్నాం. వన్యమృగ రక్షణ దిశగా చేస్తున్న కృషికి, తినుకుంటున్న శ్రద్ధకు నా అభినందనలు."

పులులు, తదితర వన్యమృగాలకు గతంలో స్థానమయిన మన దేశంలో ఇప్పుడు వాటి మనుగడ లేకుండా పోతున్నదని, ఇన్నాళ్ళు మనం ఆ జంతువులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శించామని, ఇప్పుడు వన్యమృగ సంరక్షణాదికారులు ఇటువంటి పార్కులు నెలకొల్పడం సంతోషదాయకమని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కూడా సందేశం పంపారు.

దినవాక్యం

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా రుసుము సౌకర్యం

లోగడ ప్రభుత్వ పరీక్షల అడిషనల్ డైరెక్టరీ చేసిన ప్రకటన ప్రకారం 1973 మార్చిలో ఎస్సెస్సెల్సీ పరీక్షకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులు అపరాధ రుసుం లేకుండా కడపిన డిసెంబరు 15వ తేదీ వాటికి పరీక్ష ఫీజు చెల్లించవలసి వున్నది. దాని డిసెంబరులో ఎస్. టి. ఓలు సమ్మెలో వున్నందున సదరు ఫీజులను మినహాయించిన కారణంగా, విద్యార్థులుకూడా సమ్మెలో పాల్గొన్న కారణంగా చాలమంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించలేదు.

ఇటీవల ఎప్రిల్ పదవ తేదీవరకు రెగ్యులర్ విద్యార్థులు ఎది రూపాయల అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించవచ్చునని, 1972 అక్టోబరులో పరీక్ష తప్పి ప్రయివేటుగా హాజరుకాగోరే అభ్యర్థుల విషయంలో తదుపరి తేదీ తెలుపుతారని ప్రకటించారు.

ఇప్పుడిప్పుడే సమ్మెను విరమిస్తున్నారు. ఆఫీసులు, పాఠశాలలు పనిచేస్తున్నాయి.

విద్యార్థులు, ప్రత్యేకించి ఆర్థికంగా వెనుకబడినవారు అపరాధ రుసుమును చెల్లించలేరు. అందువల్ల ఈ సంవత్సరం ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అపరాధ రుసుము లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశాన్ని కల్పించవలసిందిగా, ఫీజు చెల్లించే గడువును మరికొంత పొడిగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మాగంటి రామకృష్ణారావు,
కార్య

"వియత్నాం యుద్ధానికి గౌరవప్రదమైన ముగింపు"

తమ లక్ష్యం నెరవేరినట్టు నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 31 — వియత్నాం యుద్ధాన్ని గౌరవప్రదంగా, శాంతియుతంగా అంతమొందించాలన్న లక్ష్యం నెరవేరినదని అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న రాత్రి ప్రకటించారు.

కడచిన 12 సంవత్సరాలలో మొట్టమొదటిసారిగా, వియత్నాంలో ఒక్క అమెరికన్ సైనికుడుకూడా వుండకుండా ఉపసంహరించడం జరుగుతున్నదని అన్నారు. అమెరికన్ యుద్ధ ఖైదీలందరూ ఇప్పుడు తిరిగి స్వదేశం చేరుకుంటున్నారని ఆయన తెలిపారు.

"కోటి 70 లక్షలమంది దక్షిణ వియత్నాం ప్రజలకు బయటివారి జోక్యం లేకుండా తమకున్నిన ప్రభుత్వాన్ని ఎందుకనే హక్కున్నది"ని ఆయన తెలిపారు.

"మన వియత్నామీకరణ పథకం పరిణామంగా వారికి తమ హక్కును కాపాడుకొనే బలం లభించినది"ని అన్నారు.

"బల ప్రయోగం ద్వారా దక్షిణ వియత్నాంపై కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రుద్దే ప్రయత్నాన్ని మనం నివారించాం"అన్నారు.

అయితే, ఆగ్నేయాసియాలో సమస్యగా వున్న కొన్ని ప్రాంతాలు ఇంకా వున్నవని, శాంతి సంధిలోని కొన్ని అంశాలను పాటించడంలో కమ్యూనిస్టులు ఉపరులవడం ఏటిలో ఒకటని నిక్సన్ అన్నారు.

"మనం శాంతి సంధినిపాటిస్తాం. అలాగే ఉత్తర వియత్నాం కూడా సంధి షరతులను కట్టుబడివుండాలని ఒత్తిడి తేగలమని" ఆయన అన్నారు.

సంధి షరతులను పాటించడంలో విఫలమైతే రాగల పరిణామాల గురించి అనుమానాలు వలదని ఉత్తర వియత్నాం నాయకులు గుర్తించాలని ఆయన హెచ్చరించారు.

పెక్కుమంది అమెరికన్ ఖైదీల హత్య

వాషింగ్టన్, మార్చి 31 — పెక్కుమంది అమెరికన్ యుద్ధ ఖైదీలను ఉత్తర వియత్నాం సైనికులు చిత్రహింసలు పెట్టి చంపారని ఇటీవలే వచ్చిన ఒక ఖైదీ తెలిపారు.

ఇక్కడ పత్రికా గోష్ఠికి వచ్చిన, విడుదలైన యుద్ధ ఖైదీలలో ఒకరైన మేజర్ ఎడ్విన్ ఈ విషయం చెప్పారు.

ఉత్తర వియత్నాం ఖైదీల శిబిరం నుంచి తప్పించుకు పారిపోవడానికి విఫల యత్నం చేసినప్పుడు ఈ చిత్రహింసలు, హత్యలు జరిగాయని ఆయన అన్నారు.

విప్లవ ప్రభుత్వం ప్రతినిధి వివరణ

పారిస్, మార్చి 31 — పౌరుల మరుగుక్రింద దక్షిణవియత్నాంకు అమెరికా సైనికులను పంపించుతున్నంతకాలం దక్షిణ వియత్నాం భవితవ్యం గురించిన రాజకీయ చర్చలు ప్రతిష్టంభనలో పడుతూనే వుంటాయని దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

"అమెరికాచే యుద్ధ విరమణ ఉల్లంఘన"

హాంకాంగ్, మార్చి 31 — అమెరికా, సైగాన్ ప్రభుత్వాలు వారిని శాంతి సంధి షరతులను, యుద్ధ విరమణను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నవని ఉత్తర వియత్నాం నిన్న ఆరోపించింది.

ఒరిస్సా కాంగ్రెస్ ఎన్నికలు ప్రస్తుతానికి వాయిదా

భువనేశ్వర్, మార్చి 31 — ఒరిస్సా కాంగ్రెస్ సంస్థలో ఎన్నికలు రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలకుముందు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసువరబ్ లెంకా నేడు చెప్పారు.

పెక్కుమంది కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్షంవైపు చేరి పిరాయించారని ఆయన అన్నారు. అందువల్ల ఈ విషయం కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తెలియజేయవలసి వున్నదని ఆయన తెలిపారు.

భద్రాచలం సీతారామస్వామి ఆలయం ఆదాయం తగ్గుదల

భద్రాచలం, మార్చి 31 — ప్రత్యేకాంధ్రోద్యమం వల్ల ఇక్కడి సీతారామచంద్ర స్వామి ఆలయానికి యాత్రికుల సంఖ్య తగ్గిపోయింది.

ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. నాగిరెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ, గత ఏడాది ఫిబ్రవరిలో దేవాలయానికి రు. 98,729.21లు ఆదాయం రాగా, ఈసంవత్సరం ఫిబ్రవరి నెలలో కేవలం రు. 59,776.89 లు మాత్రమే ఆదాయం లభించిందని తెలిపారు.

ఆనవాయితీగా జరుగుతున్న సీతారామ కళ్యాణం ఈ ఏడాది పునరుద్ధరిస్తున్నట్లు ట్రస్టీబోర్డు అధ్యక్షుడు శ్రీ అల్లూరి మూర్తిరాజు తెలియజేశారు.

శాస్త్రవేత్తపై ఇంజంక్షన్ ఉత్తర్వు

అవార్డు స్వీకరించకుండా కోర్టుచర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — హాలెండ్ నుంచి తమకు వచ్చే నెలలో లభించవలసిన అంతర్జాతీయ అవార్డును స్వీకరించరాదని పోషకాహార సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీమతి వినోదినిరెడ్డిపై ఆంక్షవిధిస్తూ సిటీ సివిల్ కోర్టు అయిదవ అడిషనల్ జడ్జి శ్రీ నరసింహారావు ఒక ఇంజంక్షన్ ఉత్తర్వు జారీ చేశారు.

ఆదే సంస్థలో అసిస్టెంట్ రీసెర్చి ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జితేంద్రసర్కార్ అవార్డుకోసం డాక్టర్ వినోదినిరెడ్డి పనిచేస్తున్న పరిశోధనాస్థానం తాను ఎమ్. ఎస్. సి. కోసం చేసిన పరిశోధక ప్రాతిపదికగా తయారు చేయబడిందని, ఆమె అక్రమ పద్ధతుల ద్వారా అవార్డు సంపాదించారని ప్రచారంచేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు వారు గతవారం తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వు జారీ చేశారు.

ఈ అవార్డు క్రింద ఒక వ్యక్తిపతకం, 25 వందల డాలర్ల నగదు బహుమతి ఇస్తారు.

తనకు "గైడ్"గా వ్యవహరించిన వీనియర్ ఉద్యోగిపై ఒక భారతీయ శాస్త్రవేత్త ఆరోపణ చేయడం ఇదే మొదటిసారి.

కోర్టు గతవారం ఇంజంక్షన్ ఉత్తర్వు జారీచేసిన తరువాత ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా డాక్టర్ వినోదిని రెడ్డి హైకోర్టులో పిటిషన్‌దాఖలుచేశారు. అయితే, హైకోర్టు కేసును తిరిగి సిటీ సివిల్ కోర్టుకు తిప్పి పంపింది.

డాక్టర్ వినోదినిరెడ్డి ప్రకటనను కోర్టు నమోదు చేసుకున్నది. డాక్టర్ రెడ్డి వాదిస్తూ ఇద్దరి సమష్టి కృషి అని అంగీకరించారు.

కోర్టు న్యాయవాదుల వాదనలు విని ఇంజంక్షన్ ఉత్తర్వును పూర్తి ఉత్తర్వుగా మార్చారు.

కేంద్రోద్యోగుల జీతాలు: శ్రీ చవాన్‌కు పే కమిషన్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 31 — కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలకు సంబంధించి అందరూ ఎదురుచూస్తున్న మూడవ పే కమిషన్ నివేదికను ఈరోజున కమిషన్ చైర్మెన్ శ్రీ రఘుబీర దయాళ్ ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌కు సమర్పించారు. ఈ నివేదిక రేపు పూర్తి కావడానికి సుమారు మూడేండ్లు పట్టింది.

కమిషన్ సిఫారసులు 1973 మార్చి ఒకటవ తేదీనుంచి అమలులోకి రావలసి అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

అయిదునుంచి 10 శాతం వరకు వేతనాల పెరుగుదలకు కమిషన్ సిఫారసు చేసినదని, అంటే రు. 210 లకు తొలి నెలసరి జీతం పొందేవారికి 11 శాతం పెరుగుదల, అంతకన్నా ఎక్కువ జీతం పొందేవారికి అయిదు శాతం పెరుగుదలను కమిషన్ సూచించి నట్లు తెలిసింది.

ప్రస్తుతం ఉద్యోగులు పొందుతున్న కరవుభత్యాన్ని, మూడు ఇంటర్‌మ్ రివిస్సును కలిపిన తరువాత వేతనాలే జీతాల ప్రాతిపదికపై ఈ పెరుగుదలను లెక్కిస్తారు. తాత్కాలిక భృతిని కమిషన్ గత మూడు నివేదికలలో సూచించి వుంది.

కమిషన్ సిఫారసులను అమలుపరిచినట్లయితే ప్రభుత్వానికి కొత్త వేతనాలవల్ల అదనంగా రు. 150 కోట్లు ఖర్చుకానున్నది. రు. 180 కోటు వ్యయం అయిన మూడు ఇంటరిమ్ రిలీఫ్‌కు తోడు ఈ భారాన్ని ప్రభుత్వం మోయవలసి వుంటుంది.

తద్వారా కమిషన్ సిఫారసులను అమలుపరచాలంటే కనీసం మొత్తం రు. 225 కోట్లు భరించవలసి వుంటుంది.

మార్చి ఒకటినుంచే కొత్త స్కేళ్ళు అమలులోకి రానున్నందున ఈ ఏడాది ఖర్చు రు. 163 కోట్లు వుండగలదని అనుకుంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 13 మాసాల జీతం యిచ్చుకోవలసివుంటుంది కనుకనే ఈ భారం రాగా ఈ ఏడాది బడ్జెట్ లోటు రు. 87 కోట్లు వుంది. ఈ సిఫారసుల మూలంగా చివరికి లోటు రు. 240 కోట్ల వరకు పెరగనున్నది.

1970 ఏప్రిల్ 23 న మూడవ పే కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. చైర్మన్ శ్రీ రఘుబీరదయాళ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, మిగిలిన సభ్యులు శ్రీయుతులు డాక్టర్ కపూర్‌రంజన్‌రాయ్, ప్రొఫెసర్ ఎ. కె. దాస్‌గుప్తా, ప్రొఫెసర్ వి. ఆర్. పిళ్ళై, హెచ్. ఎస్. రే.

రక్షణశాఖ సంబంధికాక కేంద్ర ప్రభుత్వం క్రింద పనిచేసే 25 లక్షల మంది సివిలియన్ ఉద్యోగుల సమస్యలను కమిషన్ పరిశీలించవలసివచ్చింది.

కె. సి. కెనాల్ క్రింద ఏప్రిల్ నెలాఖరువరకు నీటి సరఫరా

రాష్ట్ర ప్రభుత్వానికి రాయలసీమ నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — కె. సి. కాల్వ క్రింద పైర్లు ఎండిపోకుండా చూడడానికి సాగు నీటిని ఏప్రిల్ ఆఖరు వరకు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాయలసీమ నాయకులు కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, మాజీమంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి నేడు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్, శ్రీ వి. కె. రావులను కలుసుకొని ఏప్రిల్ నెలాఖరువరకు నీటి సరఫరా చేయకపోతే పైర్లు ఎండిపోగలవని చెప్పారు.

ఈ అభ్యర్థనను తాము తప్పక పరిశీలించగలమని రాయలసీమ నాయకులకు గవర్నర్ సలహాదారు హామీ ఇచ్చారు.

కర్నూలు జిల్లాలో దుర్భిక్ష పరిస్థితుల గురించి, మంచినీటి కొరత గురించి వారు గవర్నర్ సలహాదార్లకు వివరించారు. మంచి నీటి కొరత మరింత హెచ్చుగా వున్నదని వారు పేర్కొన్నారు.

వరుసగా రెండుసార్లు దుర్భిక్షంవల్ల దాపులలో నీటిచుక్కలేదని, మంచినీటిని తాత్కాలికంగా లారీలద్వారా సరఫరాచేయవలసి వస్తున్నదని వారు చెప్పారు.

కోయిలకుంట్ల తాలూకాలో కుందు, పాలేరు వదుల పొడవునా లిఫ్టులను ఉపయోగించి నీరు సరఫరా చేయడం అవసరమని రాయలసీమ నాయకులు వివరించారు.

యు. పి. లో గోధుమ టోకు వ్యాపారం ప్రభుత్వం స్వాధీనం

లక్నో, మార్చి 30 — ఏప్రిల్ ఒకటినుంచి గోధుమ, గోధుమ ఉత్పత్తుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసింది.

నూతన ద్రవ్య వ్యవస్థ నిర్మాణ కార్యక్రమం

వాషింగ్టన్ సమావేశం ఒక ప్రధాన ఘట్టమని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30 — శాశ్వతమైన అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థను రూపొందించడంలో వాషింగ్టన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంఘం సమావేశం మరొక ప్రధానఘట్టమని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు చెప్పారు.

వాషింగ్టన్‌లో 20 దేశాల సంఘం సమావేశానికి హాజరై తిరిగివచ్చిన శ్రీ చవాన్ విలేకరులతో మాట్లాడుతూ సమావేశం పరిశీలనల పంపుపై వ్యక్తం చేశారు.

మంచి విస్తృత ప్రాతిపదికపై కొత్త వ్యవస్థ రూపొందించగల నీతి కనుచూపు మేరలో వున్నదని ఆయన అన్నారు.

కొత్త ద్రవ్య వ్యవస్థ మూడు, నాలుగు అత్యవసర సూత్రాలపై కుదిరిన ఒప్పందాన్ని ఆయన ఉదహరించారు.

పైవర్ డ్రాయింగ్ హక్కులను రద్దు నిధులుగా వుంచడం. సర్దుబాటుకు వీలైన విస్తృతపు విధానం అవలంబించడం, సంస్థ నుంచి పర్యవసాన దేశాలకు వనరులు అందే వంటి అంశాలపై అంగీకారం కుదిరిందని ఆయన చెప్పారు.

1973 సంవత్సరానికి స్పెషల్ డ్రాయింగ్ హక్కుల కింద కొత్తగా నిధులకేటాయింపు జరిగే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా ఈ అంశం ద్రవ్యనిధి సంస్థ పరిశీలనలో వున్నట్లు ఆయన చెప్పారు.

తాను సంస్థ మేనేజింగ్ డైరెక్టరితో ప్రస్తావించారని, ద్రవ్య వ్యవస్థ పునర్నిర్మాణ కార్యక్రమానికి సంబంధించి లేకుండా ఈ విషయమై నిర్ణయం జరగాలందని తాను అనుకున్నానని ఆయన అన్నారు.

సమస్య చిక్కులలో కూరుకునివున్నప్పటికీ, విభిన్న దేశాలమధ్య విభిన్న అభిప్రాయాలు వున్నప్పటికీ కొంతమేరకు అయినా అంగీకారం కుదిరిందని, అందువల్ల ఇదికొంత వరకు విజయవంతమైనట్టేనని ఆయన అన్నారు.

పి. ఎల్. 480 నిధుల సమస్య

పి. ఎల్. 480 నిధుల సమస్య పరిష్కారానికి సంబంధించిన ప్రశ్నకు అమెరికా ప్రభుత్వం అనుకూలంగా సమాధానంచెప్పిందని శ్రీ చవాన్ అన్నారు.

ఈ అంశంపై అమెరికా జకార్తా మంత్రితో విడువడిన అభిప్రాయం మార్చిడి జరిగిందా అనిప్రశ్నించగా కొన్ని అభిప్రాయాలు చెప్పుకున్నామని, ఇంకా వివరాలు తయారు చేయవలసి వున్నదని ఆయన అన్నారు.

అమెరికా, ఇండియా ఆర్థిక సంబంధాలు

ఇటీవల శ్రీ చవాన్, అమెరికా జకార్తా మంత్రితో వర్తమానపరిచిన తరువాత ఇండో-అమెరికా ఆర్థిక సంబంధాలు మెరుగుపడే అవకాశాలు హెచ్చినవని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

మార్చిలో జర్మనీలో శ్రీ చవాన్ ఇండియా నుంచి అమెరికాకు ఎగుమతుల హెచ్చింపు గురించి ప్రస్తావించారని తెలుస్తున్నది.

వాషింగ్టన్ చర్చల పరిణామాల గురించి శ్రీ చవాన్ వచ్చే వారంలో లోకసభలో ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

శ్రీ బన్సీలాల్‌పై ఆరోపణలు

దర్యాప్తు సంఘం ఏర్పాటు సూచనకు రాజ్యసభలో మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 30 — హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌పై వచ్చిన అవినీతి, అధికారదుర్వినియోగం ఆరోపణల దర్యాప్తుసంఘాన్ని నియమించాలని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనను హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ రామనివాస్ మిర్దా తిరస్కరించారు.

నాలుగైదు గంటలపాటు మిక్కిలి ఉద్రిక్తంగా జరిగిన చర్చకు జవాబు చెబుతూ ఆరోపణలను పూర్తిగా పరిశీలించి దర్యాప్తు సంఘం చట్టంక్రింద దర్యాప్తు జరిపించవలసిన ఏ నేరం కనుబడలేదని ఆయన అన్నారు.

శ్రీ బన్సీలాల్‌పై ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ఆయన చెప్పారు.

శివసేన శాసన సభ్యునిపై హత్యా ప్రయత్నం

బొంబాయిలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

బొంబాయి, మార్చి 30 — శివసేన ఎం.ఎల్.ఎ. శ్రీ ప్రమోద్ నవల్కార్‌పై గత రాత్రి తన రివాల్వర్‌తో కాల్పులు జరపడం ప్రయత్నించినందుకు పహాడీ ప్రభుత్వం ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేసింది.

ఈ విషయాన్ని నేడు అసెంబ్లీలో హోంశాఖ సేడ్‌మంత్రి శ్రీ ఎస్. జి. పవార్ తెలియజేశారు.

శ్రీ నవల్కార్, శ్రీ పవార్‌లు సభలో ప్రకటనలు చేసిన అనంతరం ఆ సదస్యపై వచ్చిన రెండు వాయిదా తీర్మానాలను స్పీకర్ శ్రీ ఎస్. కె. వాంఖేడ్ తిరస్కరించారు.

దక్షిణ బొంబాయిలోని గిర్గాంలో చెంబూర్ రోడ్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ జె. కె. మన్ దక్షణలో ఒక వ్యభిచార గృహం నడుస్తున్నదని, తాను ఈ విషయంపై విచారణ చేశానని శ్రీ నవల్కార్ తెలియజేశారు.

గతరాత్రి శ్రీ మన్ ఆ వ్యభిచార గృహానికి వెళ్ళి అల్లరిచేశాడని పరిసరాల ప్రజలలో ఉద్రిక్తత ఏర్పడిందని ఆయన చెప్పారు.

విషయం తెలుసుకున్న తాను ఆ ప్రాంతానికి వెళ్ళి చూడగా అక్కడి ప్రజలు గుమిగూడి వున్నారని ఆయన అన్నారు.

అక్కడకు శ్రీ మన్ రివాల్వర్ పూనిస్తూ నవల్కార్ ఎక్కడ అని అడిగాడు. అక్కడ వున్న ప్రజలు శ్రీ నవల్కార్‌ను చుట్టుకు తిరుగుతున్నారు. దక్షిణం.

ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం హెచ్చింపు

శ్రీ జె. రామయ్యపై ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం పెంచడం గురించి తాను నిర్ణయించినదా అని సర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఎదురుచూడకుండా కరవుభత్యాన్ని పెంచడం ఇదే మొదటిసారి అయినదని చెప్పారు.

ఇదే విధంగా ప్రభుత్వం ఇకముందు కూడా కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచినప్పుడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలను కూడా పెంచాలని తాను అడుగుతున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరవు భత్యాన్ని కూడా పెంచడం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుచ్ఛక్తి వనరుల హెచ్చింపుకు అవకాశాలు

వాణిజ్య మండలుల సమాన్య అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 — రాష్ట్రవిద్యుచ్ఛక్తి వనరుల హెచ్చింపుకు అవకాశాలను వాణిజ్య మండలులు ప్రభుత్వం, విద్యుచ్ఛక్తి బోర్డుల సహకారంతో పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాన్య సూచిన అధ్యక్షులు శ్రీ సి. బి. నీలకంఠస్వామి ప్రకటించారు.

ఇటీవల జరిగిన వాణిజ్య మండలుల 56 వ వార్షిక సమావేశాలలో ప్రసంగిస్తూ రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సంక్షోభం గురించి వాణిజ్యం, పరిశ్రమల అభివృద్ధిపై దీని దుష్ఫలితాలను గురించి ఆయనవివరించారు.

శ్రీ రమేష్‌చంద్ర లహోటీ స్థానంలో సమాన్య అధ్యక్ష పదవికి ఎన్నికైన శ్రీ స్వామి ఆంధ్ర యూనివర్సిటీ ఆనర్స్ గ్రాడ్యుయేట్ పిన్నవయస్సునుంచి వాణిజ్యంలో సంబంధం కలిగినవారు రాష్ట్రస్థాయి వాణిజ్య మండలికి అధ్యక్ష పదవికి ఎన్నికైన పిన్నవయస్కులలో వీరు ఒకరు.

వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణ కార్యక్రమాలలో సువిదితులైన బొబ్బిలి కుటుంబానికి చెందిన శ్రీ నీలకంఠస్వామికి జనవరి, అర్థిక, రిపబ్లిక్, ఎడుపులు రంగాలలో సంబంధాలు వున్నాయి.

పట్టాలు లేకపోతే విద్యుచ్ఛక్తి కొరతకు గురియయ్యే ఇట్టి తీవ్ర పరిస్థితి మరొకసారి ఎర్పడకుండా జాగ్రత్తపడాలని ఆయన పభుత్వానికి సూచించారు.

లోగడ వాణిజ్య మండలులకు, ప్రభుత్వానికి మధ్య సరైన సంప్రతింపులు జరగకపోవడం ఎత్తనే ఇప్పటి ఇబ్బందులు ఏర్పడినవని ఆయన అన్నారు.

పరిశ్రమలకు, వాణిజ్యానికి సంబంధించిన పద్ధతులుగాని, కార్యక్రమాలుగాని నిర్ణయించే ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో గుర్తించబడిన వాణిజ్య సంస్థలతో ముందు సంప్రతించాలని ఆయన అన్నారు.

అయితే ప్రభుత్వాలలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచాలని ఎవరి పిలుపు చేయబడ్డ అన్నారు శ్రీ రామచంద్ర లహోటీ చెప్పారు. విద్యుదుత్పత్తి హెచ్చింపు కార్యక్రమాలకు 251 కోట్ల పెట్టుబడి పెట్టాలని ఆయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణంతో సహా రాష్ట్రపతిపాలన కిందుపడుచుండు విస్తృతంగా చేసిన కార్యక్రమాలను అమలు జరపాలని ఆయన సూచించారు.

హైదరాబాద్, మార్చి 31 — నలభై లక్షల నష్టంతో విస్తరించిన ఆంధ్ర క్రిస్టియన్ మెడికల్ కాలేజీ కొత్త తరువాతనాటు మెన్స్ ఇన్‌పేషంట్‌వార్డు ఆరంభం.

ఈ కాలేజి గత రెండు సంవత్సరాలుగా రామచంద్రపురంలో నడుస్తుంది.

హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆడియాలజీ శాఖకు గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

పాకిస్తాన్‌లో పలువురు సైనికోద్యోగుల అరెస్టు

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్టు రక్షణ శాఖ ఆరోపణ

రావల్పిండి, మార్చి 30 — ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు కొంత మంది సైనికాధికారులను, పౌరులను అరెస్టు చేసినట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేటి రాత్రి వెల్లడించింది.

రక్షణ మంత్రిత్వ శాఖవారు నేడొక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"కడచిన ఏడాది రిటైర్ అయిన ఇద్దరు సైనికోద్యోగులతోసహా కొంత మంది సైనికోద్యోగులు సైనిక పిల్లలని విడుదల హోదాకాకుండా నిరోధించడానికి ఉద్దేశించిన కార్యకలాపాలలో పాల్గొన్నట్టు ప్రభుత్వానికి సమాచారం చేరింది.

"ఆ సైనికోద్యోగులను అరెస్టు చేయడం జరిగింది. వారిపై సైనిక న్యాయస్థానంలో విచారణ జరుపుతారు."

ఆ సైనికోద్యోగుల మధ్యలో సంబంధంగల కొంతమంది పౌరులు కూడా అప్రకార్యకలాపాలలో పాల్గొన్నట్టు వార్తలు అందాయని రక్షణ మంత్రిత్వశాఖ ఆ ప్రకటనలో పేర్కొన్నది.

వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే విధంగా వ్యవహరించడంద్వారా కలిగించే విధిత్తం వారిని అరెస్టుచేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పీరి కార్యకలాపాలపై జరిగిన దర్యాప్తు జరిపినట్టు రక్షణ శాఖ పేర్కొన్నది.

అయితే అరెస్టు అయిన సైనికోద్యోగుల సంఖ్యకాని, వారి హోదాలను, పేర్లను ఆ ప్రకటనలో వెల్లడించలేదు. వారు ఎ రాజకీయ పక్షానికి చెందినవారో కూడా వివరించలేదు.

త్రిపురాంతకంలో కావ్యావిష్కరణ

రచిత సద్యాసం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, మార్చి 31 — మొన్న శ్రీ త్రిపురాంతకంలో "కవితాలంకార" శ్రీ వాడేల వెంకటశేషగిరిరావు వివిధ "శ్రీ త్రిపురహరవిజయము" పద్యకావ్యాన్ని "కళాప్రపూర్ణ" శ్రీ విశ్వనాథసత్యనారాయణ ఆవిష్కరించారు. కవిత్వం అందంలేని దన్నారు.

సభకు "వైద్య మార్తాండ" శ్రీ గ్రంథి రఘురామయ్య అధ్యక్షత వహించారు.

పద్మావతీపుర వాస్తవ్యులు శ్రీ దొనకొండ వెంకటేశ్వరు ఈ కావ్యం ముద్రణకైన మూల్యాన్ని భరించి, కృతకర్తకు సూచన పత్రాలను బహూకరించి, సదరు వెలువరించిన రూపాయల భరణాల నివర్తి ఘంటాలంకరణాన్ని కృతకర్తకు, శ్రీ పద్మనాభయణకు రు. 116 లను ఇచ్చి సన్మానించారు.

త్రిపురహర విజయము మహా కావ్యమని అందులోని ప్రతి పద్యం ఒక రత్నమని శ్రీ పిళ్ళారిశెట్టి అన్నారు. ఆధునిక కవులకు "త్రిపురవిజయము"లు కూడా ఎలా దారి చిన్నుతున్నాయో తెలిపారు.

పద్యత్రి కంటే వాచకాలు, భావచిత్రాలు, కవితాలంకారాలు, పద్యరత్నాలు, ఈ చిన్న కావ్యపు అచ్చులకు ఇచ్చినారామయ్య, వాణ్ణి దేవకల సరస్వతి, పాలుగ్గ సూర్యరావు, పాలిగుండం కృష్ణారావు, గ్రంథ ప్రాశస్త్యం గురించి ఉన్నసంగారు.

కృతకర్త శ్రీ వాడేల రామారావు సమయం లభించి అడిగిన చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ కవితాగానం చేశారు. శ్రీ దొనకొండ ఈశ్వరయ్య గుణగణాలను ఆయన ప్రస్తావించారు.

శ్రీ పిళ్ళారిశెట్టి రామయ్య మధురగానంతో శ్రీ దొనకొండ ఈశ్వరయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

నంద్యాలలో హోమియో వైద్యుల సంఘం కార్యవర్గం ఎన్నిక

నంద్యాల, మార్చి 31 — స్థానిక హోమియోపతి మెడికల్ అసోసియేషన్ సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన మొన్న సమావేశమై ఈ క్రింది సూచన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ ఇవి. కొండారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ జి. శ్రీనివాసరావు, కార్యదర్శి: శ్రీ కె. రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శి: శ్రీ జి. మాధవస్వామి, సాహిత్య కార్యదర్శి: శ్రీ యు. వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ ఎం. వి. నారాయణరాజు, సహాయ కోశాధికారి: శ్రీ పి. రామచంద్రారెడ్డి.

కార్యవర్గం సభ్యులు: శ్రీయుతులు పి. రవీంద్రనాథ్, వి. హనుమంతు, వి. జి. పుండరీకం, టి. కోటలింగం ఆర్. ఎ. కె. అంజనేయులు.

రోయిగ్గ ఆంధ్రసేన కృషి

రాజమండ్రి, మార్చి 31 — రాజమండ్రి కోవరేపేట ప్రజలు శ్రీ శ్రీనివాసులు తమముగల పంచదారకోటా పంపిణీచేయాలనుకున్నారు. దానికి అంధ్రసేన కార్యకర్తలు ఆ పంచదారను కంట్రోలు ధరలకు ప్రజలకు సరఫరా చేశారు.

బూర్గంపాడ్‌లో మంచినీటికి ఇబ్బంది

బిందె 50 పైసలు అమ్ముతున్న వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, మార్చి 31 — బూర్గంపాడ్ ప్రజలు మంచినీటికోసం తీవ్రఇబ్బందులకు గురౌతున్నారని, బిందెకు 50 పైసలు పెట్టి మంచినీరు కొనుక్కుంటున్నారని బూర్గంపాడ్ ఎంపీటీసీ పద్మిని అధ్యక్షులు శ్రీ జక్కం నీలకంఠయ్య నేడు ఇక్కడ తెలియజేశారు.

కిలోమీటర్ అయిన లీటరు రెండు రూపాయలకు అమ్ముతున్నారని, అది కూడా కాలనీలకు పంపిణీ చేయడంలేదని ఆయన అన్నారు.

మార్చి నెలలో బూర్గంపాడ్‌కు నీళ్ళు వస్తుందని కిలోమీటర్ అయిన కొనుగోలుచేస్తున్నారు శ్రీ జాన తెలియజేశారు. కిలోమీటర్ కంట్రాక్టు పనులు అమ్ముకుంటున్నారని, బ్లాక్‌మార్కెట్ చేసేవారిపై తగిన చర్యలు తీసుకోగలనని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ రామచంద్ర అర్ట్స్ కాలేజి స్వర్ణోత్సవాలు

పి. ఆర్. పి. కాలేజీలు రామలింగ పి. ఎచ్. డి. పట్టాలను ప్రిన్సిపాల్ వర్క్ హాంచినందుకు పిరమనగా కొంతమంది అధ్యాపకులు ఎదిగి హోదాలుంచి వారాలు అవి వారు.

దానిపై కళాశాల అధికారులు కొంతమంది విద్యార్థులను సస్పెండ్ చేశారు. ఈ సస్పెండ్‌పై విచారణ జరిపించాలని కోరుతూ శ్రీ రామచంద్ర అర్ట్స్ కాలేజి విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయం

సమైక్య కొనసాగింపుకు విజయవాడ పట్టణ విద్యార్థి కార్యాచరణసమితినిర్ణయం

విజయవాడ, మార్చి 30— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకోసం విరవధికంగా ఉద్యమం కొనసాగించాలని విజయవాడ విద్యార్థి కార్యాచరణ సమితి నేడు నిర్ణయించింది.

ఈ సమావేశంలో కె.బి.ఎన్. కళాశాల అధ్యక్షుడు శ్రీ కె. ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఏ.హెచ్. కమలాకరరావు, ప్రభుత్వ కళాశాల అధ్యక్షుడు శ్రీ మోహన్‌కుమార్, లయోలాకళాశాల అధ్యక్షుడు శ్రీ వి.టి.ఎం. ప్రసాద్, శాతవాహన కళాశాల అధ్యక్షుడు శ్రీ పై.వి. రమణరావులు ప్రసంగించారు.

విద్యార్థులపై ప్రభుత్వం కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ, ఆ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకొన్న తర్వాత మాత్రమే విద్యార్థులు ఉద్యమం గురించి పునఃపరిశీలించగలరని చెప్పారు.

విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని ఆంధ్ర సేన నాయకుడు శ్రీ జి. రామమూర్తి విజ్ఞప్తి చేయడాన్ని విద్యార్థి నాయకులు ఖండించారు.

విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ప్రకటనలకు మోసపోక, తరగతులను బహిష్కరించవలసిందిగా వీరు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

కొన్ని జిల్లాలలో విద్యార్థులు మాటికి 90 వంతులు హాజరౌతున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటనలో యథార్థం లేదని కూడా విద్యార్థి నాయకులు పేర్కొన్నారు.

ఉద్యమం కొనసాగింపుకు 19 సంస్థల నిర్ణయం

విజయవాడ, మార్చి 30— పట్టణంలో 19 సంస్థల ప్రతినిధులు, అధివక్తలు న్యాయవాది శ్రీ మల్లాది కృష్ణయ్య అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమై ప్రత్యేక రాష్ట్ర లక్ష్యసాధనకు పునరంకితం కావలసిన అవశ్యకతను గురించి వివరించారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు పి. జె. మూర్తి, వి. ఆర్. శాస్త్రి, ఎన్. వి. సాంబశివరావు, సి. అచ్యుతరావు, బి. రామచంద్రరావు, ఏ.హెచ్. కమలాకరరావు, శ్రీమతి ముళ్ళపూడి కామేశ్వరమ్మ ప్రభృతులు ప్రసంగించారు.

ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృత స్థాయికి చేరడానికి తొమ్మిది అంశాల కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ క్రింది కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ పాటించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రతి ఒక్కరు జయజయధ్వనులు పెట్టినప్పుడు జై ఆంధ్ర బ్యాడ్జీలను ధరించడం. ఉగాది నాడు ఇళ్ళపైన కిటకిటలాడిన జై ఆంధ్ర పతాకాలను ఎగురవేయడం.

సోమవారంనాడు రిలే నిరాహార దీక్షలు జరపాలి. కనీసం కొన్ని ఆఫీసులముందు పికెటింగ్ చేయాలి.

పది రోజులకు ఒకసారి వంతీట్లు సమావేశమై తమ కార్యక్రమాలను సమీక్షించుకోవాలి.

ప్రతి గ్రామంలోను వరలు ఏర్పాటుచేసి ప్రత్యేక రాష్ట్రంవల్ల రాగల లాభాలను వివరించాలి.

ఈ సమావేశానికి హాజరైన సంస్థలలో విజయవాడ బార్ అసోసియేషన్. విద్యార్థి సంయుక్త కార్యాచరణ సమితి మొదలగు సంస్థలు వున్నాయి.

'పాకీజా' చిత్రానికి అంతర్జాతీయ బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 30— ఇక్కడ భారత మైత్రిసంఘం సోవియెట్ ఎంబసీ సాంస్కృతిక విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఆరవ అంతర్జాతీయ చిత్రం ఉత్సవంలో హిందీ చిత్రం 'పాకీజా'కు తృతీయ బహుమతి లభించినది.

'ది రోడ్ టు ది సెటిల్ విలేజ్' అన్న ఉత్తర వియత్నాం తయారు చిత్రానికి ప్రథమ బహుమతి, "త్రీ సైట్స్ ఆఫ్ లవ్" అన్న హంగరీ చిత్రానికి ద్వితీయ బహుమతి లభించినవి.

గుంటూరు జిల్లా తాతపూడి గ్రామంలో జరిగిన సమైక్యవాదుల సభలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రిణి శ్రీమతి భవనం జయప్రద

మద్రాసులో స్వతంత్ర పార్టీ జాతీయ సదస్సు

ఏప్రిల్ 12 నుంచి మూడు రోజులపాటు

మద్రాసు, మార్చి 30— వచ్చే నెల 12వ తేదీ నుంచి ఇక్కడ మూడు రోజుల పాటు జరుగనున్న స్వతంత్ర పార్టీ జాతీయ సదస్సు కాంగ్రెస్‌పై ప్రస్తుతం ప్రజలకున్న అసంతృప్తిని వినియోగించుకోడానికి గల మార్గాలను పరిశీలిస్తుంది.

సదస్సు సందర్భంగానే జరుగనున్న పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశం, పార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజగోపాలాచారి మరణానంతరం స్థయిర్యాన్ని పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని పార్టీ సహాయ కార్యదర్శి హెచ్.వి. హండే నేడు పత్రికా గోష్ఠిలో తెలియచేశారు.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాల పతనం గురించి అయన ప్రస్తావిస్తూ, ప్రజలలో అసంతృప్తి ద్వారా కనీసం బలమైన ప్రతిపక్షంగా పార్టీని పనికరించడం తమ కర్తవ్యమని అన్నారు.

సంస్థా కాంగ్రెస్‌తో తమ పార్టీ విలీనానికి గల అవకాశాలను అయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ త్రోసిపుచ్చారు.

స్వతంత్రపార్టీ రాజాజీ ఆశయాలకోసం నిలుస్తుందని, అయితే, ఇది పార్టీ వ్యక్తిగతంగా నిలవడం ద్వారానే సాధ్యమని అయన అన్నారు.

బొంబాయిలో జరగవలసిన జాతీయ సదస్సును రాజాజీ స్మృత్యర్థం మద్రాసుకు మార్చారు.

శ్రీ కాజ రామనాథం గుడ్లవల్లేరు రాగా నల్లజెండాల ప్రదర్శన

గుడివాడ, మార్చి 30— జాతనసభ్యుడు, శ్రీ కాజ రామనాథం నేటి ఉదయం గుడ్లవల్లేరు రాగా శ్రీమతి అడుసుమిల్లి కోటమ్మ నాయకత్వాన మహిళలు, పురుషులు నల్ల జెండాలతో పెద్ద ప్రదర్శన జరిపారు. ఘెరావ్ చేశారు.

సభ జరపడానికి రాలేదని, పెద్దలను కలుసుకోనడానికి వచ్చినని శ్రీ రామనాథం చెప్పినప్పటికీ, ప్రదర్శకులు విరసన ప్రదర్శనలుసాగించారు. దానితో శ్రీ రామనాథం తిరిగి వెళ్ళిపోయారు.

నిడదవోలు - నవాబ్‌పాలెం జంట రైలు మార్గం

గుడ్సు రైళ్ల రాకపోకలకు నిర్మాణశాఖ ఇంజనీర్‌చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

నిడదవోలు, మార్చి 30— నిడదవోలు—నవాబ్‌పాలెం మధ్య నిర్మించిన జంట రైలు మార్గంలో గూడ్సు రైళ్ళ రాకపోకలకు నేటి సాయంత్రం నిర్మాణశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేస్తూ నిడదవోలు - మారంపల్లి జంట మార్గాన్ని ప్రస్తుతానికి ప్రారంభించాలనే ఉద్దేశంలేదని, కాని ఇటీవల ఆంధ్రోద్యమంలో మారంపల్లి స్టేషన్‌ను తగులబెట్టడం వల్ల ఆ రెండు స్టేషన్‌ల మధ్య ట్రాఫిక్‌కు కొంత అంతరాయం ఏర్పడిందని అన్నారు.

ట్రాఫిక్ రద్దీని తట్టుకొనడానికి మారంపల్లి - నవాబ్‌పాలెం మధ్య 2.74 కిలోమీటర్ల దూరంలో జంట రైలు మార్గాన్ని తక్షణమే నిర్మించవలసి వచ్చిందని అన్నారు.

నిడదవోలు నిర్మాణానికి అవసరమైన ఇనుప దూలాలను భాటీపేట నుంచి రప్పించి వంతెనపై జాలంలో వాటిని కోయించి, జంటరైలు మార్గాన్ని రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయించడం జరిగిందని అన్నారు.

లోతైన కంట్రాక్టర్ శ్రీ జి. వి. ఎ. చౌదరి ముఖ్యఅతిథులకు పూలమాలలు సమర్పించి స్వాగతం చెప్పారు.

డివిజనల్ ఇంజనీర్ శ్రీ జి. వి. రత్నం స్వాగతోపన్యాసంచేస్తూ నిడదవోలు-నవాబ్‌పాలెం మధ్య ట్రాఫిక్‌రద్దీని తట్టుకొనడానికి గాను కొద్ది వ్యవధిలో నిడదవోలు-మారంపల్లి జంట రైలు మార్గాన్ని పూర్తిచేశామని, అందుకు సిబ్బంది యావత్తూ దాదాపుగా అన్నారు.

నిడదవోలు-నవాబ్‌పాలెం జంట రైలు మార్గం వివరాలు

నిడదవోలు - నవాబ్‌పాలెం జంట రైలు మార్గం నిడదవోలు 10.78 కిలో మీటర్ల నిర్మాణ వ్యయం 60 లక్షల రూపాయలు 77 వేల ఖర్చుతో అడుగుల మట్టి నిర్మాణానికి పట్టింది. దానిపైన 40 వేల అడుగుల ఎర్ర మట్టిని పోసి మార్గాన్ని గట్టిపరచారు. ఈ మార్గం మధ్య ఒక పెద్ద రైలు వంతెన, 13 చిన్న బ్రిడ్జీలను నిర్మించారు. 650 టన్నుల సిమెంటు, 125 టన్నుల ఉక్కు, 2000 టన్నుల తదితర సామానులు రైలు మార్గ నిర్మాణానికి అవసరమైంది.

విజయవాడ - నిడదవోలు మధ్య జంట రైలు మార్గాన్ని పూర్తిగా నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తి కాలేదు. ఈ జంట రైలుమార్గ నిర్మాణానికి 9.43 కోట్ల రూపాయలు మంజూరు అయింది.

ఈ జంట రైలుమార్గ నిర్మాణానికి కిలోమీటరుకు ఏడులక్షల 50 వేల వ్యయం కాలేదు. 31 పెద్ద వంతెనలు, 204 చిన్న వంతెనలు అవసరం. కాని, ఈ వంతెనల నిర్మాణం పూర్తి అయింది. రైలు మార్గ నిర్మాణంలో ఇంతవరకు మట్టి పనిని కూడా పూర్తి చేశారు.

విజయవాడ, నిడదవోలుమధ్య 17 బ్లాక్ సెక్షనులు వున్నాయి.

ఇప్పటికి విజయవాడ - గుణదల, గుణదల-మచిలీపట్నం, నవాబ్‌పాలెం - తాడేపల్లిగూడెంమధ్య 22 కిలోమీటర్ల పొడవున జంట రైలుమార్గాన్ని నిర్మించి గుడ్సు రాకపోకలకు అవకాశం కల్పించారు. నిడదవోలు-మారంపల్లి, మారంపల్లి - నవాబ్‌పాలెం మధ్య 10.78 కిలోమీటర్ల జంటమార్గం ఏర్పరచడంతో ఇప్పటికి అయిదు సెక్షన్లు పూర్తి అయినవి. ఇంకా 12 సెక్షన్లు పూర్తి కావలసి వున్నవి.

ఏలూరు-పట్టూరు, తాడేపల్లి - పాదం పూడి సెక్షన్లలో 14.50 కిలో మీటర్ల జంట రైలుమార్గం 1973 జూన్ నాటికి పూర్తి కాగలదు.

జంట రైలుమార్గం నిర్మాణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఆర్. వి. వి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

పారిశ్రామికవేత్త శ్రీ సిరాజుద్దీన్‌ఖాన్ మృతి

హైదరాబాద్, మార్చి 30— హైదరాబాద్ ప్రముఖ పారిశ్రామికవేత్తలలో ఒకరైన శ్రీ సిరాజుద్దీన్‌ఖాన్ నిన్న ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు.

3 లక్షల విలువైన ఆహార ధాన్యాలు ప్రభుత్వ స్వాధీనం

జగ్గయ్యపేట పరిసరాలలో మిల్లులకు, గిడ్డంగులకు సీళ్లు

విజయవాడ, మార్చి 30— జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో ఈ నెల 25 వ తేదీ నుంచి 29 వరకు జిల్లా అధికారులు మిల్లులు, గిడ్డంగులపై దాడిచేసి మూడులక్షల రూపాయల విలువైన ధాన్యం, బియ్యం పిల్వలను స్వాధీనపరచుకొన్నారు.

స్వాధీనపరచుకొన్న వరకులు పరిసర జిల్లాలకు రవాణా చేయడానికి ఉద్దేశింపబడినట్లు అధికారులు భావించారు.

అయిదు రైసు మిల్లులు, 10 గిడ్డంగులు అధికారుల స్వాధీనపరచుకొని సీళ్లువేశారు. వారివద్ద 2600 క్వింటాళ్ళు, ధాన్యం 1000 క్వింటాళ్ళు బియ్యం కలవు.

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి హెచ్చింపుకు సంకల్పం

హైదరాబాద్, మార్చి 30— సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తిని ప్రస్తుతంవున్న 50 లక్షల టన్నుల నుంచి అయిదవ ప్రణాళికాంతానికి 120 లక్షల టన్నులకు పెంచాలని సంకల్పించారు.

అదిజాన్వేషణ సంస్థ బొగ్గు విల్వల పరిమాణాన్ని తెలుసుకొనడానికి డ్రిల్లింగ్ కార్యక్రమాన్ని చేపట్టింది.

అదిలాబాద్ జిల్లా సారంగపల్లి వద్ద నిన్న ఒక రిగ్గుతో డ్రిల్లింగ్ ప్రారంభించినట్టు సంస్థ చీఫ్ డ్రిల్లింగ్ ఇంజనీర్ చెప్పారు. మరి నాలుగు రిగ్గులు వచ్చే వారం నుంచి పని ప్రారంభిస్తాయి.

ఈ అన్వేషణ కార్యక్రమం 1974 డిసెంబర్ నాటికి పూర్తి అవుతుంది. వీరు సింగరేణి గనుల యాజమాన్యం వారికి నివేదిక సమర్పిస్తారు.

వాల్డీమ్‌తో సమర్ సేన్ చర్చలు

న్యూయార్క్, మార్చి 30— ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సమర్ సేన్, సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్‌ను నిన్న కలుసుకున్నారు. శ్రీ సేన్ కోరికపైనే ఈ సమావేశం ఏర్పాటైనది.

ఉపఖండం సమస్యల గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా, పాక్ యుద్ధఖైదీల విడుదల కోరుతున్న పాకిస్తాన్ కౌన్సిల్‌కు చెందిన ఒక ప్రతినిధివర్గం ప్రస్తుతం ఇక్కడనే వున్నది.

డాక్టర్లకు, నర్సులకు అధిక వేతనాలు

మూడవ వేతన సంఘం నివేదికలో సిఫార్సులు

న్యూఢిల్లీ, మార్చి 30— మూడవ వేతన నిర్ణాయక సంఘం డాక్టర్లకు, నర్సులకు అధిక వేతనాలను సిఫార్సు చేసినట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిన ఎడలో ఇక ముందు డాక్టర్లను ప్రభుత్వసేవకు అధికారులుగా మూడవ తరగతి ఉద్యోగులుగా పరిగణిస్తారు. వీరి సిఫార్సుల ప్రకారం ప్రతిపాదిత అధికారి వేతనం నెలకు ఏడు వందల రూపాయలతో ప్రారంభ మవుతుంది. స్టాఫ్ నర్సు కొత్త వేతనం 425 రూపాయలతో ప్రారంభమవుతుంది. సాఫ్ నర్సు ప్రస్తుత ప్రారంభ వేతనం 125 రూపాయలు మాత్రమే.

వేతన సంఘం సిఫార్సుల వలనంగా ప్రయోజనంపొందే ఉద్యోగుల ప్రధాన వర్గాలలో డాక్టర్లు, నర్సులు వున్నారు.

డాక్టర్లు ఇతరుల కంటె అలస్యంగా సర్వీసులో చేరుతారు కనుక వారి వేతనం హెచ్చు స్థాయితో ప్రారంభం కావాలని సంఘం భావిస్తున్నది.

డాక్టర్లు మెడికల్ కాలేజీలో నాలుగున్నర ఏళ్ళు, ఇంటర్న్‌గా, హౌస్ సర్జన్‌గా రెండు, మూడు సంవత్సరాలు గడపవలసివుంటుంది. దాదాపుల్లా ఒకడాక్టరువర్తీసులోచేరే సమయానికి 26, లేక 27 సంవత్సరాల వయస్సు వస్తుంది. మిగిలినవారు, వీరికంటె కనీసం నాలుగు సంవత్సరాలు ముందుగా సర్వీసులో చేరుతారు. ప్రస్తుతం హెచ్చుమంది డాక్టర్లు ద్వితీయశ్రేణి అధికారులుగా నియమితులవుతున్నారు. ఇది సమంజసమైన పద్ధతి కాదు అని వేతన సంఘం అభిప్రాయపడుతున్నది.

ఉత్తర డాక్టరీకు ప్రభుత్వ సర్వీసులో వుండే అత్యున్నత వేతనం చెల్లించాలని సంఘం సూచించింది. ప్రభుత్వ సర్వీసులో అత్యున్నత వేతనం సెక్రటరీ స్కేలు మూడువేలనుంచి 35 వందల రూపాయల వరకు వుంటుంది.

దేశంలో సర్వీస్ పరిస్థితులు సరిలేనందున కష్టతరమైన నర్సులు విదేశాలకు వెడుతున్నందుకు సంఘం తీవ్రమైన విచారం వెలిబుచ్చిందని తెలుస్తున్నది. ఇట్టి దోరణి అరికట్టడానికి నర్సుల వేతనాలు హెచ్చించాలని సిఫార్సు చేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ రఘుబీర్ దయాళ్ అధ్యక్షతనగల ఈ సంఘం వివేదిక పూర్తి చేయడానికి సుమారు మూడు సంవత్సరాలు పట్టింది.

గుజరాత్ కాంగ్రెస్ నాయకుల మధ్య అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 30— తమ విభేదాలను పరిష్కరించుకొనే నిమిత్తం పరస్పరాన్ని రూపొందించడానికి గుజరాత్ నాయకుల మధ్య అంగీకారం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం తమ విభేదాలను అదుపులో వచ్చేలా ఏర్పడిన సమన్వయ సంఘం పరిశీలనకు పంపుతారు. ఆ సంఘంలో ప్రభుత్వ ప్రతినిధులు ముగ్గురు, పి. సి. సి. ప్రతినిధులు ముగ్గురు వుంటారు

విభేదాలను సమన్వయ సంఘం పరిష్కరించలేకపోతే పార్టీ అధిష్ఠానవర్గానికి సమర్పిస్తారు. ఈ ఒప్పందానికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జినాభాయ్‌దార్జీ, ప్రత్యర్థి వర్గం నాయకుడు శ్రీ కాంతిలాల్ డియాలా అంగీకరించారు. అయితే, మరొకవర్గం నాయకుడు శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ అంగీకరించినదీ లేనిదీ తెలియరాలేదు.

బంగ్లాదేశ్‌లో మూడువేల మంది విద్యార్థులచే పరీక్షల బహిష్కరణ

అక్రమ పద్ధతులకు అనుమతించనిందుకు కారణంగా

ఢాకా, మార్చి 30— బంగ్లాదేశ్‌లోని ఖుల్‌షాహీలోగల ప్రభుత్వ కళాశాలలో ఆరు సంవత్సరం డిగ్రీపరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు మూడువేల మంది పరీక్షహాలు నుంచి నిన్న వాకౌట్ చేశారు.

పరీక్ష కేంద్రం చుట్టూ కర్ఫ్యూ విధించారు.

పరీక్షలలో అక్రమ పద్ధతులను అనుమతించని కారణంగా విద్యార్థులు పరీక్షలు బహిష్కరించారని విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ ఒకరు అన్నారు.

"కదంబ సాహితి"

పార్వతీపురం, మార్చి 31— 'కదంబ సాహితి' సాహిత్య, సాంస్కృతిక సంస్థకు ఏప్రిల్ ఒకటవ తేదీ ఆదివారం 8.30 గంటలకు ఇక్కడి వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో డాక్టరు సి. వి. రామకృష్ణారావు అధ్యక్షతన ప్రారంభోత్సవం జరుగుతుంది.

పామర్రు గ్రామ పంచాయతీ వేలం మరియు టెండరు నోటీసు

కృష్ణాజిల్లా పామర్రు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ దిగువ సుంకహరించినవి డి. 9-4-73వ తేదీ సోమవారము మధ్యాహ్నం 2-00 గం॥ ల నుండి పామర్రు గ్రామ పంచాయతీ ఆఫీసు భవనమునందు ఈ దిగువ వంతకం చేసినవారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగ వేలం వేయబడును. పాటలలో పాల్గొనదలచినవారు ముందుగా ఈ ఆఫీసునందు తగిన దరావతు చెల్లించి పాటలలో పాల్గొనవలయును. లోగడ మరియు ఇప్పటివరకు పంచాయతీకేవిధమైన బాకీయున్నవారు పాటలలో పాల్గొన కూడదు. పాట అయిన వెంటనే పాట మొత్తం సొమ్ము చెల్లించవలయును.

మరియు అదేరోజు సాయంత్రము 3.30 గంటల వరకు ఈ దిగువ సుంకహరించినవి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. టెండరుదారు ముందుగా ఆ యా దరావతులు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవలెను.

1. 1973-74 సం॥ మార్కెట్ ఆశీలు, మటన్ మార్కెట్ గదులు, కాడి, కొట్టాకి, చింత, మామిడి చెట్ల వలపాయం, జమ్ము, తాపరాకులు మరియు 1972-73 సం॥ లోని కంపోస్టు ఎరువు, పాత వార్తా పత్రికలు.
2. 1972-73 సం॥ పంచాయతీ మీనియల్ సిబ్బందికి త్రిమ్సు సప్లయి రు. చేయుట. 50/-
3. (ఎ) స్క్రూ బల్బులు 40 W. బెంగాల్ లేక క్రాంప్టన్‌కంపెనీవి 250 V. ట్రాన్ క్యాపు గలవి.
(బి) ట్యూబులైట్లు 40 W × 4' బెంగాల్ లేక క్రాంప్టన్‌కంపెనీవి.
(సి) m.v. లాంప్సు 80W. ఫిలిపు కంపెనీవి సప్లయి చేయుట. 125/-
4. 1973-74 సం॥ కిరసనాయిలు మరియు అగ్గిపెట్టెలు సప్లయిచేయుట 20/-
5. పామర్రు గ్రామ పంచాయతీ ఏరియాలోని విద్యారెడ్డి చెరువులోని చేపలను 1382వ పసలీకు పట్టుకొనే హక్కు 250/-
6. 1973-74 సం॥నకు నెట్టు సాయిలు బండిని లాగుటకు ఎద్దు లేక దున్న మరియు డ్రైవరును సప్లయిచేయుట— 25/-

(సం) కె. జి. జి. ప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వర్గీకృత ప్రకటన

బహిరంగ వేలము

గిద్దలూరు గ్రామ పంచాయతీ
Rc. No. / 73

ప్రకాశం జిల్లా, గిద్దలూరు గ్రామ పంచాయతీ శాలూకు ఈ దిగువ పాటలను ది. 9.4.73 తేదీ ఉదయం 11.00 గం॥ నుండి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే పంచాయతీ కార్యాలయములో బహిరంగ వేలము జరుపబడును.

1. గ్రామ పంచాయతీ కూరగాయల దిన మార్కెట్టు, మాంసపు అంగిళ్లు, స్లాటర్ హౌసు, జమ్మిస్టాండు, మరియు బండ్ల పెట్ల 73.74 సం॥నకు ఇనుములు వసూలు చేయుటకు
2. 72.73 సం॥ శాలూకు పాత వార్తా పత్రికల వేలం.
3. మూడు ఎద్దులు 73.74 సం॥ కసుపు కంపోస్టు యార్డుకు తోలుటకు పీట్లు చెండ్లు 9.4.73 తేదీ 3.00 గం॥నకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 3.30 గం॥నకు చెండ్లు తెరువబడును.

N.B— వివరములు పంచాయతీ కార్యాలయము పనివేళలందు తెలిసికొనవచ్చును.

(సం) డి. వెంకటేశ్వరరావు,
28-3-73 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రహదార్లు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు, కర్నూలు సర్కిలు - కర్నూలు

టిట్ టెండరు నోటీసు

నెం. 1/SE/NH/KUR/73

ఈ క్రింద తెలుపబడిన పనికి/పనులకు సీలువేసిన టెండర్లు III క్లాసు మరియు అంతకు మించిన క్లాసుల రిజిస్టరైన కంట్రాక్టర్ల వద్దనుంచి, పేరు పొందిన పరములు వద్దనుంచి మరియు చీఫ్ ఇంజనీరువారి అనుమతిపొందిన వారివద్ద నుంచియు కడప సర్కిలు, సూపరింటెండింగు ఇంజనీరువారిచే 5.5.73 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు టెండర్లు తెరువబడును.

వ. నెం.	పని పేరు	దరావతు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అర్. & బి.	షెడ్యూలు అరదు పేర్లుతూక్కులో సహా	పని పూర్తిచేయు కాలము
		రూ.		రూ.	
1.	జా. ర. నెం. 7 బి. సి. సి. రోడ్డు, కర్నూలు — బెంగుళూరు సెక్షను మై 8/1లో బ్రిడ్జి నిర్మాణముచేయుట (కి.మీ.221/9)	9500/-	ఇ. ఇ. అర్. & బి. గుత్తి	51-50	12 నెలలు
2.	జా. ర. నెం. 7 బి. సి. సి. రోడ్డు కర్నూలు — బెంగుళూరు సెక్షన్ మై 41/4 లో బ్రిడ్జి పునర్నిర్మాణముచేయుట (కి. మీ. 276/3)	2750/-	ఇ. ఇ. అర్. & బి. గుత్తి	51.50	6 నెలలు
3.	జా. ర. నెం. 7 బి. సి. సి. రోడ్డు మై 19/4-5లో బ్రిడ్జి అప్రోచెస్ నిర్మాణముచేయుట (కి. మీ. 289/8)	4000/-	ఇ. ఇ. అర్. & బి. గుత్తి	51-50	9 నెలలు
4.	జా. ర. నెం. 7 బి. సి. సి. రోడ్డు కర్నూలు — బెంగుళూరు సెక్షను కి. మీ. 362.40 నుండి 416.80 (మై 95/5 నుండి 129/2) బలహీనమైన ఇరుకైన కల్వర్టుల పునర్నిర్మాణము చేయుట మరియు కడెక్ చేయుట		ఇ. ఇ. అర్. & బి. గుత్తి	51-50	9 నెలలు

టెండరు ఫారములు కొరకు దరఖాస్తు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (అర్ & బి) యస్-హెచ్. సర్కిల్, కర్నూలువారికి టెండరు ఫారము ఖరీదు "III అదర్ రెమిటెన్సు" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇ. ఇ., అర్.&బి., గుత్తి, వారి శాఖకు చెల్లించిన చలానాతో మరియు కాంట్రాక్టరుగా రిజిష్టర్ అయినట్టు ధృవపరచు పత్రముమొక్క నకలుతో జరపరాదు 21.4.73 మధ్యాహ్నం 5.00 గంటల లోపున పంపవలయును.

టెండరు ఫారములు 26.4.73 నుండి 30.4.73 వరకు పై సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో ఇవ్వబడును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలో ను వాపసు ఇవ్వబడదు.

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరువారు అధికారము కలిగియున్నారు.

హెచ్. రాఘవేంద్రరావు,
సూపరింటెండింగు ఇంజనీరు.
అర్. & బి., యస్. హెచ్. సర్కిలు, కర్నూలు.

డిపార్టుమెంటు ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ (న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్)

ప్రకటన

నెం. NFC/5/73

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ అనే డి డిపార్టుమెంటు ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ, హైదరాబాద్‌లో ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ఎస్టాబ్లిష్‌మెంటు క్రింద దిగువ తెలియజెప్పబడిన కేటగిరీలలో వర్కుమెన్‌గా నియామకమునకు దరఖాస్తులు 20.4.1973 నాటికి కోరబడుచున్నవి.

(1) బ్రేడ్స్‌మన్ (బి): జీతము: రు. 130-5-175 కనీస విద్యార్హతలు మరియు అనుభవము: ఎస్. ఎస్. సి. ఫెయిల్ వరకు: కెమికల్/మెటలర్జికల్ ప్లాంటులలో ఎక్విప్‌మెంటు ఫాబ్రికేషన్ (గ్యాస్ కటింగ్, బ్రేజింగ్, మెటలర్జీ వెల్డింగ్ మరియు పైప్ ఫిటింగ్‌తో సహా) ఎరక్షన్ అలైన్‌మెంట్, ప్రాసెస్ ఎక్విప్‌మెంట్ మెయింటునెన్సు మరియు ఆపరేషన్‌లలో 6 నుంచి 8 సం॥ల వరకు అనుభవము.

(2) బ్రేడ్స్‌మన్ (బి): జీతము: రు. 130-5-175. కనీస విద్యార్హతలు మరియు అనుభవము: ఇంగ్లీషు మరియు సైన్సు లేక టెక్నికల్ సబ్జెక్టులతో ఎస్.ఎస్.సి. ఫెయిల్; కెమికల్/మెటలర్జికల్ ప్లాంటులలో ప్రాసెస్ ఎక్విప్‌మెంటు మెయింటునెన్స్ మరియు ఆపరేషన్ మరియు ప్రాసెస్ ఇనుస్ట్రుమెంటుల నుండి డాటా రికార్డింగ్‌లలో 3 నుంచి 5 సంవత్సరముల అనుభవము.

(3) బ్రేడ్స్‌మన్ (బి): జీతము: రు. 130-5-175, కనీస విద్యార్హతలు మరియు అనుభవము: సైన్సు/టెక్నికల్ సబ్జెక్టులలో 60% పైగా మార్కులతో ఎస్. ఎస్. సి. పాస్. కెమికల్/మెటలర్జికల్ ప్లాంటులలో ప్రాసెస్ ఎక్విప్‌మెంటు మెయింటునెన్సు మరియు ఆపరేషన్ మరియు ప్రాసెస్ ఇనుస్ట్రుమెంటుల నుండి డాటా రికార్డింగ్‌లలో 2 నుంచి 4 సంవత్సరముల అనుభవము.

(4) బ్రేడ్స్‌మన్ (బి): జీతము: రు. 130-5-175. కనీస విద్యార్హతలు మరియు అనుభవము: ఇంగ్లీషు మరియు సైన్సు/టెక్నికల్ సబ్జెక్టులతో మరియు ఒక సంవత్సరం లేక 1½ నుంచి 2 సంవత్సరములవరకు బి. టి. బి. ఫిట్టర్ ట్రేడ్ సర్టిఫికేటుతో ఎస్.ఎస్.సి. పాస్సు, కెమికల్/మెటలర్జికల్ ప్లాంటులలో-వంపులు, వాల్వులు వగైరాలతోసహా ఎరక్షన్, అలైన్‌మెంటు మెయింటునెన్స్‌లో 2 సంవత్సరములవరకు అనుభవము లేదా కెమికల్/మెటలర్జికల్ ప్లాంటులలో వర్షెప్, కంట్రోల్ పానెల్సు మరియు ఇతర ఎలక్ట్రికల్ మెషినరీ లాంటి ప్రాసెస్ ఎక్విప్‌మెంటు మెయింటునెన్స్ మరియు ఆపరేషన్‌లో 2 సంవత్సరముల వరకు అనుభవము.

(5) బ్రేడ్స్‌మన్ (బి) (గ్లాస్ బ్లోయరీ): రు. 130-5-175, కనీస విద్యార్హతలు మరియు అనుభవము: సైన్సు మరియు లెక్కలలో 50% పైగా మార్కులతో ఎస్. ఎస్. సి. పాస్ లేదా సైన్సు విషయాలలో పి. యు. సి. లేదా గ్లాస్ బ్లోయింగ్‌లో గుర్తింపబడిన స

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

వేమనపై వెలువడిన గ్రంథాల పరిశీలన

ఆంధ్ర కవులు విచిత్ర వ్యక్తులు. తమ కవిత్వపు గొప్పతనాన్ని గురించి వారు చెప్పుకున్నారు. కృతినందిన వ్యక్తి చరిత్రను సంపూర్ణంగా వివరించారు. కాని, తమ చరిత్రను మాత్రం బాహ్యాలకు చెప్పుకొన్నారు. అందువలనే ఈనాడు మన కవులను గురించి మనం తెలుసుకోగలిగింది చాలా తక్కువే! అవకాశాలలో వ్రాసిన దాన్నిబట్టి కొద్దిగానో, గొప్పగానో అయా కవుల జీవితాలను ఊహించడానికి వీలుంది. ఇదిమాత్రం మహా ప్రబంధాలు వ్రాసినవారికి మాత్రమే వర్తిస్తుంది. ఏ గ్రంథమూ వ్రాయని వేమనలాంటి వారిని గురించి తెలుసుకోవడం మాటలు కాదు.

వేమనపైవున్నంత రసవత్తరమైనకథలు మరే ఇతర తెలుగు కవులమీద లేవేమో! ఇన్ని కథలు వుండబట్టి చిక్కంతా వచ్చి పడింది. ఏవిధమైనదో, ఏదిఅద్దిమో తెలుసుకోవడం కష్టం. వేమన కాలం మేదో స్పష్టంగా పాశ్చాత్యులతో నిర్ధారించి చెప్పి, అందరినమ్మించే శక్తివరకే లేకపోవడానికి ఇదే కారణం.

మన పూర్వులు వేమనను సరిగా అర్థంచేసుకోలేదని ఆధునికవిమర్శకులకు వారిపైమితి మీరినకోపం వచ్చింది. అందువల్ల తామే వేమనపై తక్కని కృషిచేయడం మొదలు పెట్టారు.

మొత్తానికి వేమనపై అద్భుతమైన విమర్శలు వచ్చిపడ్డాయి. కొందరు ప్రాంతంవారని నా నమ్మకం. పద్దెనిమిదవ శతాబ్దపు ఆరంభంలో జీవించారు. 707 వ పద్యంలో వేమన తన జన్మదినాన్ని గూర్చి వ్రాశారని అంటారు. ఇది క్రీస్తుశకం 1652 కు సరిపోతుంది. 60 సంవత్సరాల చక్రగతిని అనుసరించి ఇలా చెప్పడం జరిగిందే గాని, నిజాని కది అసత్యం. దాని పద్యాలు, మహన్నుదీయాలు ఆ ప్రాంతాన్ని, పరిపాలించే ఏదిహేదవ శతాబ్ది ఉత్తరార్థంలో వ్రాయబడినవని స్పష్టంగా తెలుస్తుంది."

అనువాదం చేయడంలో బ్రౌన్ దొర పెక్కుచోట్ల పొరపాటువడ్డాడు. వైశ్యుడు అంటే వైష్ణవైట్స్ అని వ్రాశాడు. అలా వుంటాయి అయిన తప్పులన్నీ!

మద్రాసు క్రైస్తవ కళాశాల పత్రికలో క్యాంబెల్ వేమనను గురించి ఒక వ్యాసం వ్రాశాడట. అందులో 'వేమన కొయ్య బొమ్మ' మొదలైన విశేషాలెన్నో ముట్టడించాడట. అది ఇప్పుడు దొరకడం లేదు.

పద్యాల ప్రచురణ

ఈ శతాబ్దం ప్రారంభంనుంచి వేమన పద్యాలపై మనవారికి మక్కువ ఎక్కువైంది. పరితంగా వేమన పద్యాలు రకరకాల పుస్తకాలుగా ప్రత్యక్షమయ్యాయి. అచ్చయిన అన్ని పుస్తకాలు చేకరించడ మనేది దుర్ఘటం. అందువల్ల ఇప్పుడు ఆ పుస్తకాల తీరుతెన్నులను సాంతంగా పరిశీలించలేము. 1903 లో పమ్మి త్యాగరాయ శెట్టి కంపెనీవారు "వేదాంత సిద్ధాంతం" అనే పేరుతో వేమన పద్యాలు అచ్చువేశారు. 1913 లో రాయవరపు పూర్ణయ్యదారి ఇంకొక వేమన పద్యాల పుస్తకాన్ని వెలుగులోకి తెచ్చారు. 1920 ప్రాంతంలో ఒక వేమన పద్యాల పుస్తకాన్ని వావిళ్ళవారు వేశారు. దీనికి పీఠిక శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మది. ఆ తరువాత వందలకొద్దిగా గుర్తింపే "వేమన శతకాలు" అచ్చయ్యాయి. అనంత కృష్ణశర్మ తమ "వేమన"లో ఇలా వ్రాశారు

"వేమన పద్యములో కొన్నిటికి వ్యాఖ్య వ్రాసినవారువేనెరిగినంతవరకు అయిదుగురు గలరు. వీనిలో (1) బరంపురము నందిరి శ్రీ తారక బ్రహ్మానుభవినూడి పెద్ది సాంబ శివరావుగారు త్రుత్యుక్త్యనుభవముతోరచించిన వేమన పద్య రహస్యార్థ తాత్పర్య బోధిని. ఇదిగాక, వీరు వేమన జ్ఞాన ఎంత పద్యరత్నములు. హేమతారక పద్య, వేమనాన్యుని వాక్యార్థానుభవ కోమటి. గగన పద్య మొదలగు గ్రంథములు వేమన పద్యములకు పీఠికా రూపములై నవి వ్రాసినారు. (2) శ్రీ దత్తాత్రేయ పరంపరాగత శ్రీ జ్ఞాన సందయోగి పరిచితమైన తత్త్వార్థబోధిని (3) వాణ్ణ వారు కడపటి ముద్రణంగల వేమన లేఖ యాంధ్రభాష్యార్థరసము (4) కరూరు బంగారయ్యగారు రచించిన వేమనాన్యుని పద్యపద శబ్దార్థము (5) బ్రౌను దొర వ్రాసి పెట్టియు గ్రంథవరకు ప్రకటించియున్న ఆంగ్లేయ పరివర్తనము."

ఆ కాలంలో వేమన పద్యాలను అచ్చువేసిన పద్ధతి తెలుసుకోనడానికి ఒక పుస్తకాన్ని పరిశీలిద్దాం. రాధారాణి అండ్ కంపెనీ, మదరాసువారు 1925లో 'వేమన పద్యములు' అనే పుస్తకాన్ని అచ్చువేశారు. ఇందులో 3.121 పద్యాలున్నాయి. అవాడు ప్రసిద్ధమైన రెండు వేమన చిత్రాలందు ల్ వున్నాయి. పద్యాలలో చాలా వేమనవి కావేమో! తత్త్వాలు. నీవ పద్యాలుకూడా వున్నాయి. మొదటి పాటలో ఇలా వుంది.

వేమనయోగి రిజిష్టర్డు హెచ్చరిక

"ఇందువల్ల సకలంవెనవారికి తెలియ జేయునది ఏ మనగా:—1867 సంవత్సరము యొక్క 25 వ అక్టు. 20 వ భాగము. 6 వ విధి ప్రకారము ఈ పెద్దక్షరమూ వేమన పద్యములను గవర్నమెంటు రిజిస్టర్డు కాపీ రైటు చేయబడియున్నది. గనుక ఈగ్రంథ మునకు స్వాధీనక రర్తయగు కోళవ్పన్ జేరి లక్ష్మణ మెదిలియాడుగారి అనుమతి లేక అచ్చువేయకూడదు. అలా వేసినట్లయితే దానివల్ల గలుగు నష్టములను పెయ్యస్థ ప్రకారము వసూలుచేయబడును."

ఆ తరువాత ఇంకొక నోటీసు వుంది. ఇది చాలా ముఖ్యమైంది. దీనివల్ల అనాటి వారికి వేమన పద్యాలెలా లభ్యమవుతుంచో స్పష్టంగా తెలుస్తుంది. అందువల్ల అదికూడా గమనార్హం.

వేమన పద్యాలు

పనులారా! ఈ నోటీసును మిగుల జాగరూకతతో గమనించవలయునని కోరుచున్నాము.

నోటీసుయొక్క ప్రకటనము

ఇందువలన ఎల్లరకు తెలియజేయు విజ్ఞాపన ఏమనగా: అదివరలో వేమన పద్యములు అనేక విధములుగా చిన్న అక్షరములందు ముద్రించి మితిలేక వాండ్ల వాండ్లకు దోచినట్టు క్రమము తప్పి తమ కిష్ట వచ్చినట్టు ముద్రించియున్నారు. కాబట్టి యిప్పుడు గ్రంథము పెద్ద పూతనపు కాటియాకుల పుస్తకములలోనుంచి క్రమ క్రమముగా మొట్టమొదటి పద్యమునుంచి ఆరంభించి పెద్ద పెద్దక్షరములుగా అచ్చువేసియున్నాము; ప్రస్తుతము ముందు చిన్న అక్షరములో అనేక అచ్చాపీమలయందు విశేషముగా నున్నను మిక్కిలి అపందర్శము గాను, అనగా తప్పిదములుగాను, కొన్ని చోట్ల అక్షరములు తనుపడి కనుపడక యుండుటయును చక్కగ పరిశీలించకయుండుటవలన బొత్తిగనే వదలిపెట్టి యుండుటయును చిన్నక్షరములుగానుండుటవల్ల అనగా దూరదృష్టికి గోచరించని బాదురకును, పెద్దలకును తత్వారము కలిగిన వారలకును,

(మిగతా 7 వ పేజీ లో)



శనిగ్రహంచుట్టూవున్న మూడు వలయాలలోను రెండింటిని ఈ ఫొటోలో స్పష్టంగా చూడవచ్చు. ఈ ఫొటోను కాలిఫోర్నియాలోని మౌంట్ విల్సన్ ఖగోళ పరిశోధన శాలలోని నూరు అంగుళాల టెలిస్కోప్‌లో తీశారు. ఈ వలయాలు బ్రహ్మాండమైన ఘన పదార్థపు ఖండాలతో ఏర్పడి నట్టివని శనిగ్రహానికి సంబంధించి మొదటిసారిగా జయప్రదంగా జరిగిన రాడార్ పరిశోధనలు తెలియజేస్తున్నాయి

శ్రీ రాయప్రోలు సుబ్బారావు—దేశభక్తిని ప్రబోధించిన కవి

1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన మనకు స్వాతంత్ర్య భానూదయం జరిగింది. భారతదేశాన్ని ఆక్రమించుకుని వున్న దాస్య తిమిరాలు అప్పటితో పటాపంచలై పోయాయి. భారత స్వేచ్ఛా పతాకం విశ్వవీథిలో సమున్నతంగా స్వేచ్ఛా నాట్యవిన్యాసాలు ప్రారంభించింది. 25 సంవత్సరాల ప్రాయాన్ని అందుకున్న స్వతంత్ర భారతలక్ష్మి రజతోత్సవం చేసుకుంటున్నది.

సమాజం యావత్తూ ఉవ్వెత్తుగా లేచి స్వాతంత్ర్యం కోసం తపిస్తున్నరోజులలో సమాజంలో భాగస్వామియైన సాహిత్యకారుడు కూడా పాలుపంచుకోకుండా వుండలేదు. వాస్తవ దృష్టిగల రచయిత సాగుతున్న చరిత్రను, సమాజాన్ని సమంగా అవలోకనంచేసి తన రచనలలో పొందుపరుస్తాడు. అంతేకాదు. రాబోయే సంగతులు నెమ్మదిలోనో రసక్రాంత దర్శిత్వం ద్వారా దర్శిస్తాడు. రావలసిన పరిణామాన్ని ధ్వనింపజేస్తాడు. కవితకు ప్రధానమైంది ధ్వని. అందుచేత కవితకు సమాజాన్ని ముందుకు నడిపించి, కర్తవ్య బోధచేయగల శక్తి వుంది. కవి సౌందర్యోపాసకుడు మాత్రమే కాదు. జాతి జాగృతికి వైతాళికుడు కూడా అవుతున్నాడు.

దేశం నలుమూలల స్వాతంత్ర్యకాంక్ష పెరుగుతూ వచ్చిన ఇరవయ్యో శతాబ్దపు

శ్రీ

కొత్తపల్లి సుబ్రహ్మణ్యం

మొదటి రోజులలో సంప్రదాయకులు, రాజకీయ నాయకులు సాగిస్తున్న ప్రదారానికి తోడు కవులు, భావకవులు తమ బలమైన గొంతుకలతో స్వేచ్ఛాగానం చెయ్యడం ప్రారంభించారు. రసప్రధానమైన వారి గానం స్వేచ్ఛాకాముకులకు సమత్తేజాన్ని, సమావేశాలలో సముదాత్తమైన ఆవేశాన్ని కలిగించాయి. కవితలలో, రచనలలో, స్వాతంత్ర్యోద్యమానికి రూపుదిద్దినవి సమాజంలో వాడిని, వేడిని పుట్టించిన ఉద్దండులెందరో వున్నారు. వారిలో పేరెన్నికగన్న వారు శ్రీ రాయప్రోలు సుబ్బారావు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు

వీరిని నేటి యువతరం వారికి పరిచయం చేయాలన్న సంకల్పంతో వారి ఇంటికి వెళ్ళినప్పుడు వారు ఈ దిగువ పేర్కొన్న కవితతో గోష్ఠి ప్రారంభించారు:

ధ్యానింతును బ్రహ్మానంద యతిని,
భావింతును గురుదేవు రవీంద్రుని,
స్మరియింతును, కవిమతి మావిర్నిని
త్రికరణ శుద్ధికి, దీక్ష సిద్ధికి,

ఈ ఒక్క పద్యంలో శ్రీ సుబ్బారావుగారు నాకు ఎటువంటివారో, వారు ఏ విధంగా ప్రభావితులయ్యారో, వారి లక్ష్యం ఏమిటో తేటతెల్లంగా చెప్పారు.

ఆయన గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా గార్లపాడు అగ్రహారంలో 13.3 1892 లో జన్మించారు. మేనమామగారి యింట్లో వుంటూ చదువుకున్నారు. 1921 లో ఉపనయనం జరిగింది. ఆ సంధ్యలో వచ్చిన వడకవిత పుచ్చుకొని, అప్పటికే శ్రీ రమణమతి వెంకటరత్నం వాయిదుగారి ప్రతిభ చివిపుండడం చేత, ఆయన దగ్గర చదువుకోవాలన్న గట్టి కోరికతో శ్రీ సుబ్బారావు కాకినాడకు ప్రయాణం కట్టారు. పుట్టినప్పటినుంచి సరస్వతీ కటాక్షమేకాని, లక్ష్మీకటాక్షం లేకపోవడంచేత ఆయన వారాలు చెప్పుకుని చదువుతున్నారు. అక్కడ వుంటూ వుండగానే కవితమీద ఆయనకు మనసుపోయింది. రాజరాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రవరం, అది కవి నన్నయ్యభట్టు, గోదావరి నదీమతల్లి—ఇవన్నీ ఆయన స్మృతిలో మెదిలాయి. ఆ గోదావరిలో స్నానం చేస్తే కవిత్వం వస్తుందని నమ్మారు. నెలవలు యివ్వగానే కాకినాడనుంచి తిన్నగా రాజమహేంద్రవరం చేరారు. అక్కడ చిలకూరి వీరభద్రరావుగారి నిర్వహణలో వున్న "ఆంధ్రకేసరి" పత్రికలో చేరారు. విద్వాన్ సుబ్బారాయుడు, చిలకమర్తి లక్ష్మీనరసింహం మొదలైన వ్రముఖులతో పరిచయం ఏర్పడింది. గంటి లక్ష్మన్నగారి ప్రోత్సాహం కూడా లభించింది. అక్కడవున్న రోజులలోనే మొదటి కావ్యం "లలిత" వ్రాశారు. 1910లో "లోరా" అనే ఇంగ్లీషు కవితను "అనుమతి" అనే పేరుతో తర్జుమా చేశారు. 1911 వ సంవత్సరంలో నైజాము కళాశాలలో ఉచిత ఉపకార వేతనంపై చరిత్ర పాఠ్యభాగంగా ఇంటర్మీడియెట్‌లో చేరారు. అయితే, కొద్ది రోజులకే మళ్ళీ తెలుగు భాషాధ్యయన విభాగానికి మార్చుకున్నారు. 1913 వ సంవత్సరంలో పెన్నానది ఒడ్డున నెల్లూరులో పెద్దపట్టున ఆంధ్ర మహాసభలకు ఏర్పాట్లు జరిగాయి. శ్రీ సుబ్బారావు కూడా ఆ సభలకు వెళ్ళారు. ఉద్రేజితులయ్యారు. కవిత ఉట్టిపడింది. అక్కడికక్కడ శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దానిని తమ గంభీర కంఠంతో గానం చేశారు. సభికుల కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

శ్రీ సుబ్బారావుకు మన సంప్రదాయమన్నా, మన ఆదాలాలన్నా ఎనలేని గౌరవం. సనాతనప్రదాయం ఒక అంకుశంగాను, విద్వేషనగాను కూడా ఉపయోగపడుతుందంటారు. దానిని అన్వయించుకోవడంలో నే వుంది ప్రతిభ అంటారు.

ఆ రోజులలో బ్రహ్మసమాజం పట్ల మోజుపెరుగుతూ, మన సంప్రదాయాలకు స్వస్తిచెప్పి, ఆచారాలను బుట్టాపెట్టుకోకుండా తిరగడం చూసి శ్రీ సుబ్బారావు సమాజ లక్ష్యానికి ఒక ప్రయోజనం కల్పించి, దృష్టిని మళ్ళీ మన సంప్రదాయాలవైపు, మాతృదేశంవైపు మరల్చడం కోసం ఎంతగానో ఆలోచించి కవిత రూపొందించారు. అదే ఇది:

ఏ దేశమేగినా, ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరెదురైన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవంబు.

ఈ విధంగా ఆయన ఆనాటి సమాజానికి కర్తవ్యబోధ చేశారు. మరొక ఎత్తేమనంటంటే! ఈయన రచనలవల్ల ప్రభావితులైనవారు చాలామంది వున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగాను, ఆంధ్ర వాఙ్మయ పరిషత్ రాష్ట్రపరిధిగాను వుండిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తరచు ఈ పద్యాన్ని గానంచేస్తూ వుండేవారు. నేటి కవులలో క్రమశిక్షణా రాహిత్యానికి కారణం వారు ఏ గురువుల దగ్గరా చదవకపోవడమే నని చెబుతారు శ్రీ సుబ్బారావు ఈయన సంప్రదాయాన్ని తిరస్కరించలేదు, దాన్ని పునాదిగా చేసుకున్నారు.

శ్రీ సుబ్బారావు భావన రీతులలోని విప్లవానికి వారి పిల్లిగారే కారణమంటారు. అవిడ గొప్ప కవయిత్రి. భక్తురాలు. ఆమె కోరికమీద ఆయన శంకరాచార్యులవారి "భజ గోవిందాన్ని" తెలుగు చేశారు. "అనసూయ చరిత్రం" రచించి ఆమె ఇలా చెప్పిందట. "బాబూ! త్రిమూర్తులను కూడా మాతృభావంతో చిన్నపిల్లలను చేసుకొన్న అనసూయలను వర్ణించే, ఈకవులు అదివాళ్ళను గురించి పాడు భావాలను వ్యక్తంచేస్తూ అదే కవిత్వం అంటారు" అని.

విజయనగర రాజుల తరవాత తెలుగు కవిత పోను పోను నానా అధాను పాలయింది. పిల్లమీందారులదివాణాలలో యిరుక్కుపోయింది. అడామాగా అనే తేడా లేకుండా ఆరోజులలో శృంగారం పట్ల కవిత్వాన్ని పచ్చి శృంగారం పాలుచేశారు దీనినే పెద్దమాటలలో క్షీణ ప్రబంధ యుగము, ఆంధ్రయుగము అన్నారు. మన పెద్దలు అటువంటి కవిత్వం మీద విప్లవం తీసుకువచ్చారు. శ్రీ సుబ్బారావు "అభినవ శృంగారం" అనే కొత్త సిద్ధాంతాన్ని లేవతీశారు.

శ్రీ సుబ్బారావు పద్రాదులో తెలుగు పత్రికా సర్వస్వం సంపాదకవర్గంలో మూడేళ్ళపాటు పని చేశారు. ఇదేకాలంలో 1. తృణకంకణం, 2. కష్టకమలు, 3. స్నేహలంబం, 4. తెలుగుకోట, 5. స్వప్నకుమారుడు అనే కావ్యాలను ప్రచురించారు. వరకట్న దురాచారానికి బలిఅయిపోయిన ఒక కన్యయథార్థగాథ "స్నేహలంత". వీరి రచనలలో ఎలో ఒక పాంథిక ప్రయోజనం మనకు కనిపిస్తుంది.

శ్రీ సుబ్బారావు 1914 నుంచి 1916 వరకు శాంతినికేతన్‌లో గడిపారు. రవీంద్రుని సాన్నిధ్యంలో ఈయన దేశభక్తి పెల్లుబికింది. అనాటి ఆంధ్రోద్యమం ఆయన దృష్టికి తేజస్సును సాక్షాత్కరించింది. అక్కడ వున్న సమయంలోనే ఈయనకు, సుదూర్ బోసుకు పరిచయం ఏర్పడింది. ఆయన మూర్తి "ఒక ప్రభావం నీవమైనవానికి వర్తింపచేయకూడదు" అన్నది శ్రీ సుబ్బారావుకు. ఒక సుభాషితమైంది. అదే కాలంలో మహాత్మా గాంధి అక్కడకు రావడం, వారికి "అవు దూడ"తో, మంగళ వాద్యాలతో ఘనమైన స్వాగతం. గవర్నరు లార్డ్ రూనాల్డుకూడా పాదరక్షలువిడిచి పెట్టి రావడం వారిని ఎంతో ప్రభావితులను చేశాయి. అనాటి మహాత్కార్యాలకు తన వారిని పురికొల్పి తన కళా హృదయాన్ని, ఆవేశాన్ని, ఆవేశమను కవిని రంగరించి కవిత్వం చేసి దేశీయులకు పంచిపెట్టి, వారి గుండెలకు దారతో, ఆందోళనతో ఉప్పొంగిపోయేలాచేశారు. పూర్వపు దన్నుత్యాన్ని,

(మిగతా 6 వ పేజీలో)

"తథ్యము సుమతీ!"

సంగీత క్షవరం

ఆ సూర్య సుబ్బారామయ్యగారు గిట్టాలు. మీసాలు పెంచేసి దర్శనమిచ్చారు. "ఏవిటి స్వామీ! ఏం కథ' తిరుపతి వెంకటేశా లేక మీ ఆవిడ మళ్ళీ...? అన్నాను.

"రెండూ కాదు. ఈ లోకంలో మనకే వన్నీ ప్రతిక్షణ పెరుగుతుందా లేక దాంక్ దాలస్ పెరుగుతుందా... యధేచ్ఛగా పెరిగేవి ఇవే గదా! పెరగనీ అని వూరుకొన్నాను" అని సమాధానం చెప్పారాయన.

ఓ వారం తర్వాత నన్ను నేను అద్దంలో చూసుకుంటే సుబ్బారామయ్యగారి ఆకారం వాకూ వచ్చింది. నేను వారిలాగా 'పెరగనీ' అని వూరుకోలేక పేపుడ్డ క్షవరశాలకు వెళ్ళాను. ఆ క్షవరశాలకే వెళ్ళడానికి ఓ ప్రత్యేక కారణం ఉంది. ఆ క్షవరశాల యజమాని ఓ సంగీత విద్వాంసుడని, అందు తంజావూరు వెళ్ళి నాదస్వరం నేర్చుకొన్నాడని, అతడు గాత్రంలోకూడా కృషిచేశాడని, దానికితోడు స్వయంగా కొన్ని కృతులు రచించాడని తెలిసింది.

చదువుకొన్నవారు చెప్పుల దుకాణాలు పెట్టుకొని ఆదర్శప్రాయంగా జీవించడం నేటి. మరొకడుపావిడుంతోటి. వేరొకడు దుబ్బుఆట్టలోటి అవమానంగా కన్పించారు. అయ్యో! ఇంతటి కళాలయానికి ఈ రకంగానా రావడం అని దుఃఖపడ్డాను.

ఇంతలో నాపూర్తిగారు నన్ను రమ్మన్నారు. ఆహా! ఏమి నా పూర్వజన్మ సుకృతం! వారి చేతులతో క్షవరం చేయించుకునే భాగ్యమన్నివినగదా! నా మెడచుట్టూ గుడ్డ బిగించి వా రెక్కడికో వెళ్ళిపోయారు. గోడకు బిగుసుకు పోతున్నాని. అలు చూడసు గదా నాపూర్తిగారు తాళాగా పెనరిల్చు ఉమ్మి తిండున్నారు. ఆహా ఎంతటి కవి డవి! టిటిన్ తనకుంతా ఏవిచేస్తున్నాలే ఇంతటి కళాపూర్తులు' అని నా కష్టాన్ని నేను బిగిబింగుకున్నాను. రెండు ప్రక్కల రెండు రేడియోలలో ఒక ప్రక్క కర్నాటక సంగీతం. మరొక ప్రక్క హిందీపాటలు మోగుతున్నాయి. మూడవ ప్రక్క మరొక సంగీతం 'బొంగ పెదవా! ఇంద్రంచేయరా' పినవస్తున్నది.

నాపూర్తిగారు క్షవరం ఆరంభించారు. ఆహా! ఆ కొక గొప్ప అనుభవం! వారు కత్తెర టకటకలాడిస్తే వీణ మెట్లమీద వేళ్ళు టక్‌టక్ మీటినట్టుంది. మధ్యేన అటా ఇటా కదిలిస్తే కుడిచేత్తో వయలిన్ కమాను ఆడించినట్టువుంది. వారు ఏదో రాగం మధురి అనుకుంటూ మెల్లిగా ఆలపిస్తూ జుట్టు కత్తిరిస్తుంటే సంగీత సాగరం ఈదులాడుతున్నట్టుంది. ఆ కత్తిరింపులో ఎంత సొగసు! ఎమి లయ! టకటక కత్తెర అనుతుంటే చిట్టి స్వరాలు వేస్తున్నట్టు "పప పపరిరి రిరి పప పప" అన్నట్టుంది. నాకు బ్రహ్మానందమయింది. ఆ తన్మయులో దావుంది 'ఇంకా వెయ్యండి. ఇంకా వెయ్యండి' అన్నాను. వారుకూడా జోరుగా స్వరాలు వేస్తున్నట్టు కత్తిరించి ఆఖర్న మంగళం పాడినట్టు ఓ పాతగుడ్డతో నా ముఖంమీద కొట్టి జుట్టు దులిపారు. ఆ ఆనందం ఇంకా నన్ను చెంటాడుతుండగా నా స్వరమందిరంనుంచి తిరిగివస్తూ సంగీతక్షవరం...గీత క్షవరం...తక్షవరం క్షవరం...వరం...రం...ం అనుకుంటూ నేను స్వరాలువేస్తూ ఇంటికొచ్చాను.

వాకిట్లో నన్నుచూసి మా ఆవిడ కెవ్వున అరవబోయింది. ముక్కున వేలేసుకుని ఇంట్లోకి పారిపోయింది. అద్దంలో నన్ను నేను చూసుకొని నేను అదిరిపోయాను. కళ్ళు తుడుచుకొని మళ్ళీ చూశాను. నాల్గు రోజుల క్రితం తిరుపతి నుంచి వచ్చిన వాడిలా నా తలమీది పాపు అంగుళం జుట్టు కూడా లేదు.

అయ్యో! సుబ్బారామయ్య గారిలా 'పెరగిని' అనుకొన్నాసరిపోయేది అనుకున్నాను.

శారదానాథ్

విన్నానుకాని ఒక సంగీత కళావిది. ఓ కవి, క్షవరశాల నడుపుతున్నాడంటే ఆశ్చర్యం వేసింది. చేతులెత్తి నమస్కారింద ఉట్టిపుట్టింది. అతగాడి పేరు నాపూర్తి అవధరం. ఆ క్షవరశాల పేరు సప్తస్వర డిలక్స్ హెయిర్ కటింగ్ సెలూన్ అవధరం. బంగారానికి తావి అబ్బినట్టు అనిపించింది.

సంగీత సాహిత్యమందిరమైన ఆ క్షవరశాలలోకి అతిభక్తితో ప్రవేశించాను. నా తలకి సంబంధించి అన్నట్టు గేటు తెరవగానే ఓ కుర్రవాడు మిలిటరీ పద్ధతిని 'టాక్' మని నాకు వందనం చేశాడు. ఆ స్వాగతానికే ముగ్ధుణ్ణయిపోయిన నాకు ఆనందమూర్తి గారే సాక్షాత్తు ఎదురొచ్చారు. ఆహా! ఏమి తేజస్సు విగిలిగాలే గిరిజాల జుట్టుతో తన బంగారపు వన్ను కప్పించేట్టు ఉనవున్నట్టు చిమ్మతూ 'దయచేయండి' అని నాకో భారీ కుర్చీ చూపించారు. నాకు బ్రహ్మానందమయింది, నాదమూర్తి గారిని చూస్తుంటే వారు కవా! లేక సంగీత కోవిదులా! అని పిస్తే ఇద్దరూ కలసిన ఓ మహానుభావుడిలా అనిపించారు. ఎంత గొప్ప సమ్మేళనం! అని మనసులోనే పొంగిపోతున్నాను.

ఎదుటగా వున్న కుర్చీలలో నలుగురు గొంతుదాకా గుడ్డలు చుట్టుకుని క్షవరం చేయించుకుంటున్నారు. దుర్భిళి లేదు. నాదమూర్తిగారు తన సంగీత సాహిత్యాలలో కళాసంపదను ప్రజల కందించడమేకాక, తన హస్త నైపుణ్యంతో ఒకరికి రూపురేఖలు దిద్దుతున్నారు. నాతోపాటు సమయం కోసం కాచుకున్నాయన్ను నలుగురు దుగుడు వైపు చూశాను. అందులో ఒకడు లుంగీ

"జాతకప్రభావం"

పుస్తకాలు

సోవియెట్ రష్యా అభివృద్ధి

"అండర్ దెన్ కేప్ ది సన్ షైన్" అన్న గ్రంథ రచయిత శ్రీ జి. వి. కె. మూర్తి హైదరాబాద్‌లోని ఒక దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు. రష్యా రాయబార కార్యాలయం ఆహ్వానంపై ఆ దేశం పర్యటించి, అక్కడి విశేషాలను ఈ చిన్న పుస్తకంలో సుబోధకమైన శైలిలో వ్రాశాడు. విప్లవానంతరం రష్యా సాధించిన అభివృద్ధిని – మధ్య మధ్య సంపూర్ణమైన అవగాహనతోను, ప్రశంసతోను – రచయిత వివరించాడు. ప్రభుత్వ అతిథిగా ఆయన ఆయా స్థలాలను సందర్శించాడు; ఆయా వ్యక్తులను కలుసుకున్నాడు. ఆయన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం కలగ లేదు.

"నాను ఒక అపరిచిత ప్రదేశానికి వెళుతున్నట్టు భావించలేదని, ఒక మిత్రుని ఇంటికి వెళ్ళినట్టు భావించా"నని రచయిత తన ఉపోద్ఘాతంలో పేర్కొన్నాడు.

ఈ దృష్టితో రష్యా వెళ్ళిన రచయిత అక్కడి పారిశ్రామిక, సాంస్కృతిక, తదితర రంగాలలో సాధించిన అభివృద్ధిని సవివరంగా ఈ గ్రంథంలో పేర్కొన్నాడు.

రష్యాలో 1 35,000 కిలోమీటర్ల పొడవు గల రైలుమార్గాలు కలవని, వీటిపై ప్రపంచంలోని సగం రవాణా జరుగుతుందని, అయిదవ వంతు ప్రయాణీకులు ప్రయాణిస్తారని, క్రెమిన్‌లో ఎనిమిదివందల గదులు కలవని, ఎనిమిదివేల వ్యక్తులు కూర్చొనడానికి వీలుగా ఒక ఆడిటోరియం వున్నదని, అక్కడ అయిదుకోట్ల 9 లక్షల రేడియోలు కలవని, 127 టెలివిజన్ కేంద్రాలు వున్నవని, ఏడు లక్షలమంది డాక్టర్లు (350 మందికి ఒక డాక్టరు) ఉచితంగా వైద్యసేవ చేస్తారని, వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో స్త్రీలు హెచ్చుగా (కొన్నిచోట్ల 50శాతం కంటె అధికంగా) వున్నారని, 65 భాషలలో 11 వేల పత్రికలు ప్రచురింపబడుతాయని, వీటి ప్రచార ప్రతుల సంఖ్య 18 కోట్లు అని, 27లక్షల మంది అధ్యాపకులతో 790 యూనివర్సిటీ విద్యాసంస్థలు వున్నవని ఇందువల్ల నూటికి నూరుగురు అక్షరాస్యులని మొత్తం 330 కోట్ల పుస్తకాలు గల 3 00 000 లైబ్రరీలు వున్నవని, అక్కడ రచయితలు పనుపడుకోవలసిన అవసరం లేదని ముదలైన ఎన్నో కుతూహలకరమైన వివరాలను పేర్కొన్నాడు.

సోవియెట్ రష్యా సంస్కృతి, గృహనిర్మాణం, కార్మికుల జీవితం, మతసంస్కరణలు మొదలైనవాటి నన్నింటిని రచయిత ప్రస్తావించి, వాటిపై చక్కని వ్యాఖ్యలు చేశాడు.

తరువాత ఆయన ఇండియాలోని విద్యాహకరమైన, అసంతృప్తికరమైన పరిస్థితులను గురించి (అనవసరంగా) పేర్కొన్నాడు.

ఇండో సోవియెట్ మిత్రత్వాన్ని అభివృద్ధిచేయడం, రష్యాను గురించి తెలుసుకొనగోరేవారికి దాన్ని గురించి తెలియజెప్పడం ఈ పుస్తకం వ్రాయడంలో రచయిత లక్ష్యం.

రచయిత పుష్కలమైన శైలిని ప్రశంసిస్తూ శ్రీ నార్ల ఉత్తేజకరమైన తొలి పలుకు వ్రాశాడు.

And Then Came The Sunshine by G. V. K. Murthy (Booklinks Corporation, Hyderabad-29. Rs. 20

— సి. వి. శర్మ

రాశిచక్రం

శుక్ర సూర్య.		శని	కేతు
బుధ	రాశిచక్రం		
కుజ, గురు			
రాహు			

1-4-73 మొదలు 7-4-73 వరకు

గ్రహస్థితి వృషభంలో శని; మిథునంలో కేతువు; ధనుస్సులో రాహువు; మకరంలో కుజ గురువులు; కుంభంలో బుధుడు; మీనంలో సూర్య, శుక్రులు; చంద్రుడు కుంభ, మీన, మేష, వృషభాలలో.

వేదుకనగప్పు నూనె ధరలు 4, 5 తేదీలలో తప్ప మిగతా తేదీలలో తేజీగా వుంటవి.

* * *

మేషం : అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం.

లౌకిక వ్యవహారాలలో తొందరపాటు అలక్ష్యం పనికిరావు; తగాదాలకు ప్రోత్సాహపరిచేవారు కనబడతారు కాని, వాటిని పద్దుబాటు చేసేవారు గాని, ఆ సందర్భాలలో మీకు సహాయంచేసేవారు గాని కనబడరు. ఈ వారం ధనాదాయం మెరుగుగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో మీదు మంచి లాభం సంపాదిస్తారు. ఇది యోగకాలంగా కనబడుతుంది. తక్కువ శ్రమతో తృప్తికరమయిన లాభం సంపాదిస్తారు. అస్తి సంపాదిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతవి. 6, 7 తేదీలలో విద్యా వ్యాపంగాలలో ప్రోత్సాహం; రాజకీయాలలో అనుకూలత.

వృషభం : కృత్తిక, 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1,2పా

విజయవంత మయినకాలం. చక్కని మాటలతో, ఎదుటివారిని ఒప్పించి, మెప్పించి పనులు వారిస్తారు సాటివారిలో మంచిపేరు సంపాదిస్తారు. లౌకిక కార్యాలలో విఘ్నాలు వస్తున్న కీడుతో అవిఘ్నాలను తొలగించుకొనగలుగుతారు. స్వకీయికి, స్వప్రయత్నానికి ప్రాధాన్యంగల వారమిది. మీదు. విద్యా వ్యాపంగాలలో గొప్పగా విజయం పొందుతారు. కుటుంబకార్యాలు సమకూరుతవి. ఈ వారం కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. హృదయంలో బాధలు కనబడుతవి. 3,4 తేదీలలో సంఘంలో ప్రశంసలు. విందులు.

మిథునం : (మృగశిర పా. 4, 5 పునర్వసు ఆర్ద్ర) 1, 2, 3పా

ఓడ్పు మంచివిధిత మిస్తుంది. శత్రువులు మీ పతనాన్ని ఆశించి మెన్ని యుక్తులు పన్నినా, సహనంతో, సమస్థితితో ఆ చిక్కులను తొలగించుకొంటారు. సంఘంలో పొగడ్తలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో, యీ వారం బాగా తృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో యీ వారం కొంతఆశాంతిగా ఉంటుంది. అయినా, ముఖ్యమయిన పనులు, పనికిమాలినవి. సంతృప్తితో సాధించుకొంటారు. ఉద్యోగంలో లోగడ వచ్చిన చిక్కులు తొలగుతవి. ఈవారం ఓడ్పుబాగా పంతృప్తిగా చేతికివస్తుంది. నగలు. అస్తి కొంటారు. 1, 2 తేదీలలో ధనాదాయం, సంఘగౌరవం.

కర్కాటకం : (పునర్వసు పా. మిథ్యమి, ఆశ్లేష)

ప్రయత్నాలు ఫలించడానికి కొంతకాలం తీసుకొంటుంది అన్న సాధారణ సత్యాన్ని మీదు మరవకూడదు. ఈ వారం వ్యవహారాలలో అనుకూల లక్షణాలు కనబడుతవి. మధ్యలో విఘ్నాలు. మొక్కువగానే ఉన్నా, పర్యవసానంలో, ఫలితం అనుకూలంగా ఉంటుంది ఈ వారం మీద అవసరమయిన అన్ని హంగులు అమర్చుకొంటారు. వాహనాలు, ఇన్సు యితర వస్తువులు సంపాదించుకొంటారు. కుటుంబకార్యాల ప్రయత్నాలలో ప్రతికూలమయిన అడ్డంకులు వచ్చినా, పనులు గిట్టెక్కించుకొంటారు విద్యార్థులకు అనుకూలమయిన కాలం. 6 7 తేదీలలో స్వంత మనుష్యులతో వివాదాలు: దండుగగా డబ్బుపోవడం

సింహం : మఘ, పుబ్బ, ఉత్తర 1 పా

రాజ్యాధిపతి నవమంలో వుండిగా, వారం మొదటి సగంలో దండ్రుడుఅక్కడి చేరడం విజయోత్సాహకారణంగా కనబడుతుంది ముఖ్యమయిన కార్యకలాపాలలో ఆలోచనలలో ఉత్సాహ విజయోత్సాహాలు సమకూరుతవలె రేగుతవి. ప్రయత్నంతో విజయోత్సాహాన్ని అణగద్రొక్కండి. లేకపోతే మీద ఆశించే మంచి ఫలితం సాధింపలేరు. ఈ వారం డబ్బు ఇబ్బందులు మెరుగుగా వుంటవి. కుటుంబంలో ముఖ్యుల ఆనారోగ్యం కొద్ది చికాకు కలిగిస్తుంది. విద్యా పరిశ్రమమీద మెక్కువ శ్రద్ధచూపాలి ప్రయత్నం అవసరం. ఆస్తి సంపాదించడంలో శ్రమ మెక్కువగా వుంటుంది. 2 వ తేదీ తరువాత అన్ని రోజులు ఉత్సాహప్రదాలు.

కన్య : ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.

ఈ వారం ప్రతి విషయంలోను ప్రతిపక్షంలోను ప్రతికూలతను యెదుర్కోవలసి వస్తుంది. ఈవారం ఓడ్పు మెక్కువ. వ్యవహార విషయాలలో మీదు అనుకొన్న అభీష్టాలు కార్యరూపం పొందవు. అయినా, ప్రయత్నాలు విడువవద్దు. కుటుంబంలో కుమారులు మొదలయిన ముఖ్య అప్తుల విషయంలో అనేక మయిన అసంతృప్తి లక్షణాలు కనబడుతవి. వాటిని విధానంతో యుక్తితో పరిష్కరించుకొనాలి. వస్తువులు కొనడం జరగదు. బంధువులు చికాకుకలిగిస్తారు. రాజకీయాలలో బ్రహ్మాండమయిన ప్రతికూలత ఉంటుంది. 4, 5, 6 తేదీలలో సరియయిన ఉత్సాహం లభిస్తుంది. కీర్తి, గౌరవాలు పొందుతారు, ధనవ్యయ మధికం.

తుల : చిత్త 3, 4, పా. విశాఖ. 1, 2, 3 పా.

మీదు ఉత్సాహంతో ప్రారంభించిన పనులను, వాటి ప్రాముఖ్యం తెలియని అవులు, విరుత్సాహపడుతారు. మీదు పట్టుదలతో మీ ప్రయత్నాలు సాగించండి. ఈ వారం విజయదాయకమయినదే, అయితే అయిటి అనుభవం తెలియదు. వ్యవహారాలలో మీకు వ్యతిరేకత ఉండకపోదు. దానిని, యుక్తిబలంతో తొలగించుకోవాలి. కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశాలు వస వి. ఈ అవకాశాలను సమర్థతతో ఉపయోగించుకొనండి. ఉద్యోగంలో స్థానం మార్పులు రాగలవు. పట్టుదల వదలవద్దు. 6, 7 తేదీలలో ధనదాయం; శుభవార్తలు.

వృశ్చికం : విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ

కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ఈ వారం ధనాదాయం బాగా వుంటుంది. ఇబ్బందులను అలాగే వుంటవి, కొత్త పనులతో చేరి, వ్యాపారం వంటి ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వ్యవహారాలలో మీ మాటలను మొనట యెదిరించినవారు, తరువాత అనుసరిస్తారు. మనస్సులో మెత్తదనం ఉన్నా, మాటలో కరకుదనం లేకపోతే పనులు సాధించుకొనలేరు. ఆరోగ్యంలో చిక్కులు తలయెత్తగల అవకాశం వుంది కావి. ప్రయత్నంతో ఈ చిక్కును తప్పించుకోవచ్చు. 1, 2, 3 తేదీలలో పుణ్య, శుభకార్యాలు. సంఘంలో గౌరవ మర్యాదలు.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.

ఈ వారం చాలా విజయప్రదంగా వుంటుంది. ఏ ప్రయత్నంలో ప్రవేశించినా, తడుగులేకుండా కార్యసాధన చేసుకొంటారు. మీదు ఉత్సాహంతో ప్రారంభించిన పనులను, వాటి ప్రాముఖ్యం తెలియని అవులు, విరుత్సాహపడుతారు. మీదు పట్టుదలతో మీ ప్రయత్నాలు సాగించండి. ఈ వారం విజయదాయకమయినదే, అయితే అయిటి అనుభవం తెలియదు. వ్యవహారాలలో మీకు వ్యతిరేకత ఉండకపోదు. దానిని, యుక్తిబలంతో తొలగించుకోవాలి. కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశాలు వస వి. ఈ అవకాశాలను సమర్థతతో ఉపయోగించుకొనండి. ఉద్యోగంలో స్థానం మార్పులు రాగలవు. పట్టుదల వదలవద్దు. 6, 7 తేదీలలో ధనదాయం; శుభవార్తలు.

కుంభం : ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.

వృత్తితో మార్పులు వస్తవి. దాలివారివి రాబడితో బాధపడుతూ ఉన్నవారు, యితరుల సహాయంతో కొత్తగా వ్యాపారాలు ప్రారంభిస్తారు. సాటివారిలో గౌరవం సంపాదించుకొంటారు. వ్యవహారాలలో అనుకూలంగా ఉంటుంది. ఎదిరించిన విరోధులు. మీదగ్గరకు రాజీకి వస్తారు. కుటుంబంలో సంతోష వాతావరణమేర్పడుతుంది. శుభకార్యపు ఆలోచనలలో అనుకూలత కనబడుతుంది. నగలు. పట్టుబట్టలు సమకూర్చుకొంటారు. ఉద్యోగంలో పెంపులు వస్తుంది. చదువు సంధిలో విజయపథంగా ఉంటుంది. 6, 7 తేదీలలో ఆస్తి లేదా దేనలలో అనుకూలత; బంధు సమాగమం; వ్యవహార విజయం.

మీనం : (పూర్వాభాద్ర, 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

గత రెండు మూడు వారాలలో రేగిన అశాంతి, ఈ వారం ప్రారంభం నుంచి క్రమంగా తగ్గుతుంది. బాధలు ఉపశమించడానికి అవసరమయిన వాతావరణంఏర్పడుతుంది. ఏ సహాయానికి అవకాశం లేకుండా నిరాశగా ఉన్న సమయంలో కావలసిన సహాయం కొంతవరకు దొరకుతుంది. కొందరు, మీ కష్టసుఖాలను సావకాశంగా వింటారు. మంచి సలహాలిస్తారు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటవి నిరాశనిస్పృహలు పనవి. సంఘంలో గౌరవం ఉన్నా ప్రశాంతత ఉండదు. భోజనం మొద లైన సౌకర్యాలు సరిగా అమరవు. 1, 2, 3 తేదీలలో ఆరోగ్యపు చికాకులు; అధికాదాయపు అశాంతిలేగి తగ్గుతుంది.

సాతూరి సుబ్బరాయశాస్త్రి,
147-11 డి, బాలాజీనగర్, మద్రాసు-14.

ఫిరిం జర్నలిస్టు శ్రీ వాశిరాజు ప్రకాశం నిర్మించిన "కాలం మారింది" చిత్రం మద్రాసులో చేసుకున్న శతదినోత్సవం సందర్భంలో ఎడమ నుంచి : లక్ష్మీ కంబైన్స్ అధినేత శ్రీ కె. జయదేవ్, హైదరాబాద్ వెంకటేశ్ అధినేత శ్రీ పాపిరాజు, హీరో మోహన్‌బాబు, శ్రీ ప్రకాశం, సభాధ్యక్షులు శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ శివాజీ గణేశన్, దర్శకుడు శ్రీ విశ్వనాథ్

"స్త్రీ" చిత్రంలో ఒక సన్నివేశం

గారాబంగా పెంచిన కూతురినికూడాకాదని మిధ్యా గౌరవానికి, అంతస్థులకు ప్రాముఖ్యతయిచ్చే కోటీశ్వరుడు లక్ష్మీపతి అల్లుడు, కార్మిక నాయకుడు. అయిన చంద్రం ఇంటికి లాయరుతోసహా వచ్చాడు. లక్ష్మీపతి కూతురు. చంద్రం భార్య అయిన నిర్మల సమ్మెలో వున్న కార్మికులకు సర్వవిధాలా సహాయపడుతున్నది. ఇంటికివచ్చిన శత్రువునైనా ఆదరించడం, నేర్పుకున్న నిర్మల చాలా సంవత్సరాల తరువాత కలుసుకొన్న తండ్రిని గౌరవంగా ఆహ్వానించింది కార్మికులలో కలతలు లేవు. కలహాలు రెచ్చగొట్టాలని, సమ్మెను భంగం చేయాలన్న ఎత్తుతో వచ్చిన లక్ష్మీపతి దురభిప్రాయాన్ని గ్రహించాడు భార్యాధర్మాలు. అందుకే నిర్మల తండ్రిని కుశల ప్రశ్నలైన తరువాత— "నాన్న, అసలు విషయం చెప్పాడురాదు!" అంది సూటిగా.

"ఏంలేదమ్మా. ఇలా ఎంతకాలమని దూరం దూరంగా వుండడం?" అంటూ లెవి ఆప్యాయత మాటాడోయాడు.

"ఇన్నాళ్ళ తరువాతయినా నీకు నాసంగతి గుర్తుకు రావడం చాలా సంతోషం" అంది నిర్మల.

"ఔనమ్మా..... నాకా వయసయి పోయింది. నే నింక అప్పేకాలం బ్రతకడమే. ఈ అతి రోజుల్లోనైనా అందరూ కలిసి అక్కడవుందామని..." అంటూ ఏమో చెప్పబోయిన మామగారి మాట మధ్యలో కల్పించి కొని చంద్రం.....

"అంటే ఇక్కడ అందరినీ వదిలి పుష్పలత మాత్రం వచ్చేయమంటారు— అంతేనా" అన్నాడు చంద్రం అదేమాన్ని అణగద్రొక్కుతుంటూ—" ఈ సంగతి చెప్పడానికి ఇంత శ్రమ తీసుకున్నారు" అంది నిర్మల వ్యంగ్యంగా.

తన అస్తిత్వం అస్తి వాళ్ళ పేర వ్రాశాడనవి, తనతో వచ్చేయమని కోరాడు లక్ష్మీపతి.

"నాకు పగం అస్తి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఇంతమంది పేదవాళ్ళు దరిద్రంతో బాధపడుతూ వుంటే వాళ్ళ జీవితాలే కొంకోస్తారా?" అంది నిర్మల.

"మీకు దయాదాక్షిణ్యాలు వుంటే, ముందు వాళ్ళ కోర్కెలు తీర్చండి." అన్నాడు చంద్రం కార్మికులను ద్వేషిస్తూ పుండుకొని అంతవరకు అవేశాన్ని వెళ్ళగ్రక్కుతున్న నిగ్రహించుకున్న లక్ష్మీపతి పెళ్ళాన్ని ఉద్ధరించలేనివాడు దేశాన్ని... అనకోబడుతూ ధర్మపత్నే అంతమాటన్న వ్యక్తి తండ్రైనాసరే తన యింట్లో వుండకూడదన్న అభిప్రాయంతో నిర్మల వెళ్ళకుండే వున్న రామయ్యను చూసి "అన్నా నాన్నగారి కాపు సిద్ధం చెయ్యమని డ్రైవరుతో చెప్పు." అంది కోపాన్ని దిగమింగుకుంటూ.

"గెటవుట్" అని మర్యాదగా చెప్పిన ఆ మాట అర్థం చేసుకొని లాయర్ తో బాటు వైటికి నడిచాడు లక్ష్మీపతి. శ్రీ రావ కొండ విశ్వనాథశాస్త్రి సంభాషణలు. శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వంలో శ్రీ పూర్ణా మూవీస్‌వారి "స్త్రీ" ఏప్రిల్ 4న ఆంధ్రదేశమంతటా విడుదలకానున్నది.

"ఒక నారి—పంచ తుపాకులు"లో విజయలలిత

చిత్రజ్యోతి

"జగమే మాయ"లో కొత్త నటుడు మురళీమోహన్, కొత్త నటి సునంద

బంగారు మనసులు

అత్యధికాతి అందరుమెచ్చుకున్నవిషయంలో పుట్టగా నువ్వాంటే మల్లెలు తలపించాడు తుడు ముకుని డాక్టర్ రాజేంద్ర గదిలోకివచ్చింది. గాజు విత్రలో వున్న డాక్టర్ మందులిచ్చగానకు వెళ్ళి ఒక్కక్షణం సందేహించి మెల్లగా కూర్చుని అలమీద చెయివేసింది తిరిగి లేపిన-రాజేంద్ర

"ఇంతా నువ్వా...అ క్షణి ఒరఅవి పరాయి మనుషులు గదిలోకి రావడం ఎవరైనా చూస్తే"...అని మందలించబోయాడు రాజేంద్ర

"పరాయి మగాడా. నా దాదైన మీదు పరాయి ఎలా అవుతారు? చిన్నప్పటినుంచి మీ ఆరాధనలో గడిపిన మీదు ఎలాయి వారా?" అంది రాంత.

"ఆరాధించే వ్యక్తి హృదయం చిలిలా నిగ్రహం అయితే అది అర్థంలేని లేని ఆరాటం అవుతుంది"

"ఆరాధనలో అత్యాశలుంటే రాతిలో కూడా చైతన్యాన్ని కలిగించవచ్చు డాక్టర్! అంది రాంత.

"ఇంతా పంతాలకు పట్టింపులకు పోయి పండంటి జీవితాన్ని పాడుచేసుకోవద్దు" అని సలహా ఇవ్వబోయాడు.

"డాక్టర్! నన్ను. నా ప్రేమను కాదని కండి. మల్లెలు కురవలసిన నా హృదయంలో మంటలు గుర్తుకండి" అని అవేశపడిపోయింది.

"రాంతా! ఎంతమాటలు ఆశపడి. వెన్నెలకు దూరంకావద్దు. ఇక ఈ జీవితానికి ఇంతే" అన్నాడు దాదగా డాక్టర్.

"అదేనా మీ పట్టుదాన? నా ప్రేమలో శక్తి వుంటే ఏనాటికైనా మిమ్మల్ని నాదాన్ని చేసుకుంటాను. లేదా ఆ ప్రయత్నంలోనే అహుతి అయిపోతాను" అంటూ దరదర బైటికి వెళ్ళిపోయింది.

సంతోషదాయ పోయిన రాంత ప్రణయానికి పర్యవసానం ఏమిటి?

దర్శక నిర్మాత శ్రీ కె. ఎస్. రెడ్డి నిర్మించిన కె. ఎస్. ఆర్. ఫిల్మ్స్‌వారి "బంగారు మనసులు" చిత్రంలో ఒక చక్కని సన్నివేశం ఇది.

ఈ చిత్రంలో జమున, సత్యనారాయణ, చంద్రమోహన్, రాజసులోచన, శకుంతల, లీలారాణి, జూనియర్ శ్రీరంజని, భానుమతి, మీనాకుమారి, మాగోపి, అల్లు రామలింగయ్య, త్యాగరాజు, రామదాసు, కె. వి. బలం, చేబ్రోలు మొదలైన ప్రముఖులు కథ-మాటలు: కృష్ణమోహన్, సంగీతం: సత్యం, ఆర్ట్: బి. ఎస్. కృష్ణ, ఎడిటింగ్: కందస్వామి, దర్శకత్వం: కె. ఎస్. రెడ్డి.

ముఖ్యపాత్రల అంద్ర : శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్; సైజాం : ఉషా ఫిలిమ్స్; మీదేశ్ విజయలక్ష్మి పిక్చర్స్; మైసూర్: నటరాజ మూవీ ఎంటర్ ప్రైజెస్.

రామరాజ్యం

నేపథ్యం కొడుకు వాడు డాక్టరయి వచ్చాడు. నర్సింగ్ హోం ప్రారంభించబోతున్నాడు. సుముహూర్తం దగ్గరపడుతోంది. అంతమంది వచ్చినా వాడు ఎవరికోసమో ఎదురుచూస్తున్నాడు. దీపాదారికి దూరం అంతమంది కూడి అనందంగా ఆ కార్యక్రమం జరుపుకోవడం కడుపు మంటగా వుంది.

"ఏమిటి? ఎవరైనా పెద్దలు రమ్మని చెప్మాలా?"

"ఏ పెద్దలూ అక్కర్లేదు...నా గుర్తును నేనే ఆర్భాటిస్తున్నాను"

దీపాదారి చిరిగిన సమిధలో నేపథ్యం కోపాన్ని దాగుతుంది. కొబ్బరికాయలిచ్చి కొట్టబోయాడు. చెడరకు డాక్టర్ శంకరం వచ్చి నేపథ్యం చేతిలో కొబ్బరికాయ తీసుకుని కొట్టాడు నేపథ్యం నిర్జాంతపోయాడు. దీపాదారి ముఖంలో నెత్తురు చుక్కలేదు. జనం అనుకుంటారు. వాడు పొంగిపోయాడు.

"నన్ర డేగై వచ్చినాయనా! వాడూ... రాగద్వేషాలను అతీతమైన రాష్ట్రధ్వ వృత్తి మన సహకారం అర్థించి వచ్చిన రోగికి మన సేవా పేర చెయ్యడం మన ధర్మం! దాగా పల్లెలకి వచ్చి, మంచి డాక్టరని పేరు తెచ్చుకొని, డబ్బు చూసి మేసుంతా గట్టు పడేలా సిలబుతావని నమ్ముకున్నాను. మన గ్రామానికేకాదు, మన వల్లకే మంచి పేరు తెచ్చుకోవాలి .....అ..ఆ దీనికి పెళ్ళాడు డాక్టర్ కిరణం.

ఈ సన్నివేశం రాయడేతా పిల్చిన "రామరాజ్యం" కోసం అత్యంత సూక్ష్మంగా చిత్రీకరించాడు. దర్శకులు: కె. రాజారావు, ఎడిటింగ్ 4వ లేదీన విడుదల కానున్న "రామరాజ్యం" నిర్మాత కె. ఎ. ప్రభాకర్ ఒక్కన్ను నాకుగల చిత్రం.

"మల్లమ్మ కథ"లో రామకృష్ణ, విజయలలిత

దే కాల్ మీ ట్రెనిటీ

ఎన్నో భారచిత్రాలు అందించిన ప్రఖ్యాత నిర్మాత జోసెఫ్-ఇ.లెవిన్ భారీ ఎత్తున అందించిన ప్రపంచ చెర్రీస్ చిత్రం "దే కాల్ మీ ట్రెనిటీ" విజయవాడ మేనకలో ఈ నెల 29 న విడుదల అయింది.

మెట్రో గోల్డన్ మేయర్‌ద్వారా విడుదలయిన ఈ చిత్రంలో టెరెన్స్‌హిల్, బడ్‌స్పెన్సర్ అన్నదమ్ములుగా నటిస్తున్నారు. ట్రెడీగా టెరెన్స్‌హిల్ నటన అపూర్వమని ప్రజలు, పత్రికలు ప్రశంసించడం జరిగింది. లండన్, పారిస్, న్యూయార్క్, మాడ్రిడ్, మ్యూనిచ్‌లలో 100 రోజులు, మద్రాసులో 150రోజులు ప్రదర్శించబడింది.

విజయవాడలో ఫ్యాషన్ పెరేడ్ పోటీలు

విజయవాడ లక్ష్మీపేటలోని నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యాన ఏప్రిల్ 5వ తేదీ సాయం కాలం 6 గంటలకు గాంధీనగర్‌లోని రోటరీ ఆడిటోరియంలో ఫ్యాషన్ పెరేడ్ పోటీలు జరుగుతాయి. వివరాలకు: నటరాజ నృత్య నికేతన్, లక్ష్మీపేట, విజయవాడ-10. ఫోన్ : 78000.

రాయప్రోలు సుబ్బారావు

(5వ పేజీ తరువాయి)

భారతి పోలిన కళ్ళకుకట్టినట్టు చిత్రించాడు. ఇదే ఆ కవిత.

శ్రీలు పొంగిన దృశ్యమీ
పాలు వారిదివి భువన మండలము
భక్తి పాదాల తమ్ముడా...

ఇక ఉద్యోగపర్వంలో 1922 లో ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగుఅధ్యాపకుడుగా చేరి అధ్యక్షులైనారు. 1949 లో పదంగల్లు కళాశాల ప్రధానాచార్యుడుగా ఎనిమిది సంవత్సరాలు పనిచేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 1956 నుంచి 1959 వరకు తెలుగుశాఖ అధ్యక్షులుగా పనిచేశారు. దేశంలో అత్యుత్తమమైన ఎనిమిదవ విద్యావేత్తలలో ఒకరుగా ఎన్నికయ్యారు. వీరికి కవిసామ్రాట్, సాహిత్య స్థాపక అనే బిరుదులు లభించాయి.

ఆధునిక ఆంధ్ర కవితా పూర్వదర్శకులు యుగకర్తలు, దేశభక్తులు అయిన శ్రీమద్బాలాయను భారత స్వాతంత్ర్యోద్యమ రజతోత్సవ సందర్భంలో ఎత్తిచయంచేసే అవకాశం కలగడం సంతోషం.

విజయవాడలో "తార—మనవడు" విడుదల సందర్భంగా జరిగిన పత్రికా గోష్ఠిలో దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావును అభినందిస్తున్న శ్రీ రామకృష్ణ ప్రసాద్ (తారక రామా అవార్డ్ పైజర్స్)

కొత్త రికార్డు సృష్టించిన "బంగారుబాబు"

జగపతి పండ్ల పారరి శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఉత్తమ అభిరుచులుగల వ్యక్తి. చిత్ర నిర్మాణమే ఒక సాహస ప్రయత్నం. అందులోను ఉత్తమ అభిరుచులతో చిత్ర నిర్మాణం ఒక బృహత్కార్యం.

సాధారణంగా చలనచిత్ర రంగంలో డబ్బు నీళ్ళలాగా ఖర్చవుతూ వుంటుంది. ఏ రంగంలో అయినా డబ్బుకు విలువ వుంటుంగాని చిత్రరంగం వచ్చేసరికి పది రూపాయల విలువ పది పైసలకు దిగజారుతుంది. అంటే మామూలుగా ఒక రూపాయి ఖర్చుచెయ్యవలసినచోట నిర్మాత వందరూపాయలు ఖర్చుపెట్టవలసి వుంటుంది. అవసరాన్నిబట్టి దాని విలువ ఇంకా పెరగవచ్చు.

ఈ విధంగా పాపాన్యమైన మధ్య తరగతి చిత్రాన్ని తెలుపు నలుపులో నిర్మించాలంటే ప్రథమ తరగతి నటీనటులతో అయితే రెండుమిదుంది పది లక్షల వరకు వ్యయం అవుతుంటేది. ముడిఫిలిం చెల పెరిగిపోవడం, స్టూడియోలో కాలపీటు దాట్టి ఎక్కువ అవడంతో పై మొత్తానికి ఇబ్బడి ఒకటి రెండు లక్షల చేస్తోంది వచ్చు. అదే వర్ణచిత్రం అయితే రెండింతల పిక్చర్చిత్రాన్ని పదిమూడు,పదిహేను లక్షలు ఖర్చుచెయ్యవలసి వుంటుంది. తాత్కాలిక హృదయం, నిష్టమైన ఫలితాన్ని అందించే శ్రీ రాజేంద్రప్రసాద్‌కు మాత్రం ఇంకా ఎక్కువ వ్యయం అవుతుంది. ఎందుకంటే, తీసిన ప్రతి ప్రేంరూపా నిండుగా, పండు వెన్నెలగా వుండాలన్నదే ఆయన ఆశయం. శ్రీ రాజేంద్రప్రసాద్ నిర్మించిన తాజా చిత్రం 'బంగారు బాబు' ఈ విషయాన్ని రుజువు చేసింది.

దాన్సాలీస్ రికార్డు సృష్టించిన చిత్రం "పరదా బుర్లోడు" అయితే, "బంగారు



"బనార్సి దాసు" లో దేవానంద్

బాబు"తో మొదటి ఏడు రోజుల వసూళ్ళతో ఒక కొత్త రికార్డును సృష్టించి తన "రికార్డు"ను తనే బద్దలుగొట్టాడు శ్రీ రాజేంద్రప్రసాద్. ఇది ఏమంత తేలికైన విషయం కాదు.

"పరదా బుర్లోడు" 25 కేంద్రాలలో ఏడు రోజులకు 978 ప్రదర్శనలు యిచ్చి తొమ్మిది లక్షల యాభైవేల ఎనిమిది వందల రెండు రూపాయలు వసూలు చేస్తే, "బంగారు బాబు" ఏడు రోజులలో 963 ప్రదర్శనలు మాత్రమే జరిపి, తొమ్మిది లక్షల అరవై రెండు వేల అయిదువందల ఒక్కటి రూపాయలు వసూలు చేసింది అంటే నూటపన్నెండు ప్రదర్శనలు తక్కువ అయికూడా పన్నెండు వేలు 'పరదాబుర్లోడు' కన్న అధికంగా వసూలు చేసింది. ఆ మాట పన్నెండు ప్రదర్శనలు కూడా జరుపుకుని 'డూపరేపే' చేసుకుంటే మరో మూడు లక్షల రూపాయలు అదనంగా వసూలుచేసి వుండేవన్న మాట.

ఇక్కడ మనం ఇంకో విషయాన్నికూడా గుర్తుకు తీసుకురావాలి. "పరదాబుర్లోడు" విడుదల సమయంలో వున్న ప్రశాంత వాతావరణం రాష్ట్రంలో ఇప్పుడు లేదు. పైగా, "దసరాబుర్లోడు" విడుదల అయ్యేనాటికివున్న సంక్రాంతి పండుగలేదు. అయినా కూడా తక్కువ ప్రదర్శనలతో ఎక్కువ వసూలు చెయ్యడం శ్రీ రాజేంద్రప్రసాద్ ఘనతకు ఒక నిదర్శనం.

—దేవద్వా

రాముడే దేముడు"

మంచివాడి గురించి చెప్పాల్సి వచ్చినపుడు "అబ్బో, అతనెక్కడ దేముడితో సమానా" మంటారు.

మంచివి కాపాడడంకోసం ఆ అవతార పురుషుడైన రాముడు ఎంత కష్టపడ్డాడో కలియుగంలో నవసమాజంలో అష్టకష్టాలు పడ్డ మంచినే నమ్మి, మంచికోసమే త్యాగం చేసిన పల్లుబావారి రాముని ఉదాత్తమైన గాథే పల్లుబావారి సాంఘికచిత్రం "రాముడే దేవుడు"—

హృద్యమైన కథాసంవిధానంతో, ఉదాత్తమైన పాత్రపోషణతో యువదర్శకులు టి. ప్రసాద్ దర్శకత్వంలో పల్లుబావారి పిక్చర్స్ తరఫున పి. ఏకామ్రేశ్వర

పాలకొల్లులో పారిశుద్ధ్యం పనివారికి ప్రత్యేకపు కాలనీ

పశ్చిమగోదావరి కలెక్టరు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, మార్చి 30— లక్ష యాభై వేల రూపాయల వ్యయంతో స్థానిక మునిసిపాలిటీ ఇక్కడ నిర్మించిన శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి కాలనీకి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

74 ఇళ్ళుగల ఈ కాలనీ పారిశుద్ధ్య పనివారికోసం నిర్దేశించింది.

ఈ సందర్భంగా శ్రీ గోవిందరాజన్ మాట్లాడుతూ, పాలకొల్లులో మరొక కాలనీ, రెండు ఎలిమెంటరీ పాఠశాలలను మంజూరు చేయగలనని హామీ ఇచ్చారు.

ఈ కాలనీకి రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కూడ కలుగచేయగలమని ఆయన చెప్పాడు. పాలకొల్లు ఆసుపత్రికి వచ్చేవారి సౌకర్యార్థం 92 వేల ఖర్చుతో ఒక పత్రం నిర్మించినట్టు ఆయన తెలిపారు.

అదనపు మంచినీటి రిజర్వాయర్ పూర్తి కావచ్చినట్టు ఆయన చెప్పాడు. మే నెల ముందుగానే అదికూడా ప్రారంభమౌతుందని ఆయన అన్నారు.

రెండులక్షల వ్యయంతో మరొక హరిజనకాలనీ నిర్మించబడున్నట్టు ఆయన వివరించాడు.

ఏటి నిమిత్తం స్థలం సేకరించవలసిందిగా ఆయన మునిసిపాలిటీని కోరాడు.

సభకు శాసనసభ్యులు శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కె. రామసరసింహులు, కమిషనర్ శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ యు. టి. ఏ. హెచ్. సూర్యారావు, వి. వెంకటరాజగుప్త ప్రభృతులు ప్రసంగించారు.

కలెక్టరువెంట ఎస్. పి. శ్రీ భాస్కరన్ ఆర్. డి. ఓ. శ్రీ కె. పాపయ్య కూడా వచ్చారు.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ వి. శాంతయ్య వందనసమర్పణ చేశారు.

లంకల కోడేరులో సభ

ఏలూరు, మార్చి 31—

మొన్న లంకలకోడేరులో జరిగినట్టి తుల దినం సందర్భంగా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ ప్రసంగిస్తూ, పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయాభివృద్ధిలో రెండవ వంటలో ఆగ్రస్థానం పొందిందన్నాడు.

దాళ్ళాకింద అధిక రాయబడిన విత్తనాలు 75శాతం భూములలో సాగుచేసినట్టు ఆయన చెప్పాడు ఈసీజన్‌లో 30 వేలవరకు ఎరువులు వ్యవసాయ శాఖాధికారుల ద్వారా ఆయన వివరించాడు.

ఉద్యమ ఆందోళన సాగినప్పటికి, వ్యవసాయశాఖాధికారుల కృషివల్ల ఈ సరఫరాలు జరిగినట్టు ఆయన తెలిపాడు.

ఆందోళనవల్ల ఏటి, పరవరా నిర్వహణ కష్టమైందని అయినప్పటికి నీరు సరవరా చేయగలమని ఆయన అన్నాడు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌ను అభినందించాడు.

దెల్లాపంట ఇప్పుడు సంతృప్తికరంగా వుందని. దిగుబడికూడ అధికంగానేపంటుందని. ఆయన అన్నాడు.

మొగల్తూరు సమితిలో రెండు పాఠశాల భవనాలు నిర్మించబడున్నట్టు ఆయన ప్రకటించాడు.

తూరుపుతట్లలో ఒక పాఠశాల భవనానికి ఆయన శంకుస్థాపన చేశాడు.

తూరపుతట్లు, పేడుపాలెం గ్రామాలలో కంటి ఆసుపత్రులుకూడా నిర్మించబడున్నట్టు ఆయన ప్రకటించాడు.

చీరాల తాలూకాలో అభివృద్ధి పథకాలు

శ్రీ సరీన్‌కు మాజీ మంత్రి శ్రీ నాగేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 31— చీరాల తాలూకా ప్రజలకు సహాయకార్యం క్రింద పలు అభివృద్ధి పథకాలు చేపట్టవలసిందిగా మాజీమంత్రి శ్రీ వడ్డె నాగేశ్వరరావు నిన్న గవర్నరు సహాదారు శ్రీ సరీన్‌కు అందజేసిన విజ్ఞప్తి పత్రంలో కోరారు.

కొమ్మూరు కాల్వ కింద పంతరావూడు సైడ్ చానల్‌నుంచి కొత్తగా కాల్వత్రవ్వడం ద్వారా మీడియం ఇరిగేషన్ పథకం, అండర్‌గ్రౌండ్ ఓన్నల్స్, త్రాయిపేజి పథకాలు అన్ని మరమ్మతులు చేయించాలని శ్రీ నాగేశ్వరరావు సూచించాడు.

చీరాలలో ఇద్దరు దొంగల పట్టివేత

ఎస్. ఐ. శ్రీ చక్రపాణి సాహసం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 31— ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఎన్నో దోపిడీలు, దొంగతనాలుచేసి మద్రాసు పోలీసుల స్వాధీనంలోనుంచి గత ఆరునెలలుగా తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు గజ దొంగలను చీరాల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చక్రపాణి వలపన్ని పట్టుకున్నాడు.

సూపట్టపురం సెటిల్‌మెంటుకు చెందిన మెంత్రగుట్ట చిట్టిగాడు అనేవ్యక్తి, ఇదే గ్రామానికి చెందిన మరొకనితో మద్రాసుకు చెందిన మరిఇద్దరి దొంగటులతో అనేక దోపిడీలు చేసినట్లు నిర్ధారించాడు.

మద్రాసులో ఒక దొంగతనంకేసులో పోలీసులు ఈ నలుగురిని అరెస్టుచేసి తీసుకు వెళుతుండగా విల్లివాకం రైలుస్టేషనువద్ద వీరు కావలాడున్న పోలీసులకళ్ళలో కారం కొట్టి, వారివద్దనున్న తుపాకిని లాక్కొని వెళ్ళిపోయి ఇంతవరకు కనపడకుండా తిరుగుతున్నారట.

ఇప్పుడు అరెస్టు అయినవానికి నాలుగు మాటుపేళ్లు ఉన్నట్టు తెలుస్తున్నది. తమిళనాడు ప్రభుత్వంనుంచి అందిన సమాచారంపై విచారించి వలపన్ని 22వ తేదీన ఇతనిని అరెస్టుచేయడం జరిగింది. ఇతనిని త్వరలో మద్రాసు పంపనున్నాడు.

రెండవ వ్యక్తి పేరు ఈమండి కాయిదాస్. శివరావుపేట, భీమవరం. ఇతను విజయనగరంనుంచి గూడూరువరకు రైల్వే స్టేషన్లలోవున్న రాగితీగెల చుట్టలను దొంగిలిస్తూ వుంటాడు.

స్టేషన్లలో ఇలాంటివి మూడు వుంటాయి. ఒక్కొక్కదాని ఖరీదు వెయ్యి రూపాయలు. వీటిని జపాన్‌లో తయారు చేస్తారు. దీనిని ఇతను పది రూపాయలకే అమ్ముతుంటాడట.

ఇతని జాడ తెలియక రైల్వేవారు తికమకపడుతూ వుండగా, శ్రీ చక్రపాణి 20 వ తేదీన ఈపూడుపాలెంవద్ద దొంగతనంచేసి పురానాగా వస్తూవుండగా అనుమానంతో ఎట్టుకోగా రాగితీగె చుట్టలు మూడు దొరికాయి. ఇతనిని అరెస్టుచేసి రైల్వేవారికి అప్పగించారు.

శ్రీ చక్రపాణి యువకులు కొద్దికాలం క్రితమే నేరుగా సబ్ ఇన్‌స్పెక్టరుగా వెలక్టు అయి ఇక్కడకు వచ్చారు.

చీరాల పోలీసులచే సభాస్థలి స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 31— పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వై. రామస్వామి మొన్న అనుమతిలేకుండా చీరాలలో బహిరంగ సభ జరిగిన సందర్భంగా 144 వ సెక్షన్‌ను దిక్కరించినందుకు శ్రీ పసగాల రాజమోహన్‌దాసు, శ్రీ అయ్యాదు సుబ్బారావు అనేవారిని అరెస్టు చేశారు.

ఇకమంచి ఆంధ్రరత్న విగ్రహంవద్ద బహిరంగసభలు జరగకుండా ఆ ప్రాంతాన్ని పోలీసులు స్వాధీనం చేసికొన్నారు.

'విశాఖపట్టణం మునిసిపాలిటీ రద్దు'

గవర్నరుకు కాంగ్రెసు నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 31—ప్రత్యేకాంధ్రోద్యమం సందర్భంగా విశాఖ మునిసిపల్ కౌన్సిల్‌లోని 43 మంది కౌన్సిలర్లుగాను 35 మంది రాజీనామా చేసినదృష్ట్యా మునిసిపాలిటీని రద్దు చేయాలని పట్టణ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. సూర్యారావు కోరాడు.

గవర్నరు శ్రీ దేశాయికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో విశాఖపట్నం ప్లానింగ్ ట్రస్టు చైర్మెన్ అదు వెలక్రితం రిటైరయ్యారని, ఆ పదవిలో కొత్త చైర్మెన్‌ను నియమించాలనికూడా ఆయన విజ్ఞప్తిచేశాడు.

విజ్ఞప్తి పత్రం ప్రతులను గవర్నరు సహాదారు శ్రీ వి. కె. రావుకు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్‌కు పంపించాడు.

కరీంనగర్ జిల్లా కోరుట్లలో ప్రముఖ కవి, శాసనమండలి సభ్యులు శ్రీ వానమామలై వరదాచార్యులుకు షష్టిపూర్తి సన్మానసభలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గండెపెండేరం తొడుగుతున్న దృశ్యం

శ్రీ వానమామలై విశిష్ట సాహితీ సేవ

కోరుట్లలో జరిగిన ఆయన షష్టిపూర్తి సన్మాన సభలో ప్రముఖుల ప్రస్తుతి

కోరుట్ల, మార్చి 31— పరంపరాగతమైన కావ్య సంప్రదాయాలను జీర్ణించుకుని, సమకాలీన ప్రజా జీవితాన్ని సూత్రప్రాయంగా వ్యాఖ్యానించే మహాకవిగా, సంక్షుభిత వర్తమానకాల ప్రవాహంలో నిలిచి మానవత్వపు విలువలను రుచిచూపిన విశిష్ట సాహిత్య వేత్తగా, "అభినవ పోతన" శ్రీ వానమామలై వరదాచార్యుల షష్టిపూర్తి ఉత్సవాల సందర్భంగా ఆయనను పన్నివిస్తూ పలువురు వక్తలు అభివర్ణించారు.

"భారతీ సాహిత్య సమితి" ఆధ్వర్యాన రెండు రోజులపాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణంలో ఈ షష్టిపూర్తి మహోత్సవాలు పెద్దయెత్తున జరిగాయి.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ వరదాచార్యులు కాలికి "గండపెండెరం" తొడిగి పుష్పగుచ్ఛంతో గౌరవించి, గొప్ప కావ్యనిర్మాణం చేసిన మహాకవిగా, బిడుదు నిర్ణయకు పాటుపడిన మూల మామిడ్లలో పేడుకు ప్రాకులాడని పుంస్కోకిలగా ఆయనను అభివర్ణించాడు.

డాక్టరు సి. నారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ ఒకవైపు "శివభారతం" ఇంకొక వైపు "ఆంధ్రపురాణం" వస్తుంటే మహౌన్నత్యంతో మించుకొంటలా వరదాచార్యుల "హోన చరిత్ర" అవతరించిన దన్నారు.

డాక్టర్ దివాకర్ల వెంకటావధాని శ్రీ వానమామలైకి స్వర్ణ కంకణాన్ని ప్రదానంచేస్తూ, వరదాచార్యుల కవిత్వంలో మాధుర్యం, గాంభీర్యం, ప్రసన్నత, పవిత్రత సంగమించి యన్నారు.

మెట్‌పల్లి సమితి అధ్యక్షులు శ్రీ వర్తినేని వెంకటేశ్వరరావు ఆచార్యుల వారికి "రత్నాభిషేకం" చేశారు.

సమావేశకర్త శ్రీ సి. ప్రభాకర్ "భారతీ సాహిత్య సమితి" పక్షాన వెయ్యి న్నూటపదహార్లను ఆచార్యులవారికి సమర్పించారు.

కరీంనగరం జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాస్ నూతన వస్త్రాలతో శ్రీ ఆచార్యులను సన్మానించారు.

కార్యక్రమానికి ముందు ఆచార్య దంపతులను పురవీధులలో ఊరేగించాడు.

షష్టిపూర్తి సన్మాన సంచికను డాక్టర్ బి. రామరాజు ఆవిష్కరించారు.

పలువురు కవులు శుభాకాంక్షలను, ప్రశంసా పద్యాలను పఠించారు, తమకు జరిగిన పన్నివానికి ఆచార్యులవారు సముచిత రీతిగా సమాదానం చెప్పారు.

రెండవరోజున 'అభినవ పోతన సాహితీ వైభవం' శీర్షికలో జరిగిన సాహిత్యగోష్ఠికి డాక్టర్ జి. ఎ. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

దీనిలో సర్వశ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి, దాశరథి రంగాచార్య, తిరుమల శ్రీనివాసాచార్య, దోర్బల విశ్వనాథశాస్త్రి పాల్గొన్నారు.

డాక్టరు పల్లా దుర్గయ్య అధ్యక్షతన శ్రీ మహ్మదాలీ, శ్రీ చైతన్యం రచన, రచించిన "తెలుగుబాల", "అణిముత్యాలు" కావ్యాలను శ్రీ వరదాచార్యులు ఆవిష్కరించారు.

రాత్రికి శ్రీ శేషవంతుల నరసింహశాస్త్రి అధ్యక్షతన జరిగిన కవిసమ్మేళనంలో సుమారు 50 మంది కవులు పాల్గొన్నారు.

నందిగామ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విజ్ఞప్తి

నందిగామ, మార్చి 31— విద్యాసంవత్సరాన్ని రద్దుచేయ నిమిత్తం విద్యార్థులు తమ తరగతులకు ఏప్రిల్ 1 అయిన తేదీనుంచి హాజరు కావలసినదిగా స్థానిక ఎస్. టి. రామారావు కళాశాలప్రిన్సిపాల్ శ్రీ పి. విహెచ్. శ్రీకృష్ణయ్య, అధ్యాపక బృందం విజ్ఞప్తి చేశారు.

ప్రశాంత వాతావరణాన్ని ఏర్పరచే నిమిత్తం, ఆందోళన సందర్భంగా నిర్వహించిన ఆంధ్ర అనుబంధ కళాశాలల అధ్యక్షులు శ్రీ నందిపేట్ అధ్యక్షతన జరిగే సభలో శ్రీ నందూరి రామమోహనరావు, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీ తుమ్మల వెంకట రామయ్య ఉపన్యసిస్తారు.

మరునాటి సాయంత్రం ఆరు గంటలకు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగే సభలో సర్వశ్రీ దాశరథి రంగాచార్య, కాళీపట్నం రామారావు, అద్దేపల్లి రామమోహనరావు, వేగుంట మోహనప్రసాద్, అర్వీయార్, గణేశ్‌పాత్రో ఉపన్యసిస్తారు.

రెండు రోజులు సభలు పిదప సాంస్కృతికి కార్యక్రమాలు వుంటాయి.

గ్రంథాలయం

ఈ సందర్భంగా సూర్యారావుపేట దోర్నకల్లు రోడ్డులో "చైతన్య భారతి" వారు గ్రంథాలయాన్ని నెలకొల్పుతున్నారు.

"సప్తశ్రీ" అయ్యంకి వెంకట రమణయ్య దీనికి నాలుగవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఇది ఈ సంస్థ నిర్మాణ కృషికి శాశ్వతంగా భాసించగలదని ఆశిస్తున్నారు.

సంస్థ కృషి

విజయవాడలో చైతన్యవంతులైన కొందరు యువకులు స్థాపించిన సంస్థ ఇది. మూడు సంవత్సరాలనుంచి విజయవాడలో సాహితి, సాంస్కృతికపరమైన పెక్కు కార్యక్రమాలను ఏర్పాటుచేసి పురజనుల మన్ననలు పొందుకొన్నది.

వివిధరంగాలలో "చైతన్య భారతి" పేరిగా ఉపయోగపడి సాహితీసేవ చేసింది.

ముఖ్యంగా దివి వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ గుమ్మడి దివకరరావు. అధ్యక్షులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య తదితర యువకులు ఈ సంస్థ అభివృద్ధికి అనిశము పైన కృషి సల్పుతున్నారు.

'చైతన్య భారతి' ద్వితీయ వార్షికోత్సవం

ఏప్రిల్ 4, 5వ తేదీలలో

విజయవాడ, మార్చి 31— "చైతన్య భారతి" సంస్థ ద్వితీయ వార్షికోత్సవం ఏప్రిల్ నాలుగు, అయిదవ తేదీలలో స్థానిక గాంధీనగర్ రోటరీ ఆడిటోరియంలో పెద్దఎత్తున జరగనున్నది.

రోజూ సాయంత్రం ఆరు గంటలకు శ్రీ వంజీపేదన్ అధ్యక్షతన జరిగే సభలో శ్రీ నందూరి రామమోహనరావు, కుమారి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీ తుమ్మల వెంకట రామయ్య ఉపన్యసిస్తారు.

మరునాటి సాయంత్రం ఆరు గంటలకు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగే సభలో సర్వశ్రీ దాశరథి రంగాచార్య, కాళీపట్నం రామారావు, అద్దేపల్లి రామమోహనరావు, వేగుంట మోహనప్రసాద్, అర్వీయార్, గణేశ్‌పాత్రో ఉపన్యసిస్తారు.

రెండు రోజులు సభలు పిదప సాంస్కృతికి కార్యక్రమాలు వుంటాయి.

గ్రంథాలయం

ఈ సందర్భంగా సూర్యారావుపేట దోర్నకల్లు రోడ్డులో "చైతన్య భారతి" వారు గ్రంథాలయాన్ని నెలకొల్పుతున్నారు.

"సప్తశ్రీ" అయ్యంకి వెంకట రమణయ్య దీనికి నాలుగవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఇది ఈ సంస్థ నిర్మాణ కృషికి శాశ్వతంగా భాసించగలదని ఆశిస్తున్నారు.

సంస్థ కృషి

విజయవాడలో చైతన్యవంతులైన కొందరు యువకులు స్థాపించిన సంస్థ ఇది. మూడు సంవత్సరాలనుంచి విజయవాడలో సాహితి, సాంస్కృతికపరమైన పెక్కు కార్యక్రమాలను ఏర్పాటుచేసి పురజనుల మన్ననలు పొందుకొన్నది.

వివిధరంగాలలో "చైతన్య భారతి" పేరిగా ఉపయోగపడి సాహితీసేవ చేసింది.

ముఖ్యంగా దివి వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ గుమ్మడి దివకరరావు. అధ్యక్షులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య తదితర యువకులు ఈ సంస్థ అభివృద్ధికి అనిశము పైన కృషి సల్పుతున్నారు.

మండపేటలో "రైతు దినోత్సవం"

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 31— దీర్ఘకాలిక వరిసంగడాల పాగుపై ఆధారపడే ఐదుసం ఎన్. ఇ. టి. 1991, జయ, రత్న, కావేరి, జగన్నాథ్, విజయ వంటి స్వల్పకాలంలో దిగుబడినిచ్చే వరివంగడాలు సాగుచేయవలసిందిగా రాజేంద్రనగర్‌లోని రైస్ కోఆర్డినేటర్ డాక్టరు ఎస్. వి. ఎస్. శాస్త్రి రైతులకు సలహా ఇచ్చారు.

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోవున్న మండపేటలో రైతు దినోత్సవానికి ఆయన నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని హిందుస్తాన్ స్టీల్ ఎడ్యుకేషన్ విభాగం, దాని పంపిణీదారులు ఏర్పాటు చేశారు.

పైన తెలిపిన రకాలు 90 నుంచి 150 రోజులలో పంటకు వస్తాయని, ఉత్పత్తి కూడా అధికంగా వుంటుందని ఆయన తెలిపాడు.

ఈ విత్తనాలను కృష్ణాజిల్లాలో 51 వేల ఎకరాలలో సాగుచేశారని ఆయన తెలిపాడు.

తూర్పారం, ఏటిసరవరా వసతులను బట్టి ఎక్కువగా ఎరువులు వినియోగించవలసిందిగా ఆయన పలహా ఇచ్చారు.

పోన ఎరువులు ఇండియన్ హిందూస్తాన్ స్టీల్స్ సేలర్ శ్రీ అషిష్ చక్రవర్తి ఎగుర చేశారు.

మునుస్వామి కమిటీ నేడే విజయవాడ రాక

శ్రీ పిన్నమనేని ప్రభృతుల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 31— కృష్ణాజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, విజయవాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు షేక్ పందూ సాహెబ్ ఈ కింది విజ్ఞప్తి చేశారు.

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు ఈ నెల 18 వ తేదీన చిత్తూరులో జరిగిన సర్వపక్ష సమావేశంలో ప్రత్యేక పార్టీని ఏర్పరచడానికై అన్ని జిల్లాలు పర్యటించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని శ్రీ డి. మునిస్వామి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పరచడం అందరికీ తెలిసిన విషయమే. ఈ కమిటీ కృష్ణాజిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణకు ఏప్రిల్ ఒకటవ తేదీన సాయంత్రం మూడుగంటలకు విజయవాడలోని జిల్లా పరిషత్తు అతిథి గృహానికి వస్తున్నారు. జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలిసభ్యులు, పంచాయతిసమితి అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెసు కార్యకర్తలు, ప్రధాన కాంగ్రెసు అధ్యక్షులు, మహిళలు, లాయర్లు, డాక్టర్లు, విద్యార్థినీ విద్యార్థులు వెనుకకడిన హరిజన, గిరిజన ప్రతినిధులు తప్పక హాజరై తమ అభిప్రాయాలను తెలియచేసి ప్రత్యేక రాష్ట్ర సాధనకు తోడ్పడగోరుతున్నాము."

కడప కాల్వులపై జిల్లా పరిషత్తు సమావేశం ఖండన

రాష్ట్రవిభజనకోరుతూతీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, 31— ఈ నెల 19 వ తేదీన కడపలో జిల్లా ఎస్. జి. ఓ. హోంలో జరిగిన పోలీసు కాల్పులను జిల్లాపరిషత్తు సమావేశం ఖండిస్తూ తీర్మానించింది. సమావేశానికి వైస్-చైర్మన్ శ్రీ ఎం. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం న్యాయవిచారణ జరుపుతున్నందుకు సమావేశం అభినందించింది.

భవిష్యత్‌లో పోలీసులు ప్రజలతో ప్రవర్తించే విధంలో కొత్త ప్రవర్తనా నియమావళి రూపొందించాలని సమావేశం సూచించింది.

కాల్వలలో చనిపోయిన శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం పట్ల సమాసేశం సంతాపం ప్రకటించింది. ఆయన కుటుంబానికి రెండువేల రూపాయలు మంజూరు చేసింది.

రాష్ట్రాన్ని విభజించాలని కోరుతూ సమావేశం మరొక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ సి. రాజగోపాలచారి, శ్రీ కాకాని వెంకటరత్నం ప్రకటిస్తూ కూడా సమావేశం తీర్మానించింది.

కాల్వలలో బాధ్యులయిన అధికారులను బదిలీచేయాలని కోరుతూ తీర్మానించారు.

కడపలో కాల్వలను జనసంఘం నాయకులు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, శ్రీ చైతన్య రంగారెడ్డి కూడా ఖండించారు.

జిల్లా అధికారులందరినీ బదిలీ చేయాలని వారు శ్రీ పటేల్‌కు విజ్ఞప్తిచేశారు.

ఢిల్లీకి నెల్లూరు కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం ప్రతినిధివర్గం

నెల్లూరు, మార్చి 31— ఇటీవల ఇక్కడ దక్షా డ్రైవర్ల ఆందోళన సందర్భంగా జరిగిన సంఘటనలు, దక్షా యజమానులకు మద్దతుగా స్థానిక రాజకీయనాయకులు, న్యాయపరుల అసహకార పోలీసులు ప్రవర్తించిన తీరుపై ప్రభావి, ఇతర కేంద్ర నాయకులకు వివరించే నిమిత్తం శ్రీ ఎస్. వి. రమణయ్య నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గాన్ని నెల్లూరు కాంగ్రెసు సోషలిస్టు ఫోరం ఢిల్లీ పంపింది.

దక్షా కార్మికులకు దక్షా యాజమాన్యం ఇవ్వడానికి సంబంధించిన చట్టం తీసుకు రావలసిన అవసరాన్ని గురించికూడా ఈ ప్రతినిధి వర్గం నాయకులకు వివరిస్తుంది.

గుంటూరులో ఇద్దరు ప్రముఖుల మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 31— స్థానిక ప్రముఖులు శ్రీ టి. ఎస్. ఎం. గాంధీ చౌదరి తమ 52 వ ఏట హృద్రోగంచే రాత్రి మృతి చెందారు.

ఈయన ప్రముఖ న్యాయవాదిగా, మునిసిపల్ కౌన్సిలర్‌గా ప్రజాహిత రంగాలలో విశేషమైన సేవలుచేశారు.

ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ చేబ్రోలు హనుమయ్య సేవాశ్రమ ప్రకటనచేస్తూ శ్రీ గాంధీ చౌదరి మృతికి తమ ప్రగాఢమైన సానుభూతి తెలియచేశారు.

శ్రీ మృత్యుంజయరావు

గుంటూరు, మార్చి 31— ప్రముఖ వాణిజ్యవేత్త, పాంథిక సేవాపరాయణుడు, శ్రీ పువ్వాడి మృత్యుంజయరావు అస్వస్థతతో 29 వ తేదీ తెల్లవారి జామున ఇక్కడ మృతి చెందారు. ఆయనకు భార్య వున్నారు.

రోటరీ, ఇండియన్ చేంబరు, ఇండియన్ టుబాకో కౌన్సిల్, జైహింద్ క్లబ్బు అధ్యక్షులుగా వ్యవహరించారు.

వేమనపై గ్రంథాలు

(5 వ పేజీ తరువాయి)

తడుపుటకు యోగ్యము లేక అనుకూలముగ నుండుటచే, పదరహీనైనపరచిన మూడు తెగనవారికి ద్రావిడమందు పరిచయముల నూతనముగ ఆంధ్రమునే అభ్యసించగోరిన వారికిని, అనుకూలముగను, సులభోపాయముగను, స్పష్టముగను మందు నటుల మున్ను దెలిసిన కష్టముల నివారింపబూని, పండితులచే చక్కగను, శ్రద్ధతో స్థాలీపాకములు లేకయుండునట్లు పరిశీలనచేసి పెద్దేశ్వరములలో శుద్ధప్రతిగా మన్ను ముద్రించియున్నాము. పలయువారలు మా యందు దయయుంచి యుత్తరము పంపినయెడల తోడనే వి. పి. పోస్టు ద్వారా పంపెదము. ఇదిగాక మా వి. పి. కంపెనికాట్ లాగు వలయువారలు అర్థిగా స్టాంపు పంపిన పక్షమున తోడనేమా కంపెనికాట్ లాగు పంపుతున్నాము".

ఆ తరువాత "శ్రీ వేమన యోగి జీవిత చరిత్రము" వుంది. వేమన రెడ్డి రాజులకు సంబంధించినవాడని ఈ కథ చెబుతుంది. వాడుకలో వుండే కథలనేకం ఇందులో వున్నాయి. ఈ కథల సమ్మేళనమే ఈ చరిత్రము. ఆ తరువాత వేమన పద్యాలు (ప్రారంభమవుతాయి. పద్యాలే దాల తప్పులున్నాయి. 1925 ప్రాంతంలో వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రులవారు వేమన పద్యాలను అచ్చువేశారు. శేషాద్రి రమణ కవులు కవికాల నిరూపణం చేశారు. 1540—1600 మధ్యకాలంలో వేమన జీవించి వుంటాడని వారు భావించారు. అనంత కృష్ణశర్మగారిందులో పీఠిక వ్రాస్తూ. వేమన రాయలసీమవాడని నిరూపించడానికి ప్రయత్నించారు.

పి. వి. కృష్ణా బుక్ డిపోవారు కూడా ఎన్నో విధాలుగా వేమన పద్యాలను ముద్రించారు. శ్రీ వేదుగూరి గంగాధరం ఈ పుస్తకాలకోసం విశేషంగా కృషిచేశారు.

విమర్శ గ్రంథాలు

"జి. ఆర్. సుబ్రమణ్యయ్య వంతులగారు" "ది ఏక్ ఆఫ్ వేమన" అనే విమర్శను 1915 లో ప్రకటించారు. 1920 లో వేమన జయంత్యుత్సవం జరిగింది. అపుడు శ్రీ కె. వి. లక్ష్మీనరావు ఒక వ్యాసం చదివారు. వారు దాన్ని వంగూరి సుబ్బారావుగారికి ఇచ్చారు.

వేమనపై శ్రీవంగూరి సుబ్బారావుచేసిన కృషి ప్రశంసనీయం. వీరి కథన కవుల చరిత్రలో వేమన స్థానం సంపాదించుకొన్నాడు. ఇందులో అందమైన చిన్న వ్యాసం వుంది. ఇది కాక 1923 లో వీరు వేమన అనే మరొక మంచిగ్రంథాన్ని ప్రచురించారు. అనాటికి ఈనాటికి వేమనపై తెలుగులో వచ్చిన గ్రంథాలలో ఇది ఉత్తమోత్తమమైంది. దీనిలో తమ పరిశోధనలన్నీ తోడనే చెప్పదలచుకొన్న దాన్ని ఏర్పాటుగా చెప్పారు. 15 వ శతాబ్దాన్ని వేమన కాలంగా ఆయన ఊహించారు. వేదాంతము, కవిత్వము, వేమన చరిత్రము, కాలనిర్ణయము, కులము, కుటుంబము, వేమన కాలమునందలి స్థితి, మతములు, గురువు, వేమన్నభాష, వేమన్న కవిత, ఎద్యావరనము, వేమన్న పోలిక కథలు, వేమన్న నీతులు, వేమన జీవిత నిదానము, వేమన శిష్యులు, ప్రస్తుత మతము, వేమన్న రసవాదము, బరిమి దశ మొదలగు శీర్షికలను ప్రతిభావంతంగా నిర్వహించారు. ఇందులో ఇంకొక ప్రత్యేకత వుంది. వేమన చిత్రాలను వివరాలతో పాటు ఇందులో ప్రచురించారు. వేమన అసలు చిత్రమేదో నిర్ణయించడానికి ఇవి బాగా తోడ్పడతాయి.

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా పనిచేసిన పరి రామతి వెంకటరత్నం నాయుడు రాళ్ళపల్లివారిని ఈ విషయమై ప్రోత్సహించారు. తత్ఫలితంగా వారు అనంతపురం కళాశాలలో ఎడు ఉపన్యాసాల నిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఆ ఉపన్యాసాలను 'వేమనఅనే పేరుతో పుస్తకంగా వేశారు. ఈ పుస్తకం చాలా మందికి ప్రతిపాత్రమైంది. దీనికి కారణం అందులోని శైలి మాత్రమే అని నాబుద్ధికం. క్రొత్త విషయాలు అతిస్వల్పం. అయితే, అన్నింటిని క్రోడీకరించి వ్రాయడం ఇందులో విశిష్టత. ముఖ్యమైన విషయాలు చేయడానికి రాళ్ళపల్లివారు పాహనీంద్రపోవడం వల్ల "పిలిత" కనబడుతుంది. అక్కడక్కడ వాక్యాలు సవ్యాయాలకు చిక్కుచిక్కుగా కనబడితాయి. ఉపోద్ఘాతం. వేమన కాల దేశములు, వేమన సంసార స్థితిగతులు, వేమన కాలమందలి మత ధర్మముల స్థితి, వేమనయోగి సిద్ధిమత ప్రచారము, వేమనవంటివారు, వేమన కవిత్వము హాస్యము-వీరులు ఇవి ఇందులో శీర్షికలు.

సి. ఆర్. రెడ్డి కృషి

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి వేమన గురించి కొంత పరిశీలన చేశారు. ఆయన భావనలకు ఉదాహరణంగా కొన్ని వాక్యాలు —

"ఇతనికి పుస్తకాలు మిందుమిందుగా నున్న, వ్యాకరణము, ఛందస్సు, అలంకార శాస్త్రము మొదలగువానిలో నితనికి శక్తి ఎంతతక్కువో భక్తియును అంత తక్కువ. ఇటిలి మతాచారములు, మూఢభక్తి, వేషధారి తనము మొదలగువానిని దూరనాడుట యాదీతంబిద్వితీయుడు"

శ్రీ బండారు తమ్మయ్య 'వేమన చరిత్ర' అనే పేరుతో ఒక పుస్తకం వెలువరించారు

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు – మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు చాపులు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మీ జనరల్ స్టోర్స్

బి సెంటు రోడ్డు విజయవాడ–2.

ఫ్యాషన్ పెరేడ్ పోటీలు

పైపోటీలలో పాల్గొనువారు ఈ క్రిందివారిని ఏప్రిల్ 3వ తేదీలోగా ముందుగా కలుసుకుని అనుమతి పొందవలెను. వారు ధరించు డ్రస్ వివరాలను తెలియజేయవలెను.

నటరాజ నృత్య నికేతన్,
లబ్బీపేట, విజయవాడ–10.
ఫోను : 76000

"ఆంధ్ర జ్యోతి"

సచిత్ర వారపత్రిక చదవండి

గుజరాత్‌లోని దుర్భిక్ష ప్రాంతాల సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్న స్త్రీలు

కాళహస్తి ప్రాంతంలో భూసారపరీక్ష విధానప్రదర్శనం

శ్రీకాళహస్తి, మార్చి 31— స్థానిక పట్టి పైజర్ కార్పొరేషన్ అప్ ఇండియా ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ కె. మస్తానురావు గ్రామంలో భూసార పరీక్ష విధాన నమూనాలు బుచ్చిరాయుడు కండ్రిగ గ్రామంలో సర్పంచ్ శ్రీ పి. ఎం. వి. కృష్ణమనాయుడు అధ్యక్షతనను. తలార్పేట్టు గ్రామంలో సర్పంచ్ శ్రీ పట్టాభిశెట్టి అధ్యక్షతనచేసి చూపారు.

సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుని ప్రకటన

సోంపేట, మార్చి 31— స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టులకు హాజరవుతున్నారన్న వార్త దురుద్దేశం కాదని. శ్రీకాకుళం జిల్లా బార్ ఫెడరేషన్ తీర్మానమే పాటించి మెసలుకొనసాగిస్తున్నారని సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకటన

ది ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్

25-3-1973న జరగవలసిన పై రాఫిల్ డ్రా అనివార్య కారణాలవలన వాయిదా వేయబడినది. డ్రా యొక్క మార్పు తేదీ త్వరలో ప్రకటింపబడును.

ది ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ఫేర్ ఫండ్ రాఫిల్ కమిటీ

ఆంధ్ర బ్యాంక్ లో

మీరు దాచుకొన్న సొమ్ము 1, ఏప్రిల్, 1973 నుండి ఎక్కువ వడ్డీని సంపాదించగలుతుంది.

	ప్రస్తుతపు రేటు	మార్పు చేయబడినది
	రు.	రు.
15 రోజులనుంచి 45 రోజులవరకు	2-00	2-75
45 రోజులనుంచి 90 రోజులవరకు	3-00	3-25
91 రోజులు మరియు ఆపైన-అయితే ఆరుమాసములలోపు		4-25
ఆరు మాసములు మరియు ఆపైన— అయితే తొమ్మిది మాసములలోపు	4-75	5-25 మరియు ఆపైన అయితే ఒక సంవత్సరం లోపు
తొమ్మిది మాసములు మరియు ఆపైన— అయితే ఒక సంవత్సరంలోపు	5-25	—
ఒక సంవత్సరము మరియు ఆపైన— అయితే రెండు సంవత్సరములలోపు	6-00	6-00
రెండు సంవత్సరములు మరియు ఆపైన— అయితే మూడు సంవత్సరముల వరకు మరియు కలుపుకొని	6-50	7-00 రెండు సంవత్సరములు మరియు ఆపైన–అయితే అయిదు సంవత్సరముల వరకు మరియు కలుపుకొని
మూడు సంవత్సరముల పైగా— అయితే అయిదు సంవత్సరముల వరకు కలుపుకొని	7-00	7-00
అయిదు సంవత్సరముల పైన	7-25	7-25 అయిదు సంవత్సరములపైన

ఆంధ్ర బ్యాంక్‌లో దాచుకోవటం నేడే ప్రారంభించండి

ఆంధ్ర బ్యాంక్

సెంట్రల్ ఆఫీసు : సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ఎం. వి. సుబ్బారావు, చైర్మన్. కె. గోపాలరావు, జనరల్ మేనేజరు.

శ్రీకాకుళంజిల్లాలో అదిక రాలుబడి వరివిత్తనాలసాగు

సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థ యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, మార్చి 31— సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో అధిక రాలుబడి వరి పంగడాలను సాగు చేయాలని సంస్థ యోచిస్తున్నది.

విస్తృత ఎరువుల పథకాల క్రింద డిపార్టుమెంటు ద్వారా ఋణాలు ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ తెలియజేశారు.

ఈ పథకాలకు ఋణాలు ఇవ్వడానికి విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు. స్టేట్ బ్యాంకు. ఆంధ్ర బ్యాంకులు అంగీకరించాయని ఆయన చెప్పారు.

గోగుపంట అభివృద్ధి పథకం క్రింద సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ మామూలు ఎరువులతోపాటు క్రిమిసంహారక మందులు. మ్యూరెట్ సోటాష్ కూడా పరపరా చేయాలని యోచిస్తున్నట్లు శ్రీ శర్మ చెప్పారు.

పార్వతీపురం, కురుపాం సమితులలో 15 వేల ఎకరాలలో గోగుపంట అభివృద్ధి చేయాలని సంస్థ యోచిస్తున్నది.

ఈ పంటకు మార్కెటింగ్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తారు.

గోగుంట అభివృద్ధి పథకానికి విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు పూర్తి ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించింది.

కూరగాయల పెంచడానికి పంపిణీచేసి ఇప్పటికే చిన్న రైతుల అభివృద్ధి సంస్థ విస్తృత ఎరువుల వినియోగం కార్యక్రమాలను చేపట్టింది.

గత ఏడాది బంగాళాదుంపలు పండించారు. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయి. ఎకరానికి పెట్టుబడి రెండువేల రూపాయల ఆదాయం లభించింది.

ఈ ఏడాదికూడా ఈ పథకాన్ని అమలు పరచాలని సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ నిర్ణయించింది.

దారిద్ర్యంలోవున్న మహిళాజన సముద్ధరణ

విజయవాడ సభకు శ్రీమతి కనకమ్మ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, మార్చి 31— ఇటీవల ప్రత్యేకాంధ్రోద్యమంలో పాల్గొనకాలాన్ని వినియోగించి ఉద్యమానికి దోహదపడిన ప్రసిద్ధ కాంగ్రెస్ మహిళా కార్యకర్త శ్రీమతి కనకమ్మ ఒక ప్రకటనచేస్తూ, "మన లక్ష్యం ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించుకోవడం మాత్రమేకాదు. దారిద్ర్య పరిస్థితులలో, బడుగు స్థితిలోవున్న మహిళల సంక్షేమం కోసం కూడా కృషి చేయడమే" అన్నారు.

విజయవాడలో జరుగనున్న మహిళా మహాసభ దారిద్ర్యంలోవున్న యువతులకు అవసరమైన అవకాశాలు కల్పించాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించాలని కూడా ఆమె కోరారు.

విజయవాడ సభకు కృష్ణాజిల్లా నుంచి పెక్కుమంది మహిళా ప్రతినిధులు వస్తున్నారని ఆమె తెలిపారు.

విజయవాడలో క్రైస్తవ ప్రముఖుని కాలధర్మం

విజయవాడ, మార్చి 31— స్థానిక క్రైస్తవ నాయకులు. "మేడగిది" క్రైస్తవ మాసపత్రిక సంపాదకులు. "దావీదువిజయం" నాటక రచయిత సి. ఎస్. ఐ. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా కృష్ణా, గోదావరి జిల్లాల కార్యదర్శి శ్రీ నేరల ప్రేమచంద్రుడు తమ 70 వ ఏట 30 వ తేదీన కాలధర్మం చెందారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-1
Editor : Narla Venkateswara Rao

పాలిటెక్నిక్ విద్యార్థుల హాజరు సమస్య

ఏప్రిల్ ఏడవ తేదీనచదినిర్ణయం

విజయవాడ, మార్చి 31— విన్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అన్ని పాలిటెక్నిక్ సంస్థల విద్యార్థి ప్రతినిధులు స్థానిక కాకాని టౌర్స్ గిల్డ్ హౌస్‌లో సమావేశం జరిపారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్పులు. లోన్లు నష్టపోయి పెండ్లు ఈ విద్యా సంవత్సరానికి తీగి ఇవ్వడానికి. విద్యార్థులపై మోపిన అన్ని రకాల కేసులను ఉపసంహరించుకోవడానికి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావడానికి తగినంత శిక్షణ పొందడానికి పరీక్షకాలాన్ని తగినంతగా పొడిగించడానికి ప్రభుత్వం ఆమోదించే విద్యార్థులు తరగతులకు హాజరు కావడానికి నిర్ణయించారు.

ఈ సమస్యలన్నిటికీ డైరెక్టరేట్ తోనూ, శ్రీ పటేల్‌తో చర్చించడానికి ఆంధ్ర ప్రాంతం పాలిటెక్నిక్ విద్యార్థి ప్రతినిధులు హైదరాబాద్ వెళ్ళనున్నారు.

వీరు ఏప్రిల్ ఎనిమిదవ తేదీన తీసికొనే తుది నిర్ణయం చెప్పడానికి విద్యార్థులను తరగతులకు హాజరుకావలసి. అన్ని పాలిటెక్నిక్ జె. టి. ఎస్. విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

సమావేశము విజయవాడ పాలిటెక్నిక్ కార్యనిర్వాహణ సమితి ప్రతినిధులు బి. కిషోర్ ఎం. మధుసూదన్ ఆధ్వర్యాన జరిగినది.

పిప్పర సమీపాన ట్రాక్టరు బోల్తాపడిగా డ్రయివరు దుర్మరణం

పిప్పర, మార్చి 31— ఈ నెల 25వ తేదీన పిప్పరకు రెండు పల్లెగుండ దూరాన గిరగిరమని రోడ్డుమీద ప్రమాదవశాత్తు ట్రాక్టరు పక్కచేలకి తిరుగబడిపోయిన కారణంగా డ్రయివరు అక్కడే వెంటనే మరణించాడు. అతను ఎండగండి గ్రామవాసి.

తాత-మనవడు

2—4—73 రాత్రి గం॥ 9-30 నిలకు వివిధ భారతి విజయవాడ; హైదరాబాద్ కేంద్రముల నుండి

శ్రీ ఎస్.వి. రంగారావుగారి వ్యాఖ్యానంతో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి





ఏప్రిల్ 4 విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

దేవతలు ఎక్కడో లేరు-మనలోనే మసులుతూంటారు! మనచుట్టు మనుషులే మనకు దేవుళ్లు!! పగలూ-ప్రతీకారాలూ లేకుండా రాగద్వేషాలను అతీతంగా మసిలే మనుషులుండబట్టే మంచి మనగలుగుతోంది! మంచికి ఒక ప్రతినిధి శంకరం! భార్య సావిత్రి!

రామవిజేతా ఫిల్మ్స్

రామరాజ్యం

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె.బాబూరావు. నిర్మాత: కె.ఏ.ప్రభాకర్

భర్తలకు వొక్కొక్కప్పుడు, తమ భార్యలు ఏం చేస్తున్నదీ తెలియదు. ఇంటి ఖర్చులో ఇక్కడ కొంతా, అక్కడ కొంతా, ఏదోవిధంగా తగ్గించడం, ఆ విధంగా పొదుపయిన మొత్తాన్ని నెలనెలా మార్గదర్శి చిట్‌లలో వేసుకోవడం. ఇదీ, వారు చేసుకొనేది. అయితే, మార్గదర్శి చెల్లించే డివిడెండ్ల లెక్కలో, ఖర్చులో పొదుపు మొదటినెల తర్వాత, అంత ఎక్కువ బాధ అనిపించదు. చిట్‌కి చెల్లించవలసి ఉన్న అసలు వాయిదా మొత్తంకన్నా నెలనెలా మీరు ఎంతో కొంత తక్కువే చెల్లిస్తూ ఉంటారు. పొదుపు చేసుకోడానికి ఇదే అన్నింటికన్నా, ఎక్కువ లాభపాటి సౌకర్యం అని మీరు అనుకోవడం లేదామరి? ముఖ్యంగా నెలనెలా పొందే డివిడెండ్లు మినహాయించుకొని నెలసరి వాయిదాలు చెల్లిస్తూ, అవసరమైనప్పుడు, ఒకేసారి పెద్దమొత్తం పొందేసౌకర్యం మార్గదర్శి మీకు కలిగిస్తున్నప్పుడు?

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు • సికిందరాబాదు
విశాఖపట్నం • విజయవాడ • గుంటూరు

కామ్యం చిట్టీలు

50000	రు.1000 నెలకి 50 నెలలు		
20000	రు.400 నెలకి 50 నెలలు	5000	రు.100 నెలకి 50 నెలలు
10000	రు.200 నెలకి 50 నెలలు	2500	రు.100 నెలకి 25 నెలలు
5000	రు.200 నెలకి 25 నెలలు	2500	రు. 50 నెలకి 50 నెలలు

'టెన్త్‌క్లాస్ పిల్లలపై పెనాల్టీ రద్దు చేయండి'

ప్రభుత్వానికి శాసనసభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, మార్చి 31— శాసన సభ్యుడు, ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులలో ఒకరైన శ్రీ బుడిపూడి ప్రభాకరరావు ఒక ప్రకటనచేస్తూ, ఉద్యమం దృష్ట్యా పబ్లిక్ పరీక్షలకు హాజరుకావలసిన టెన్త్‌క్లాసు విద్యార్థులకు విధించిన అయిదురూపాయల పెనాల్టీనుమాను రద్దుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అలాగే సమ్మెకాలం పనులకు వెళ్ళలేని ప్రభుత్వోద్యోగుల టైమ్‌హాజర్‌ను టిప్ అక్కౌంట్ క్రింద జమకట్టకుండా నెవర్ లీవ్‌గా పరిగణించాలని. సహృద్భావ సూచకంగా హర్షణీయం. అలవెన్సులు యివ్వాలనికూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగంలో నూటికి 90 మంది కిరణం, అలవెను లులేని వెలపు మాత్రమే ఇచ్చినందున, వీరు పెక్కు ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని. ప్రభుత్వం ఉద్యోగులకు విధించిన వంటివని శ్రీ ప్రభాకరరావు అన్నారు.

యవ్వనోద్రేకములోనున్న యువతీ,యువకుల తమహద్దులను మితిమీరితే కలిగే ఫలిత మేమవుతుంది?

శ్రీపూర్ణ మూవీస్ సమర్పించు

స్త్రీ

ఏప్రిల్ 4 విడుదల!

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
నిర్మాతలు: అట్లూరి పూర్ణచంద్రరావు
యం. చంద్రశేఖర్

స్త్రీ ఫిలిమ్స్

A

3-4-73 రాత్రి 9-30 గంటలకు విజయవాడ, హైద్రాబాద్ వివిధ భారతిలో కృష్ణంరాజు వ్యాఖ్యానంతో "స్త్రీ" చిత్రం ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

దేవానంద్ (బ్రహ్మపాత్రాభినయంతో)

రాఖీ యోగితాబాలి నటించిన

అలనాటి అత్రవాలి

బనారసీ బాబు

సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

శ్రీవెంకటరమణా రిలీజ్

పేడెడ్: శ్రీరామభద్రా పిక్చర్స్

ఏప్రిల్ 6 విడుదల!

ఉదయం ఆటతో

విజయవాడ: నవరంగ A.C శేషమహల్
వైజాగ్: జగదాంబ 70 mm. A.C
గుంటూరు: రంగమహల్ నాజ్ అప్సర A.C